RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



05 ఫిబ్రవరి 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:210

# ఫిబ్రవరి 4 వ తేదీని 'సామాజిక న్యాయ దినోత్సవం" గా జరుపుకోవాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** బడుగు బలహీన వర్గాలు, దళితులు, మైనారిటీ వర్గాల్లో దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు తెలంగాణ మంత్రివర్గం, శాసనసభ శాశ్వత పరిష్కారం చూపించడంలో ప్రాముఖ్యత కలిగిన ఫిబ్రవరి 4 వ తేదీని గుర్తు చేసుకోవడానికి ప్రతి ఏటా ఆరోజున "సామాజిక న్యాయ దినోత్సవం" గా జరుపుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నిర్ణయించారు.

సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024), షెడ్యూల్డ్ కులాల ప్రత్యేక వర్గాల ఉప వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలకు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు కీలక ప్రకటన చేశారు.

తెలంగాణ చరిత్రలో ఫిబ్రవరి 4 వ తేదీకి అత్యంత ప్రాధాన్యత ఉంది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టాలని 4 ఫిబ్రవరి 2024 రోజున మంత్రివర్గంలో ఆమోదించుకున్న తర్వాత, సర్వే నివేదికను ఫిబ్రవరి 4 వ తేదీన తిరిగి మంత్రివర్గం ఆమోదించుకోవడం, అలాగే ఇదే రోజున ఎస్సీ ఉపకులాల్లో కీలకమైన ఏ, బీ, సీ కేటగిరీలుగా వర్గీకరణ చేసుకున్న నేపథ్యంలో ఫిబ్రవరి 4 వ తేదీకి ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేసుకోవడానికి సామాజిక న్యాయ దినంగా నిర్వహించుకోవాలని చెప్పారు.

బడుగు బలహీన, దళిత, మైనారిటీ వర్గాలకు దశాబ్దాల కాలం అపరిష్కృతంగా ఉన్న సమస్యకు మంత్రిమండలితో పాటు శాసనసభ శాశ్వత పరిష్కారం చూపించిన శుభదినం అయినందున ఫిబ్రవరి 4 న సామాజిక న్యాయ దినంగా పాటిస్తూ అందరం అందులో పాల్గొనాలి.

ఈ రెండు అంశాలు కార్యాచరణలోకి రావడంలో మంత్రివర్గ సహచరులు, మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులు ఎంతో శ్రమించి కట్టుదిట్టమైన ప్రణాళికతో వాటికి ఒక చట్టబద్ధత కల్పించే కార్యక్రమాన్ని తీసుకొచ్చినందుకు వారందరికీ అభినందనలు. సభలో ఈ అంశాలపై స్పీకర్ గారితో పాటు చర్చలో పాల్గొన్న మంత్రివర్గ సహచరులతో పాటు ప్రతిపక్ష, అధికార సభ్యులకు ధన్యవాదాలు. సభ్యులందరూ విజ్ఞతను ప్రదర్శించి ఈ సమస్యలకు శాశ్వతంగా పరిష్కారం చూపించారు.

ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం జీవోలు ఇవ్వడమే కాకుండా దీనికి చట్టంగా రూపకల్పన చేయాలనుకుంటున్నాం. భవిష్యత్తులో ఎవరూ దీన్ని మళ్లీ ప్రశ్నించకుండా అమలు చేసే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే చట్టబద్ధత కల్పించాలి. తొందరలోనే జీవోల రూపంలో చట్టం రూపంలో తీసుకొచ్చి ఇది సంపూర్ణంగా అమలు చేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని అనుకుంటున్నాం.

ఈ సమస్య పరిష్కారానికి జరిగిన పోరాటంలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. వారందరికీ నివాళులు అర్పిస్తున్నా. వారి త్యాగం వృధా పోదు. వారు ఏ లక్ష్యం కోసమైతే కొట్లాడారో అది నెరవేర్చే విధానాన్ని అమలు చేస్తున్నాం.

ఈ ప్రభుత్వం కచ్చితంగా ప్రజల అభిప్రాయాలకు తొలి ప్రాధాన్యత ఇస్తుంది. రాష్ట్రంలో అమలు చేయడమే కాకుండా దేశంలో జనాభా లెక్కలు సమయంలో అందులో కుల గణన అంశాన్ని చేర్చాలని కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తెస్తాం.

ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలుస్తుంది. బలహీన వర్గాలకు సంబంధించిన కులగణన విషయంలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లో మాల మాదిగ ఉపకులాల వర్గీకరణ అమలు చేయడానికి అవసరమైన సహకారాన్ని

# రేవంత్‌రెడ్డి కి అభినందనల వెల్లువ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ నివేదికలోని కీలకమైన మూడు అంశాలకు మంత్రిమండలిలో ఆమోదించి, శాసనసభలో ప్రకటన చేసిన నేపథ్యంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున అభినందనలు తెలియజేశారు.

దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి దామోదర రాజనర్సింహ గారితో పాటు ఎస్సీ సామాజిక వర్గ శాసనసభ్యులు ముఖ్యమంత్రి గారిని వారి చాంబర్‌లో కలిసి అభినందనలు తెలియజేశారు.



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) సర్వేకు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పెద్దఎత్తున ముఖ్యమంత్రి ని కలిసి అభినందనలు తెలియజేశారు.

పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు , వెనుకబడిన తరగతులకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు అసెంబ్లీ చాంబర్ లో ముఖ్యమంత్రి ని కలిసి అభినందనలు తెలియజేశారు.

# నేడు ఢిల్లీ ఓటింగ్ ఆప్ మూడోసారి అధికారంలోకి రావాలని

## బిజెపి, కాంగ్రెస్ పునరుజ్జీవనం వైపు...



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 ఢిల్లీలో అత్యంత కీలకమైన అసెంబ్లీ ఎన్నికలకు వేదిక సిద్ధమైంది, 1.56 కోట్లకు పైగా ఓటర్లు అర్హులు. నేడు బుధవారం ఉదయం 7 గంటల నుండి తమ ఓటుహక్కునువినియోగించుకోనున్నారు.రాజధాని రాజకీయ స్వరూపాన్ని మార్చగల పోటీలో 699 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించడానికి మొత్తం 70 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 13,766 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ జరుగుతుంది.అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలో, ఆమ్ ఆద్మీ పార్టీ తన పాలనా రికార్డు మరియు సంక్షేమ పథకాల ఆధారంగా మూడోసారి అధికారంలోకి రావాలని చూస్తోంది.

మరోవైపు, భారతీయ జనతా పార్టీ 25 సంవత్సరాలకు పైగా తర్వాత రాజధానిని తిరిగి పొందేందుకు దృఢ సంకల్పంతో ప్రయత్నిస్తోంది.

2013 వరకు 15 సంవత్సరాలు ఢిల్లీని పాలించిన కాంగ్రెస్, గత రెండు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడంతో తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తోంది .పోలింగ్ బుధవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు గట్టి భద్రతా ఏర్పాట్ల మధ్య కొనసాగుతుంది. ప్రశాంతమైన ఓటింగ్‌ను నిర్ధారించడానికి ఎన్నికల సంఘం 220 కంపెనీల పారామిలిటరీ దళాలను, 35,626 ఢిల్లీ పోలీసు సిబ్బందిని మరియు 19,000 మంది హోమ్ గార్డులను మోహరించింది.దాదాపు 3,000 పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించబడ్డాయి మరియు వీటిలో కొన్నింటిలో డ్రోన్ నిఘాతో సహా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రదేశాలు.ఢిల్లీ పోలీసుల ప్రకారం, సున్నితమైన బూత్‌ల కోసం అదనపు పోలీసు బలగాలను మోహరించనున్నారు, ఇక్కడ శాంతిభద్రతలను కాపాడటానికి క్విక్ రియాక్షన్ టీమ్‌లు (%ు=%లు) కూడా ఉంటాయి.సీనియర్ సిటిజన్లు మరియు వికలాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి, 733 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. వాటి యాక్సెసిబిలిటీ కోసం నియమించబడిన స్టేషన్లు.

ఈప్రక్రియనుక్రమబద్ధీకరించడానికి, ఎన్నికల సంఘం క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (%ుమీ%) యాప్‌ను ప్రవేశపెట్టింది, ఇది ఓటర్లు నిజ సమయంలో జనసమూహ స్థాయిలను తనిఖీ చేయడానికి వీలు కల్పిస్తుంది.

అదనంగా, హోమ్ ఓటింగ్ సౌకర్యం కింద అర్హత కలిగిన 7,553 మంది ఓటర్లలో 6,980 మంది ఇప్పటికే తమ బ్యాలెట్లను వేశారు. .

సోమవారం సాయంత్రం 6 గంటలకు అధికారికంగా ముగిసిన ప్రచారంలో, ముగ్గురు ప్రధాన పోటీదారుల మధ్య హై వోల్టేజ్ పోరు జరిగింది.ఆప్ తన పాలనా నమూనాపై దృష్టి పెట్టింది, కేజ్రీవాల్ మరియు ముఖ్యమంత్రి అతిషి నగరం అంతటా ర్యాలీలకు నాయకత్వంవహించారు.ప్రధానమంత్రి వంటి ప్రముఖుల నాయకత్వంలో మంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా మరియు పార్టీ అధ్యక్షుడు జె.పి. నడ్డా నేతృత్వంలో, అవినీతి ఆరోపణలు మరియు శాంతిభద్రతల సమస్యలపై ఆప్ పై బిజెపి తన దాడిని తీవ్రతరం చేసింది.రాహుల్ గాంధీ మరియు ప్రియాంక గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ కూడా వారిని లక్ష్యంగా చేసుకుని ఉత్సాహభరితమైన ప్రచారాన్ని నిర్వహించింది. వివిధ అంశాలపై ఆప్ మరియు బిజెపి రెండూ.ఈ ప్రసంగంలో దూకుడుగా మాట్లాడటం, %ూ×%- సృష్టించిన స్పూఫ్‌లు మరియు "శీష్ మహల్" వివాదం, యమునా నీటి నాణ్యత మరియు ఓటర్ల జాబితా తారుమారు ఆరోపణలు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. పాలన, శాంతిభద్రతలు మరియు మహిళా సంక్షేమం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఉచితాలు ప్రధానమైనవి.

ఆప్ విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణాలు, ఆటో మరియు టాక్సీ డ్రైవర్లకు బీమా, ఆలయ పూజారులు మరియు గురుద్వారా గ్రాంటీలకు రూ. 18,000 ఆర్థిక సహాయం ప్రతిజ్ఞ చేసింది.

మరోవైపు, బిజెపి, గర్భిణీ స్త్రీలకు రూ.21,000 ఆర్థిక సహాయం మరియు రూ.500కే సబ్సిడీ వంట గ్యాస్ సిలిండర్లు అందిస్తామని హామీ ఇచ్చింది, కాంగ్రెస్ నెలకు రూ.8,500 నిరుద్యోగ భృతిని అందిస్తామని హామీ ఇచ్చింది.ఫిబ్రవరి 8న జరిగే ఎన్నికల ఫలితం ఆప్ తన బలమైన పార్టీ అయిన బిజెపిని నిలుపుకుంటుందో లేదో నిర్ణయిస్తుంది. తన పరాజయాల పరంపరను బద్దలు కొడుతుంది, లేదా కాంగ్రెస్ ఆశ్చర్యం కలిగిస్తుంది. బుధవారం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఢిల్లీ ఓటర్లపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది. ఓటర్ల ఓటింగ్ శాతం నిర్ణయాత్మక పాత్ర పోషించే అవకాశం ఉంది.

# తిరుపతిలో ఘనంగా రథ సప్తమి వేడుకలు - పోటెత్తిన భక్తులు



తిరుపతి, ఫిబ్రవరి 4 తిరుపతిలో ఘనంగా రథ సప్తమి వేడుకలు పోటెత్తిన భక్తులు ,భక్తులకు ఇబ్బందులు తెలత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు : అంతకుముందు టీటీడీ అధికారులు వాయువ్య దిశలో సూర్యప్రభ వాహనాన్ని నిలిపి భానుడి కిరణాలు తాకిన వెంటనే వాహన సేవలను ప్రారంభించారు. తిరుమలేశుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. చలి, ఎండ, వర్షానికి ఇబ్బంది లేకుండా గ్యాలరీల్లోన జర్మన్ షెడ్లు, 130 గ్యాలరీల్లో ప్రత్యేకంగా ఫుడ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. భక్తులకు నిరంతరాయంగా టీ, కాఫీ, పాలు, మజ్జిగా, మంచినీరు, సాంబారన్నం, పెరుగన్నం, పులిహోర, పొంగలి అందిస్తున్నారు. గ్యాలరీల్లో చేరుకోలేక బయట అన్నవారి కోసం ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మాడ వీధుల్లోని గ్యాలరీల్లో సౌకర్యాల పర్యవేక్షణకు సీనియర్ అధికారులు విధులు కేటాయించారు.అరసవల్లి ఆలయంలో రథ సప్తమి వేడుకలు– ఒక్కసారి దర్శిస్తే సకల పాపాలు నశించడం ఖాయం శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో అంగరంగ వైభంగా రథసప్తమి వేడుకలు ప్రారంభమయ్యాయి. అర్ధరాత్ర నుంచి ఆదిత్యుడి దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. స్వామివారికి దేవాలయశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ వినయ్ చంద్ పట్టు వస్త్రాలను సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవింద రావు, గౌతు శిరీష తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరసవల్లి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసినట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

ప్రజాబలం

05 ఫిబ్రవరి 2025 బుధవారం

# కాలుష్యంపై కానరాని హామీ!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్ఠాత్మకం కాబోతున్నాయి. పార్టీ నేతలు జైలుకు వెళ్లి రావడం, కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు ఈ నెల 5న జరుగబోతున్నాయి. అయితే బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధంగా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడం లేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశ రాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్‌కు దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశ రాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి ‘వికసిత్ భారత్’గా అభివృద్ధి చెందినా, ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటు చూసినా కనిపించే వ్యర్థ పదార్థాలు. ఇవి కాకుండా కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేక మంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్ష సాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు ఉన్నా, లేకున్నా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెను సవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఇతర పార్టీల మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు.

‘శేష్ మహల్’ గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసినా, బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాల వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. ఒక్కసారి అధికారం ఇస్తే ఢిల్లీ రూపురేఖలను తాము మాత్రమే మార్చగలము అని చెప్తున్నారు. ఢిల్లీ తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న సమయంలో పొరుగునున్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేశ్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తంచేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది. దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికలలో ఏపార్టీ కూడా కాలుష్యంపై హామీ ఇవ్వకపోవడం, ఏ పార్టీ చూసినా కానీ ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు గాని కాలుష్యం లేని ఢిల్లీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు.

## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన పి ఆర్ సి బృందం







**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 4** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ (పి ఆర్ సి) గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు డాక్టర్ వి శ్రావణ్ కుమార్, వారి బృందం సందర్శించడం జరిగింది. ఏ ఎన్ సి పి ఎన్ సి సందర్శించి గర్భిణీ స్త్రీలకు అన్ని సదుపాయాలు ముఖ్యంగా రవాణా సదుపాయాలు అందుతున్నాయా లేవా అని అడగడం జరిగింది. ఆపరేషన్ థియేటర్ రూమ్, లేబర్ రూమ్, జనరల్ వార్డులను సందర్శించి పేషెంట్లను వారికి అందుతున్న సదుపాయాలను గురించి ఆరా తీయడం జరిగింది. ప్రాంతీయ హాస్పిటల్ నుండి పేషెంట్లకు అందుతున్న మెడిసిన్స్ గురించి అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిపిఓ స్వామి, డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రిథమ్ డాన్స్ అకాడమీ సిల్వర్ జూబ్లీ వేడుకలు

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన యూట్యూబ్ స్టార్స్









**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 4:**మందమర్రి పట్టణంలో సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో రిథమ్ డాన్స్ అకాడమీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఉర్రుతలూగించాయి. ఫిబ్రవరి1,2 తేదీలలో ప్రోగ్రాం డైరెక్టర్ రిథం సది, ప్రోగ్రాం కన్వీనర్ ఉడుత సాగర్ నేతృత్వంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలకు విశేష స్పందన లభించింది. వివిధ జిల్లాల నుండి 300 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు ఛాంపియన్షిప్ నగదును కూడా నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా యూట్యూబ్ పోక్ స్టార్స్ జాను లిరి, నాగదుర్గ, టోనీ కిక్, వర్షిని వరుమని, కార్తీక్ రెడ్డి మౌనిక డింపుల్, బుల్లెట్ బండి లక్ష్మణ్, జనతా బబ్లు, నీతూ క్వీన్, లాస్య స్మైలీ, సౌజన్య, అశోక్ బోగే, దిలీప్ దేవగన్, రాజేష్ జాగ్వార్, హరీష్ పటేల్, శివ వేల్పుల, మహేష్ మను, సీనియర్ కళాకారులు అంతడుపుల నాగరాజు, ఉప్పులేటి నరేష్, రాకం సంతోష్ లు పాల్గొనగా నృత్య పోటిలకు న్యాయ నిర్ణేతలుగా జీ టివి ఆట ఫేమ్ పంబాల మల్లేష్, సాధనవేణి ప్రభాకర్, మృణాళిని లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు స్టాలిన్, రమేష్, బంటి, గౌరేష్, రఘు జాను, తిరుపతి కళాకారులు పాల్గొన్నారు.

## పి.ఓ.ఎస్.పరికరాలతో స్త్రీ నిధి రుణాల వసూలు సులభతరం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జనవరి 04 :** పి.ఓ.ఎస్. పరికరాలతో స్త్రీ నిధి పథకం క్రింద రుణాల మంజూరు, వసూలు ప్రక్రియ సులభతరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ,లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్,మెప్మా పి.డి. మారుతి ప్రసాద్లతో కలిసి వి.ఓ.ఎ./ఆర్.పి., గ్రామసంఘాలకు పి.ఓ.ఎస్. పరికరాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ.ఎస్. పరికరాల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా స్త్రీ నిధి పథకం క్రింద అర్హులైన లబ్దిదారులకు రుణాల మంజూరుతో పాటు వసూలు ప్రక్రియ సులభంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వి.ఓ.ఎ./ఆర్.పి.,గ్రామసంఘాల అధ్యక్షురాళ్ళకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 70 శాతం పైన రికవరీ కలిగి ఉండి, ఈ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల రూపాయల వసూలు అయిన 153 గ్రామ సంఘాలను గుర్తించడం జరిగిందని,ఈ గ్రామ సంఘాలలో రికవరీ ఎక్కువ ఉండటంతో పి.ఓ.ఎస్. పరికరం ద్వారా స్త్రీ నిధికి లావాదేవీలు చేయడంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్,స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ వెంకట రమణ, టి.ఎం.సి.లు తదితరులు పాల్గొన్నారు.

# భీష్మాద్వాదశి వ్రత మహాత్మ్యం

మాఘ శుక్ల సప్తమి మొదలు ఏకాదశి వరకు గల ఐదు రోజులను భీష్మ పంచకాలుగా భావిస్తారు. భారత యుద్ధం సమయంలో క్షతగాత్రుడై, దక్షిణాయనంలో ప్రాణం వదలడానికి ఇష్టం లేని భీష్ముడు ఉత్తరాయణం వచ్చే వరకూ, అంపశయ్యపై పరుండి ఉండి, మాఘ శుక్ల సప్తమి నుండి ఐదు రోజులలో రోజుకొక ప్రాణాన్ని విడనాడారని చెపుతారు. కాలనిర్ణయ చంద్రిక, నిర్ణయ సింధు, ధర్మసింధు, కాల మాధవీయం మున్నగు గ్రంథాలు మాఘ శుద్ధాష్ట మిని భీష్మ నిర్యాణ దినంగా చెపుతున్నాయి. కార్తీక బహుళ అమావాస్య నాడు భారత యుద్ధ ప్రారంభ దినంగా భావించబడుతుంది. కార్తీకమాసంలో రేవతీ నక్షత్రంనాడు శ్రీకృష్ణుడు, కౌరవుల వద్దకు రాయబారానికి పయనమైనట్లు భారతంలో ఉంది. కార్తీక పౌర్ణమినాడు కృత్తికా నక్షత్రం అవుతుంది. కృత్తికా నక్షత్రానికి మూడవ పూర్వపు నక్షత్రం రేవతి. ఆనాటి గణనలో రేవతీ నక్షత్రం శుద్ధ త్రయో దశి అవుతుంది. రాయబారిగా వెళ్ళిన కృష్ణుడు హస్తినాపురంలో కొద్ది రోజులున్నాడు. వస్తూ కర్ణునితో మాట్లాడాడు. సదరు సంభాషణలో శ్రీకృష్ణుడు జ్యేష్టా నక్షత్రంతో కూడిన అమావాస్య నాడు యుద్ధం ప్రారంభం కాగలదని కర్ణునికి చెపుతాడు. భీష్ముడు అంశయ్యపై యాభై ఎనిమిది రోజులు ఉన్నట్లు భారతంలో స్పష్టపరచబడింది. భీష్మాచార్యులు యుద్ధం చేసింది పది రోజులు. భారత యుద్ధం ప్రారంభమైన కార్తీక బహుళ అమావాస్య నుండి 68 రోజులు లెక్కిస్తే వచ్చేది మాఘ శుద్ధాష్టమి. అదీగాక భారత యుద్ధ ప్రారంభంలో అర్జునుడు బంధు వధకు శంకిస్తాడు. ఆ సందర్భం లోనే శ్రీకృష్ణుడు, విజయునికి తత్త్వోపదేశం చేస్తాడు. ఆ ఉపదేశమే భగవద్గీత. ఈ ఉపదేశం యుద్ధం ప్రారంభ దినాన జరిగింది. ఆ దినాననే గీతా జయంతి (భగవద్గీత పుట్టినదినం)గా జరపడం కొన్ని చోట్ల ఉంది. కనుక మాఘ శుక్లపక్ష అష్టమియే భీష్మనిర్యాణ దినంగా భావిస్తారు. మహాతపస్వి అయిన భీష్ముడు పితృభక్తికి, ఇచ్చినమాట నిలబెట్టు కోవడానికి, శౌర్యసంపదకు ఓ గొప్ప ఉదాహరణ. అపారమైన శాస్త్రవిజ్ఞానాన్ని, ధర్మతత్వాన్ని, పరమాత్మతత్వాన్ని కూడా చక్కగా అవగతం చేసుకున్నాడు. అంపశయ్య మీద ఉన్నప్పుడు కృష్ణ భగవానుడి ప్రోత్సాహంతోనే ధర్మరాజుకు గొప్పజ్ఞానాన్ని ప్రబోధించాడు. వర్ణాశ్రమ ధర్మాలు, రాజ ధర్మాలు, ఆపద్ధర్మాలు, మోక్ష ధర్మాలు, శ్రాద్ధ ధర్మాలు, స్త్రీ ధర్మాలు, దాన ధర్మాలు, ఇలాంటి ఎన్నెన్నో ధర్మాలను గురించి ధర్మరాజుకు ఉన్న ధర్మసందేహా లన్నింటినీ తీర్చి సమాధానా లిచ్చాడు భీష్ముడు. ఆనాడు ధర్మరాజుకు ఉపదే శించిన విష్ణు సహస్రనామాలు ఈనాటికీ ప్రజల నాలుకల మీద నానుతూనే ఉన్నాయి. పద్మపురాణంలో, హేమాద్రి వ్రత ఖండంలో భీష్మాష్టమి గురించి చెప్పబడింది. భీష్మాష్టమి రోజున భీష్మునికి తిలాంజలి సమర్పించే వారికి సంతాన ప్రాప్తి కలుగు తుందని విశ్వాసం. ఈనాడు భీష్మునికి తర్పణం విడవాలని స్మృతి కౌస్తుభం తెలుపుతున్నది. కృత్యసార సముచ్చయాధారంగా భీష్మాష్టమి శ్రాద్ధదినం. భీష్మ ద్వాదశి వ్రతం ఈ దినాననే ప్రారంభిస్తారని నిర్ణయ సింధువు స్పష్టపరుస్తున్నది. భీష్మాష్టమి భారత దేశమంతటా జరుపుకోవాల్సిన పర్వమని వ్రతోత్సవ చంద్రిక సూచిస్తున్నది. కొందరు పంచాంగకర్తలు ఈనాటి వివరణలో నందినీ పూజ, భీష్మాష్టమిగా పేర్కొంటారు. "వైయాఘ్ర సద్య గోత్రాయ సాంకృత్య ప్రవరాయచ, అపు త్రాయ తదామ్యే తజ్జలం భీష్మాయవర్మణే, వసూ నామావతారాయ శంతనోరాత్మజాయచ, అర్ఘ్యం దదామి భీష్మాయ ఆబాల బ్రాహ్మచారిణే". అంటూ ఈదినం నాడు భీష్ములకు తర్పణం విడవాలని అమాదేర్ జ్యోతిషి పేర్కొంటున్నది. ఈనాడు తర్పణం శ్రాద్ధం చేసిన వారికి సంవత్సర పాపం నశిస్తుందని భావన.

# బుర్రకథా పితామహుడు నాజర్

ప్రాచీన జానపద కళారూపమైన బుర్రకథకు కొత్త జీవం పోసి, మెరుగులు దిద్ది, ప్రత్యేక ఆహార్యంతో తగిన హావ భావలతో ఎన్నో ప్రదర్శనలిచ్చి బుర్రకథా ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించిన బుర్రకథా పితామహుడు నాజర్, నటుడు, ప్రజారచయిత, గాయకుడు. " ఈ గండపెండేరాలూ, ఊరేగింపులూ, సన్మానాలూ, పద్మశ్రీలూ అన్నీ కలిపి, నాకు జనం వేసే ఒక్క ఈలతో సాటి కాదు" అని తన కళను ప్రజా ప్రయోజనానికే అంకితం చేసిన ప్రజా కళాకారుడు. అంగాంగ విన్యాసాల ద్వారా ఆటపాట ద్వారా జాతిని మేల్కొలిపి ఉత్తేజపరిచిన గొప్ప ప్రతిభాశాలి షేక్ నాజర్. నాజర్ ప్రతిభకు ముగ్ధుడైన సినీ సంగీత దర్శకులు సాలూరు రాజేశ్వరరావు సినీరంగంలో స్థిరపడమని కోరినా, ఆ లోకం తన లోకం కాదని సవినయంగా చెప్పి, జనపదమే తన పథమని బుర్రకథలు చెప్పుకుంటూ జనంతో మమేకమై, జీవితాంతం ప్రజా కళాకారుడిగా కొనసాగిన ప్రజా గాయకుడు నాజర్. బుర్రకథా పితామహుడుగా పేరొందిన షేక్ నాజర్ (ఫిబ్రవరి 5, 1920 – ఫిబ్రవరి 22, 1997) బుర్రకథా కళాకారుడు, నటుడు, ప్రజా రచయిత, గాయకుడు. పద్మశ్రీ అవార్డు గ్రహీత. గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో ఓ పేద దూదేకులముస్లిం కుటుంబంలో 1920, ఫిబ్రవరి 5 వ తేదీన షేక్ మస్తాన్, బీబాబీలకు దంపతులకు జన్మించారు. నాజరు పూర్తి పేరు "షేక్ నాజరు వలి". మహ్మదీయ సభ పేరిట నాటకా లాడి మంచిపేరు గడించారు. ఆయన కృష్ణలీలలో దేవకి, శ్రీ కృష్ణ తులాభారంలో రుక్మిణి, భక్త రామదాసులో ఛాందిని వంటి ఆడవేషాలు వేసి మెప్పించారు. పాదుకా పట్టాభిషేకంలో కైకేయి, ఖిల్జీ రాజ్యపతనంలో కమలారాణి పాత్రలు పోషించారు. పాఠశాల స్థాయిలో "ద్రోణ" పాత్రకు జీవం పోశారు. ఆర్యమత సిద్ధాంతం నచ్చి మాంసాహారం మానేశారు. నాస్తికుడయ్యారు. తెనాలిలోని "బాలరత్న నాటక సమాజం"లో ప్రారంభమైన నాజర్ కథాకథన ప్రస్థానం నాలుగు దశాబ్దాలు సాగింది. కమ్యూనిస్టు పార్టీలోచేరి ప్రజానాట్య మండలి వేదిక ద్వారా పార్టీ సిద్ధాంతాలను కార్యక్రమాలను బుర్రకథల ద్వారా ప్రచారం చేశారు. వీరిని 1940వ దశకంలో కమ్యూనిస్టు పార్టీ నెల జీతం మీద కథలు చెప్పించి పల్లెలలో తమ పార్టీ ప్రచారానికి ఉపయోగించు కున్నది. పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, బొబ్బిలి యుద్ధం, అల్లూరి సీతారామరాజు, ప్రహ్లాద, క్రీస్తు, బెంగాల్ కరువు మొదలగు ఇతివృత్తాలలో సమకాలీన రాజకీయాలు జోడించి బుర్రకథలు రూపొందించారు. పద్మశ్రీ నాజర్ జీవిత చరిత్రను అంగడాల వెంకట రమణమూర్తి... పింజారీ అనే పుస్తకంగా ప్రచురించాడు. కొంతకాలం విరసం సభ్యులుగా ఉన్నారు. అగ్గిరాముడు, బలేబావ, నిలువు దోపిడీ, పెత్తందార్లు, పుట్టిల్లు, మనుషులంతా ఒక్కటే – సినిమాల్లో నాజర్ బుర్రకథలు కన్పిస్తాయి. పూల రంగడు సినిమాలో "అక్కినేని"కి నేర్పించారు. చాలా మందికి ఈ గాంధర్వ విద్య నేర్పారు. ఆయన గళ గాంభీర్యాన్ని, మాధుర్యాన్ని గమనించి, "ఆసామీ" నాటకాన్ని రచించారు. ఆంధ్రనాటక కళాపరిషత్తు పోటీల్లో ఆసామీ నాటకం ప్రథమ బహుమతి పొందింది. నాజర్ ఏడుసార్లు జైలు జీవితాన్ని అనుభవించారు.ఆంధ్రనాటక అకాడమీ 1981లో "ఉత్తమ కళాకారుడు" అవార్డుతో సత్కరించింది. 1986 లో భారత ప్రభుత్వం "పద్మశ్రీ" బిరుదుతో నాజరును సత్కరించింది. రంగస్థల మహానటుడు బళ్లారి రాఘవా చార్యులు, నాజరు బుర్రకథ విని అమితానందంతో బళ్లారికి ఆహ్వానించడం, మద్రాసులో ప్రదర్శన చూచిన గోవిందరాజుల సుబ్బారావు నాజరుని అభినందిస్తూ కౌగిలించు కోవడం, ప్రముఖ పాత్రికేయుడు కె. అబ్బాస్ నాజరును "ఆంధ్ర అమరషేక్" అని అభివర్ణించడం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య నాజరు ప్రజా భాషకు ముగ్ధుడై "నా బిడ్డడు ఎంత ఎదిగిపోయాడో" అని ఆలింగనం చేసుకోవడం, నాజరు లోని కళా ప్రతిభకు తిరుగులేని నిదర్శనాలు."నాటకాల్లో బుర్రకథ బ్రహ్మ నాజర్ దగ్గర శిక్షణ తీసుకోవటం నా నట జీవితానికి పట్టం కట్టింది" అని ప్రముఖ నటి జమున వ్యాఖ్యానించారు. గుంటూరుకు ఎన్టీఆర్ వచ్చినప్పుడు "నేను మీ అభిమానిని" అని నాజర్ చెపితే... "నేను మీ ఫాన్‌ను" అని ఎన్టీఆర్ చెప్పి అందరినీ ఆనంద పరిచారు. "హరికథకు ఆదిభట్ల ఎలాంటివాడో బుర్రకథకు నాజర్ అలాంటివాడు" అని ముదిగొండ శివప్రసాద్ తదితర ప్రముఖుల అభిప్రాయాలు ఉంటే నాజర్ గొప్పతనం స్పష్టం అవుతున్నది. కటిక పేదరికాన్ని మరణించే వరకు అనుభవించిన నాజర్ 1997, ఫిబ్రవరి 22 న అంగలూరులో మరణించారు.

# కళారంగ ఘనాపాఠి గరికపాటి

కళలు సామాజిక ప్రగతికి దోహదం చెయ్యాలని, జనాన్ని చైతన్య స్ఫూర్తితో ముందుకు నడిపించాలని, అందుకు కళలు కరదీపికలు కావాలని ప్రతికరణ శుద్ధిగా నమ్మి ఆ లక్ష్య సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి గరికపాటి రాజారావు. కళ ప్రజాచైతన్యం కోసమేనని నమ్మి, జీవితాన్ని కళకే అంకితం చేసిన ప్రజా కళాకారుడు, ప్రజావైద్యుడు రాజారావు.నాటకరంగం ద్వారా ప్రజాకళా రంగానికి దిక్సూచిగా నిలచిన వైతాళికుడు డాక్టర్ గరికపాటి రాజారావు. తెలుగు నాటక రంగంలో అతి నవీన భావాలతో వినూత్న విలువలను ఆవిష్కరించి తెలుగు నాటక దశను, దిశను మార్చి సామాన్య ప్రజల సాంస్కృతిక సైనికుడిలా నిలచిన కళాస్రష్ట ఆయన. ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేసిన ఘనత ఆయనదే. గరికపాటి రాజారావు (ఫిబ్రవరి 5, 1915 – సెప్టెంబరు 8, 1963) తెలుగు సినిమా దర్శకుడు, నాటకరంగ ప్రముఖుడు, ఆంధ్ర ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు. ప్రజానాట్య మండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసింది. ఈ నాటక సంఘం ద్వారా అనేకమంది ప్రతిభా వంతమైన కళాకారులు పరిచమయ్యారు. చెప్పికోదగిన వారిలో దేవిక, అల్లు రామలింగయ్య, సంగీత దర్శకులు మోహన్ దాస్, టి.చలపతిరావులు, నృత్యదర్శకుడు వేణుగోపాల్, రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, బుర్రకథ కళాకారుడు షేక్ నాజర్ ఉన్నారు. రాజారావు 1915 ఫిబ్రవరి 5వ తేదీన రాజమండ్రిలో గరికపాటి కోటయ్య, దేవరా రామలింగమ్మల దంపతులకు జన్మించారు. చిన్నప్పుడే కాకినాడలోని ఆదిభట్ల నారాయణదాసు హరికథకు వెళ్లి, పాటకు తగిన తాళం వేసి తన ప్రతిభను నిరూపించుకుని అభినందనలు పొందారు. చదువు కుంటున్న రోజుల్లో విచిత్ర వేషధారణలో ఆసక్తి చూపించిన రాజారావు, హరిశ్చంద్ర నాటకంలోనూ ఓ వేషం ధరించి పాఠశాల అధ్యాపకుల మెప్పు పొందారు. తరువాత విజయ నగరంలో మేనమామ సుబ్రహ్మణ్యం ఇంట చేరి ఎస్ఎస్ఎల్సి పూర్తి చేశారు. రాజారావుకు 15వ ఏటనే నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది. తండ్రి ఉద్యోగం చేసిన సికిందరా బాదు లాలాగూడ వర్క్‌షాపులో చిన్న గుమాస్తాగా జీవనం సాగిస్తూ, పై ఉద్యోగి పీడన భరించలేక దానికి రాజీనామా చేసి 1937లో మద్రాసు చేరారు. మద్రాసులో ఎల్.ఐ.యం చదువుతున్న రోజులో పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి (పుచ్చలపల్లి సుందరయ్య సోదరుడు) డాక్టర్ రామదాసు ఆయనకు ప్రాణ స్నేహితులు. అలాంటి స్నేహ వాతావరణ ప్రభావం వలన రాజారావు మార్క్సిస్టు రాజకీయ ఉద్యమాలవైపు ఆకర్షితులయ్యారు.

మద్రాసలో చదువుతున్నప్పుడే సహ విద్యార్థులతో కలిసి గుళ్లపల్లి నారాయణ మూర్తి రచించిన విడాకులు నాటకానికి దర్శకత్వం వహించాడు. మద్రాసులో రాజారావు దర్శకత్వంలో ప్రదర్శించిన షాజహాన్ నాటకం సంచలనాన్ని సృష్టించింది. షాజహాన్‌గా ఎస్వీఆర్ సాంబశివరావు, జహనారాగా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు, ఔరంగజేబుగా రాజారావు అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలు పొందారు. ఆ నాటకంలో రాజారావుకు సుప్రసిద్ధ నటుడు రూపశిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి మేకప్ చేయడం విశేషం. మద్రాసులో విద్యార్థులను సమీకరించి భమిడిపాటి బాగుబాగు, గాలి బాల సుందరరావు అపోహ వంటి నాటకాలను ప్రదర్శించారు. వృత్తి రీత్యా వైద్యుడైన రాజారావు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి విజయవాడలోని పోరంకిలో ప్రజా వైద్యశాల నెలకొల్పి ఫీజులు తీసుకోకుండా మందులు కూడా తనే కొనుగోలు చేసి ఉచితంగా రోగులకు సేవ చేసేవారు. కొంతకాలం రాజమండ్రి లోనూ ప్రజావైద్యశాల నిర్వహించారు. రాజారావు 1953లో పుట్టిల్లు సినిమాను స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేశారు. పుట్టిల్లు సినిమాలో వివిధ నటులు తమ నటనకు ప్రశంసలందుకున్నా ఈ సినిమా ఆర్థికంగా లాభించ లేదు. దానితో రాజరావు ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలయ్యారు. కానీ వృత్తిరీత్యా వైద్యుడైన రాజారావు సంఘసేవ మాత్రం ఆపలేదు. ఒక్క రూపాయికి వైద్యం చేసిన సేవా తత్పరులు. పేదవారికి ఉచితం వైద్యం చేస్తుండేవారు. ఆ తరువాత ఈయన 1962లో విడుదలైన ఆరాధన వంటి సినిమాల్లో చిన్నాచితక పాత్రలు కూడా పోషించారు.

ఆరాధనలో రాజశ్రీకి తండ్రి షావుకారు పాత్ర వేశారు. జైభవానీ నాటకాన్ని ప్రదర్శించే సమయంలో గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థులయ్యారు. అదే సమయంలో దేవుడుచేసిన మేలు చిత్రాన్ని నిర్మించినా ఆర్థిక కారణాలవల్ల ఆ చిత్రం విడుదల కాలేదు. మానసికంగా కుంగిపోయిన రాజారావు 1963 సెప్టెంబరు 8న మద్రాసులో మరణించారు.

# కేన్సర్ నివారణకు అవగాహనే కీలకం

ఆధునిక జీవనశైలి, క్రమరహిత ఆహారపు అలవాట్లు, ప్రాసెస్ చేసిన జంక్ ఫుడ్ వినియోగం, కాలుష్యం తదితర కారణంగా కేన్సర్ కేసులు గత దశాబ్దంలో మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా పెరిగాయి. ప్రతి సంవత్సరం లక్షల మంది ఈ వ్యాధితో మరణిస్తున్నారు. పెరుగుతున్న కేన్సర్ ప్రభావంపై దృష్టిని ఆకర్షించడానికి, ఎదుర్కొనే చర్యలను ప్రోత్సహించడానికి, అవగాహన కల్పించడం, గుర్తింపు, నివారణ, చికిత్సను మెరుగుపరచడానికి ప్రతీ ఏడాది ఫిబ్రవరి 4న ప్రపంచ కేన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 2025 థీమ్ యునైటెడ్ బై యూనిక్. ఈ దినోత్సవం 4 ఫిబ్రవరి 2000న పారిస్‌లో జరిగిన ప్రపంచ కేన్సర్ సదస్సులో నిర్ణయించబడింది. కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి ఎలా వ్యాపిస్తుంది, కేన్సర్ గురించి అపోహలను తొలగించడం, కేన్సర్ సంబంధిత ప్రచారాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం, సకాలంలో కేన్సర్‌ను గుర్తిస్తే నూటికి నూరు శాతం నయం చేయొచ్చని అవగాహన కల్పించడమే ఈ రోజు లక్ష్యం. కేన్సర్ అనేది శరీరంలోని ఏదైనా అవయవం లేదా కణజాలాన్ని ప్రభావితం చేసే వ్యాధుల పెద్ద సమూహం. ఇది అనియంత్రితంగా విభజించే కణాల అసాధారణ పెరుగుదలను సూచిస్తుంది. ఇది శరీర భాగం లేదా అవయవం లేదా కణజాలం నుండి మరొక దానికి వ్యాపించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.మానవ శరీరంలోని కణాల పెరుగుదలను ఎప్పుడు ప్రారంభించాలి? ఎప్పుడు ఆపాలి? లాంటి సూచనలను కణాలకు వాటిలోని జన్యువులు సమాచారాన్ని పంపుతాయి. ఆరోగ్యవంతమైన కణాలు ఈ సూచనలను పాటిస్తాయి. కానీ కేన్సర్ కణాలు వాటిని విస్మరిస్తాయి. సాధారణ కణాలు కేన్సర్ కణాలుగా మారినప్పుడు అవి అసాధారణంగా అనేక రెట్లుగా వ్యాప్తి చెందుతాయి. కేన్సర్లలలో సుమారుగా వందకు పైగా రకాలు ఉన్నాయి. ఇవి మూడు విస్తృత కేన్సర్లుగా వర్గీకరించబడ్డాయి. అవి ఘన (సాలిడ్) కేన్సర్లు, రక్త కేన్సర్లు, మిశ్రమ కేన్సర్లు.

కేన్సర్ లక్షణాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటాయి. ఇవి ఒక వ్యక్తికి ఏ రకమైన కేన్సర్ ఉంది? అది ఎంత అభివృద్ధి చెందింది? అనే దానిపై ఆధారపడి ఉంటాయి. కేన్సర్ రావడానికి ఒకే ఒక్క కారణం లేదు. కానీ కొన్ని కారకాలు అభివృద్ధి చేసే అవకాశాన్ని పెంచుతాయి. అవి జన్యుకారకాలు, పొగాకు వినియోగం, అనారోగ్యకరమైన ఆహారం, శారీరక నిష్క్రియాత్మకత, పర్యావరణ కారకాలు, పోషకాహార లోపం, కొన్ని రకాల రేడియేషన్లు, కాలుష్యం లాంటివి ప్రధానమైనవి. ప్రపంచ వ్యాప్త మరణాలకు కేన్సర్ రెండవ అతి ప్రధాన కారణం. అంతర్జాతీయ కేన్సర్ పరిశోధనా ఏజెన్సీ గణాంకాల ప్రకారం 2022లో రెండు కోట్లు కొత్త కేన్సర్ కేసులు, 97 లక్షల మరణాలు సంభవించాయి. ఊపిరితిత్తుల కేన్సర్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత సాధారణంగా సంభవించే క్యాన్సర్. ఇవి 25 లక్షలు కేసులుతో (12.4%) ప్రథమ స్థానంలోనూ, స్త్రీలలో రొమ్ము క్యాన్సర్లు 23 లక్షల (11.6%) కేసులుతో రెండవ స్థానంలో ఉన్నాయి.

కొలొరెక్టల్ కేన్సర్ 19 లక్షల (9.6%) కేసులతోను, ప్రొస్టేట్ కేన్సర్ 15 లక్షల (7.3%) కేసులు, పొట్ట కేన్సర్ 9.7 లక్షల (4.9%) కేసులతో తరువాత స్థానాలలో ఉన్నాయి. పురుషులలో ప్రొస్టేట్, కొలొరెక్టల్ కేన్సర్లు సాధారణంగా సంభవించే కేన్సర్లలో రెండవ, మూడవ స్థానంలో ఉన్నాయి. 18 లక్షల (18.7%) మరణాలతో ఊపిరితిత్తుల క్యేన్సర్, కొలొరెక్టల్ కేన్సర్లతో 9 లక్షలు (9.3%), కాలేయ కేన్సర్లతో 7.6 లక్షలు (7.8%), బ్రెస్ట్ కేన్సర్లతో 6.7 లక్షలు (6.9%), పొట్ట కేన్సర్లతో 6.6 లక్షలు (6.8%) చనిపోయారు. మహిళలలో ప్రధాన కారణం రొమ్ము కేన్సర్ అయితే పురుషులలో ఊపిరితిత్తుల కేన్సరుగా ఉంది. 2023లో మన దేశంలో 14,96,972 కేన్సర్ కేసులు నమోదయ్యాయని నేషనల్ కేన్సర్ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. 2040 నాటికి భారతదేశంలో ఈ కేసులు రెట్టింపు అవుతాయని అంచనా. ప్రతి ఏడాది ఎనిమిది లక్షల కొత్త కేన్సర్ కేసులు నమోదవుతున్నాయి. వీటిలో నోరు, ఊపిరితిత్తులు, తల, మెడ కేన్సర్లతో సహా పొగాకు సంబంధిత కేన్సర్లు ప్రబలంగా ఉన్నాయి. ఈ కేన్సర్లు చాలా వరకు నివారించదగినవి. కేన్సర్ కేసుల పెరుగుదలకు చాలా మంది రోగులు స్టేజ్ 4 లో ఉండటం పేలవమైన ఫలితాలకు దారితీస్తుంది. వైవిధ్యమైన జనాభా, ఆరోగ్య సంరక్షణ అసమానతలు ఉన్న మన దేశంలో ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్సకు సమాన ప్రాప్యతను అందించడంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. సాధారణ స్క్రీనింగ్‌లు, ముందస్తుగా గుర్తించడం అనేది మనుగడ రేటును మెరుగుపరచడంలో సహాయపడే రెండు ప్రధాన అంశాలు. ప్రస్తుతం శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ థెరపీ, హార్మోన్ థెరపీ, స్టెమ్‌సెల్ ట్రాన్స్‌ప్లాంట్లు, ఎమ్ఆర్ఎన్ఏ టీకాలు లాంటి అధునాతన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఏదేమైనా వివిధ రకాల కేన్సర్లను నివారించవచ్చు. విస్తృతమైన అవగాహన, సకాలంలో జోక్యం చేసుకోవడం ద్వారా కేన్సర్ భారాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. అన్నింటి కంటే ప్రధానమైంది కేన్సర్‌ను ముందుగా గుర్తించడం.

## భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

భద్రాచలం భద్రాద్రి రామయ్య ఆలయంలో మంగళవారం ఉదయం రథ సప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయంలో తెల్లవారు జామున మూడు గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. ఆలయంలో మూలవరులకు ప్రత్యేక పూజల అనంతరం పట్టు వస్త్రాలతో స్వామివారలను అలంకరింపజేసి సూర్యప్రభ వాహన సేవ జరిపారు. సూర్యోదయం సమయంలో సూర్యప్రభ వాహనంపై తిరువీధుల్లో ఉత్సవమూర్తులను ఊరేగించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్సై మృతి ఘటనలో మరోకరు కుడా మృతి

జగిత్యాల రోడ్డు ప్రమాదంలో మహిళా ఎస్ ఐ శ్వేతతో పాటు మరొకరు మృతి చెందారు. గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ వద్ద ఘటన చోటు చేసుకుంది. బైక్ ను తప్పించబోయి కారు చెట్టుకు ఢీ కొట్టింది. కారు డ్రైవింగ్ చేస్తున్న ఎస్ శ్వేత, బైకు మీదున్న వ్యక్తి మృతి అక్కడికక్కడే మృతి చెందారు. గతంలో వెల్గటూర్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహించిన శ్వేత, ఇప్పుడు డీసీఆర్బీలో పనిచేస్తున్నట్లు సమాచారం.

# మొరాయిస్తున్న మన మిత్ర

విజయవాడ, ఫిబ్రవరి4, బటన్ నొక్కితే పౌర సేవలు అందిస్తానని యువగళం పాదయాత్రలో ప్రజలకు హామీ ఇచ్చానని దానిని నెరవేర్చేందుకు వాట్సాప్‌లోనే పౌర సేవల్ని అందించేందుకు మెటాతో వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. టెక్నాలజీ ఇంటిగ్రేషన్ కోసం మెటాతో పలు మార్లు చర్చలు జరిపామని, అక్టోబర్ 23, 24న ఒప్పందం చేసుకుని డిసెంబర్ నెలకల్లా సేవల్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నా, నెల రోజులు ఆలస్యంగా వాట్సాప్ సేవల్ని ప్రారంభిస్తున్నట్టు లోకేష్ చెప్పారు.మొదటి విడతలో 161 సేవలు, రెండో విడతలో 360రకాల సేవల్ని వాట్సాప్‌లోనే అందిస్తామని చెప్పారు. సర్టిఫికెట్ల మీద క్యూ ఆర్ కోడ్‌లతో జారీ చేస్తామని, వాటిని స్కాన్ చేస్తే వాటి వివరాలు ఏపీ ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ప్రత్యక్షం అవుతాయని, నకిలీ పత్రాలను సృష్టించే అవకాశం ఉండదని లోకేష్ వివరించారు. రెవిన్యూ, మునిసిపల్, ఎండోమెంట్ సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు. టీటీడీ మినహా అన్ని దేవాలయాల సేవల్ని వాట్సాప్‌లో అందిస్తామన్నారు.ఆర్టీసీ సేవలు కావాలంటే ఏఐ బోట్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. పాదయాత్రలో ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు ఎదురయ్యే చెడు అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ,ప్రజలకు సౌకర్యవంతంగా ప్రభుత్వ సేవలను అందుకునేలా వాట్సాప్ సాయంతో సర్టిఫికెట్లను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్టు లోకేష్ చెప్పారు.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో అన్ని రకాల ప్రభుత్వ సేవల్ని వాట్సాప్‌లోనే అందించేందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

తొలిరోజే వాట్సాప్ పేజీ క్రాష్?

మనమిత్ర పేజీని ప్రారంభించిన వెంటనే పెద్ద ఎత్తున ప్రజల నుంచి స్పందన లభించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నేరుగా వాట్సాప్‌లోనే అన్ని రకాల సేవల్ని పొందవచ్చని ప్రకటించారు. గతవారం మనమిత్రను ప్రారంభించక ముందు కొంత స్పందించినా ఆ తర్వాత అది మొరాయించింది. పెద్ద ఎత్తున ప్రజలు రకరకాల సేవల కోసం ప్రయత్నించడంతో రద్దీ పెరిగినట్టు చెప్పారు. ఆ తర్వాత నాలుగైదు రోజులు గడిచినా పరిస్థితిలో మార్పు లేదు.వాట్సాప్ ద్వారా పౌర సేవల్ని రాష్ట్ర ప్రభుత్వం గత వారం లాంఛనంగా ప్రారంభించింది. దీనికోసం 95523 00009 నంబరు సేవ్ చేసుకుని వాట్సాప్‌లో ఆ నంబరులో కావాల్సిన సేవలు పొందవచ్చు. ఊతి అని మెసేజ్ చేయగానే సేవల జాబితా ప్రత్యక్షం అవుతుంది.తొలివిడతలో 161 రకాల సేవల్ని వాట్సాప్ మనమిత్ర ద్వారా నేరుగా ప్రజలకు అందిస్తారు. ఇందులో దేవాలయ సేవల బుకింగ్, ప్రజాఫిర్యాదుల స్థితిని తెలుసుకోవడం, ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, విద్యుత్ బిల్లుల చెల్లింపు, సిఎంఆర్ఎఫ్ సేవలు, రెవిన్యూ, హెల్త్, పోలీస్ శాఖల సేవలు ఉంటాయి. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లబించే సేవల్ని వాట్సాప్‌లోనే బుక్ చేసుకోవచ్చు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్ ద్వారా చేసిన ఫిర్యాదుల స్థితిని మనమిత్ర వాట్సాప్ పేజీలో తెలుసుకోవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టిక్కెట్ల బుకింగ్, రద్దు సేవల్ని పొందవచ్చు.ఏపీలోని మూడు టెలికం డిస్కమ్‌లకు సంబంధించిన విద్యుత్ బిల్లులలను చెల్లించవచ్చు. ముఖ్యమంత్రి సహాయ నిధి దరఖాస్తుల స్థితిని తెలుసుకోవచ్చు. సిడిఎంఏ సేవల్ని మనమిత్రలో పొందవచ్చు. రెవిన్యూ శాఖ ద్వా?రా అందించే పలు రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శ్రీ సేవలకు సంబంధించిన సేవల్ని కూడా వాట్సాప్‌లోనే పొందవచ్చు. పోలీస్ శాఖ అందించే వివిధ రకాల సేవల్ని వాట్సాప్‌లోనే పొందవచ్చని ప్రకటించారు.ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండానే వాట్సాప్‌లోనే కావాల్సిన సేవలు లభిస్తాయని చెప్పారు. వాట్సాప్‌కు ఫిర్యాదు కూడా చేయాల్సిన పని లేకుండా సేవలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. వాట్సాప్ సేవల్ని ప్రారంభించిన తొలినాళ్లలో సాంకేతిక సమస్యలు ఎదురవుతాయని వాటిని అధిగమిస్తామని ప్రభుత్వం వివరించారు. మెటా పూర్తి ఉచితంగా ఏపీలో గవర్నెన్స్‌లో భాగస్వామ్యం వహిస్తోందని, ఇందుకోసం ప్రభుత్వ పర్యవేక్షణలో ఏపీలోనే సొంతంగా మెటా సర్వర్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.మనమిత్రను ప్రారంభించిన తొలినాళ్లలోనే మెటా సేవల్లో అంతరాయం కలగడంతో ప్రజల్లో అనాసక్తత నెలకొంది. జనన, మరణ ధృవీకరణలు వాట్సాప్‌లోనే వస్తాయని ప్రకటించారు. ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చిన ఏ సేవల్ని ఎంచుకున్నా తిరిగి మెయిన్ మెనూకు వెళ్లిపోవడం, స్పందన లేకుండా ఉండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. వీలైనంత త్వరా వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

# 40 శాతం ఓటింగ్ షేర్ పై ధీమా

కర్నూలు, ఫిబ్రవరి 4, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు గ్రౌండ్ రియాలిటీ పై ఇంకా అర్థమయినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన తన ఓటమిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తనకు 40 శాతం ఓట్లు వచ్చాయని ధీమాగా ఉన్నారు. ఎన్నికలకు కొద్ది రోజులు ముందు పార్టీని యాక్టివ్ చేస్తే సరిపోతుందని ఆయన భావిస్తున్నట్లుంది. అందుకే పెద్దగా వైసీపీలో జరుగుతున్నపరిణామాలను ఆయన సీరియస్ గా తీసుకోవడం లేదు. అందివచ్చే ప్రతి అవకాశాన్ని మలచుకునే ప్రయత్నమూ చేయడం లేదు. టైమ్ అదే కలసి వస్తుందిలే అని గట్టిగా జగన్ భావిస్తున్నట్లుంది. అందుకే పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో కూడా వ్యక్తమవుతుంది.గత ఎన్నికల్లో తన నుంచి వెళ్లిపోయిన వర్గాలను తిరిగి చేర్చుకునే ప్రయత్నం ఈ ఏడు నెలల్లో జగన్ చేసినట్లు కనిపించడం లేదు. ఎందుకంటే ఆయన నాలుగు గోడల మధ్య మన ప్రభుత్వం మళ్లీ వస్తుందని చెప్పి ఆత్మానందం పొందుతున్నారు తప్పించి అంతకు మించిన మానవ ప్రయత్నం ఏదీ చేయడం లేదని పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులంటూ నినదించిన జగన్ మూడు ప్రాంతాలకు న్యాయం చేస్తానని ప్రకటించారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇటు ఉత్తరాంధ్రలో గాని, అటు రాయలసీమలో గాని ఆయన పర్యటించింది లేదు. ప్రధానంగా రాయలసీమలోని కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఇంత వరకూ ఏడు నెలల కాలంలో పర్యటించలేదు. అటు వైపు చూడకుండా... ఇక ఉత్తరాంధ్ర జిల్లాల వైపు కూడా ఆయన చూడలేదు. ఇలాగయితే ఎలా అని అనేక మంది వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నా వస్తున్నా అంటూ కాలయాపన చేస్తూ టైం గడిపేస్తున్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి అనేక మంది నేతలు పార్టీని వీడి వెళ్లారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఆ ప్రాంతాలకు తాను ఏంచేసిందీ చెప్పే ప్రయత్నం చేయలేకపోతే ఇక నేతల్లోనైనా ఎలా విశ్వాసం ఉంటుందని భావిస్తున్నారు. నేతలు కూడా డల్ గానే ఉన్నారు. ఉదాహరణకు ముద్రగడ పద్మనాభం వంటి నేతల ఇంటిపై దాడికి ప్రయత్నం జరిగితే కనీసం అక్కడకు వెళ్లి పలకరించే ప్రయత్నం కూడా జగన్ చేయకపోవడాన్ని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఫోన్ లోనే పలకరించడాన్ని కూడా తప్పు పడుతున్నారు. గతంలో మాదిరిగానే ఉంటే ఓటర్లు తమ వద్దకు నడుచుకుని రావడం కలలో కూడా జరగదని చెబుతున్నారు. అయినా జగన్ మాత్రం వెయిట్ చేస్తున్నారు. ఎందుకో తెలియదు కానీ. అధికారంలోకి వస్తే తన కారణంగానేనని చెప్పుకునే వైసీపీ చీఫ్ ఓటమికి మాత్రం వేర్వేరు కారణాలు వెతుక్కోవడం కూడా లీడర్లకు నచ్చడం లేదు. జగన్ లోనే లోపం ఉందన్నది అందరికీ తెలిసిందే. రాజకీయ వ్యూహాలు గ్రౌండ్ చేయడంలో తేడా కొట్టిందనీ తెలుసు. కేవలం అభ్యర్థులను మార్చినంత మాత్రాన జనం ఆదరించరనీ తెలిసి వచ్చింది. కానీ ఇప్పుడు ఏం చేయాలన్నది మాత్రం వైసీపీ నేత వద్ద ఒక రూట్ మ్యాప్ లేకుండా పోయిందన్న కామెంట్స్ వైసీపీలో బలంగా వినిపిస్తున్నాయి. మరి జగన్ ఇప్పటికైనా యాక్టివ్ అవుతారా? లేదా? అన్నది చూడాలి.

# కోనసీమ రైతులకు సిరులు కురిపించిన కుంభమేళ

రాజమండ్రి, ఫిబ్రవరి 4 ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళా కోట్ల మంది ప్రజలు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అక్కడ నదీమాతకు కురిడీ కొబ్బరిని ప్రసాదంగా సమర్పిస్తున్నారు. ఆలయాల వద్ద కూడా కొబ్బరి కాయలు కొడుతున్నారు. ఇవన్నీ ఎక్కడి నుంచి ఎగుమతులు అవుతున్నాయో తెలుసా? కేరళను తలపించే కోనసీమ ప్రాంతం నుంచే. వందల లారీల సరకు ఇక్కడి నుంచి ఎగుమతి అవుతోంది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచే అత్యధికంగా ఈ కొబ్బరి కాయల సరఫరా జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఈ కుంభమేళా పుణ్యామని కోనసీమలో కురిడీ కొబ్బరి ధర ఒక్కసారిగా పెరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట కొబ్బరి మార్కెట్‌కు దేశవ్యాప్తంగా మంచి పేరుంది. ప్రతి రోజూ దేశం నలుమూలలకు ఇక్కడి నుంచి వందల సంఖ్యలో లారీలు ద్వారా కొబ్బరి ఎగుమతులు జరుగు తుంటాయి. అయితే ఇప్పుడు ప్రయాగ్‌రాజ్‌లో కుంభమేళాలో నదీమతల్లికి కురిడీ కొబ్బరి నైవేద్యంగా సమర్పించడం ఆనవాయితీ. దీంతో ఒక్కసారిగా కురిడీ కొబ్బరికి డిమాండ్ పెరిగింది. చాలా కాలం ఆశించిన స్థాయిలో ధర లేక ఇబ్బందులు పడ్డ కోనసీమ కొబ్బరి రైతులు కుంభమేళా కారణంగా లాభాల్లోకి వెళ్తున్నారు. ఇది ఎంతలా అంటే కొబ్బరి మార్కెట్‌లో ధర రూ.18 వేలు నుంచి రూ.20 వేలు వరకు పలుకుతుండడంతో గతంలో ఈ స్థాయి ధర ఎప్పుడూ పలకలేదని అంబాజీపేట కొబ్బరి వ్యాపారులు చెబుతున్నారు.కురిడీ కొబ్బరి కేవలం నూనె అవసరాలకోసమే ఉభయగోదావరి జిల్లాల్లో సుమారు 100 నుంచి 300 లారీల వరకు కొబ్బరి ఎగుమతులు జరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. వ్యాపారస్తులకు, రైతులకు, వినియోగదారులకు గతంలో కేవలం రూ.7 వేలకు పడిపోయిన కొబ్బరి ధర ఇప్పుడు రూ.18 వేలుకుపైబడి పలుకుతోంది. దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు రైతులు. దీనికి కారణం తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో కొబ్బరి ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో కోనసీమ కొబ్బరికి అమాంతంగా డిమాండ్ పెరిగింది. కుంభమేళాతో ఇప్పుడు డిమాండ్ బాగా పెరగడంతో కొబ్బరి రైతుల వద్ద కురిడీ కొబ్బరి కొరత ఉందని రైతులు చెబుతున్నారు..కొబ్బరి తోటల్లో పలు రకాల తెగుళ్లతో కొబ్బరి రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సిన పరిస్థితి తలెత్తింది. కొబ్బరి తోటల సస్యరక్షణ చర్యలకోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఆశించిన స్థాయిలో ధర లేకపోవడంతో కూడా నష్టపోతున్నారు. అయితే ఇప్పుడు కొబ్బరి ధర అమాంతంగా ఎగబాకడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధానంగా ప్రయాగరాజ్‌లో కుంభమేళాల్లో కోట్ల మంది భక్తులు కొబ్బరిని కొనుగోలు చేయడం ప్రధాన కారణంటున్నారు.

# తిరుమల రథ సప్తమి వేడుకలకు భారీ బందోబస్తు

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏటా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు... ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు బందోబస్తు విధులకు హాజరైన సిబ్బందికి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రావు రు తిరుమల ఎస్.వి హై స్కూల్ గ్రౌండ్ లో సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శ్రీవారి రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో శ్రీ సుమారు 2 లక్షలు పైగా భక్తులు హాజరవుతారు. తదనుగుణంగా సుమారు 1400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు.

ఉదయం 5:30జీఎ గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమయ్యే ఈ మహత్తరమైన వేడుకలలో గరుడ వాహనం మరియు చక్ర స్నానానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కావున దానికి అనుగుణంగా బందోబస్తు పోలీసు అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉండాలన్నారు. పోలీసులు భక్తులతో గౌరవంగా, మర్యాదపూర్వకంగా మెలగి రథసప్తమి రోజున ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు.

చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు పిల్లలకు తప్పనిసరిగా వారి తల్లిదండ్రుల వివరాలు, ఫోన్ నెంబర్లను తెలియజేసే జీయో ట్యాగింగ్ ను అమలు చేస్తున్నాము. దయచేసి పిల్లల తల్లిదండ్రులు పోలీసులకు సహకరించి, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు

# కాకినాడ వినాయక వైన్స్ వినూత్న ఆఫర్

## లక్కు కోసం లిక్కర్

కాకినాడ, ఫిబ్రవరి 4, కాకినాడలోని వినాయక వైన్స్ నిర్వాహకులు వినూత్న ఆఫర్ ప్రకటించారు. మందు తాగండి .. థాయ్లాండ్ వెళ్లండి అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. తమ దుకాణంలో అన్నిరకాల బ్రాండ్లు దొరుకుతాయని.. మద్యం కొన్న వారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించారు. కావాల్సిన బ్రాండ్‌ను తాగడమే కాదు.. ఫ్రీగా థాయ్లాండ్ వెళ్లే అదృష్టాన్ని పరీక్షించుకోండి అంటూ ఆఫర్ ఇచ్చారు.మందుబాబులు తమ షాపులో లిక్కర్ కొంటే.. టోకెన్ ఇస్తామని.. వాటిని లాటరీ తీస్తామని చెబుతున్నారు. లాటరీలో పేర్లు ఉన్నవారికి కారు, బైక్, సెల్ఫోన్ వంటి గిఫ్టను కూడా ఇస్తామని ప్రకటించారు. లాటరీలో మొదటి బహుమతిగా.. థాయ్లాండ్ వెళ్లొచ్చు అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఆ ఆఫర్ ఇప్పుడు ఏపీలోనే కాదు.. దేశవ్యాప్తంగా వైరల్ అవుతోంది. ఈ ప్రకటన చూసిన మందుబాబులు.. కిక్కు కోసం కాకున్నా.. లక్కు కోసం లిక్కర్ ఎక్కిస్తున్నారు.ఇప్పుడే కాదు.. గతంలోనూ వైన్స్ నిర్వాహకులు వివిధ ఆఫర్లు ప్రకటించారు. ఇటీవల అన్నమయ్య జిల్లా, రాజంపేట ప్రాంతాల్లో మద్యం దుకాణాల ముందు ఆఫర్ల బ్యానర్లు దర్శనమిచ్చాయి. 'ఈ షాపులో క్వాటర్ కొంటే.. మందు తోపాటు ఓ గుడ్డు, ఓ గ్లాసు, ఓ వాటర్ ప్యాకెట్ ఫ్రీ' అని బ్యానర్లు పెట్టారు. లిక్కర్ సేల్స్ పెంచుకోవడానికి వైన్ షాపుల నిర్వాహకులు ఈ ప్లాన్ వేశారు. ఈ ఆఫర్ ప్రకటించిన తర్వాత ఆయా షాపుల్లో లిక్కర్ సేల్స్ పెరిగాయని అంటున్నారు.ఏపీలో చాలాచోట్ల మద్యం షాపులకు టెండర్లు వేసిన వారు బయట నుంచి అప్పుతెచ్చి పెట్టుబడి పెట్టారు. తక్కువ వడ్డీకి తీసుకొచ్చినా.. లక్షలకు రెండు రూపాయలు ఉంటుంది. తక్కువలో తక్కువ రూ.20 లక్షల వరకు అప్పులు చేసిన షాపులు పెట్టిన వారు ఎందరో ఉన్నారు. ఆ అప్పునకు నెలకు రూ.40 వేలు వడ్డీ అవుతుంది. ఆ వడ్డీ, సిబ్బంది జీతాలు, షాపు నిర్వహణ ఖర్చులు.. అన్నీ కలిపి నెలకు లక్ష రూపాయలకు వరకు అవుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు.ఆ ఖర్చులన్నీ పోనూ లాభాలు రావాలంటే అమ్మకాలు భారీగా ఉండాలి. ఏదో ఆశించి టెండర్లు వేశామని.. కానీ అనుకున్న స్థాయిలో అమ్మకాలు లేవని వ్యాపారులు వాపోతున్నారు. అందుకే లాభాలు రాకపోయిన పర్వాలేదు.. కనీసం పెట్టిన పెట్టుబడి వచ్చినా చాలని ఇలాంటి ఆఫర్లు ఇస్తున్నట్టు మద్యం దుకాణాల నిర్వాహకులు చెబుతున్నారు.

# బరి తెగించిన ప్రైవేట్ వర్సిటీలు

గుంటూరు, ఫిబ్రవరి 4, తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన కేఎల్ యూనివర్సిటీలో నాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం ముడుపులు చెల్లించిన ఘటనలో సీబీఐకు దొరికి పోవడం కలకలం రేపింది. ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో సరిగ్గా అడ్మిషన్లు మొదలయ్యే సమయానికి జరిగిన వ్యవహారం వెనుక ఏమి జరిగిందనేది ఆసక్తికరంగా మారింది. ఉమ్మడి ఏపీలో ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఒకటైన కేఎల్‌ఈ తర్వాత కాలంలో డీమ్డ్ వర్సిటీగా ఎదిగింది.విజయవాడకు దగ్గర్లో గుంటూరు జిల్లా వడ్డే శ్వరంలో ఉన్న కేఎల్ డీమ్డ్ విశ్వ విద్యాలయంలో యూజీసీ న్యాక్ తనిఖీలు గత నెలాఖర్లో జరిగాయి. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహించి యూనివర్శిటీకి గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది.ఐదేళ్ల పాటు ఈ గ్రేడింగ్ చెల్లుబాటులో ఉంటుంది. నాక్ గ్రేడింగ్ ఆధారంగా విద్యా సంస్థల్లో విద్యార్థులు అడ్మిషన్లు ఉంటాయి. ఈ క్రమంలో యూజీసీ తనిఖీల కోసం పంపించే నాక్ కమిటీలో తమకు అనుకూ లమైన ప్రొఫెసర్లే సభ్యులుగా ఉండటంతో పాటు యూనివర్శిటీకి అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నాలు చేశారు.దాదాపు నెల రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంపై సీబీఐ మొదటి నుంచి దృష్టి సారించింది. కాలేజీలో సిబ్బందిలో నెలకొన్న అంతర్గత విభేదాల నేపథ్యంలో సీబీఐకు పక్కా సమాచారం ఎప్పటికప్పుడు అందినట్టు తెలుస్తోంది. దీంతో పాటు ఏటా నాలుగువేల మందికి పైగా కేఎల్ యూనివర్శిటీలో అడ్మిషన్లు పొందుతున్నారు. ప్రైవేట్ డీమ్డ్ యూనివర్శిటీలు యూజీసీ గ్రేడింగ్‌లు, రేటింగ్‌లను ప్రతిష్టాత్మకంగా భావిస్తుంటాయి. ఏపీలో ఇటీవల పెద్ద సంఖ్యలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు డీమ్డ్ యూనివర్శిటీలు, ప్రైవేట్ యూనివర్శిటీలుగా ఏర్పాటవుతున్నాయిప్రైవేట్/ డీమ్డ్ యూనివర్శిటీల నిర్వహణ మొత్తం అయా సంస్థల పర్యవేక్షణలోనే ఉంటుంది. అనుమతులు మాత్రం యూజీసీ, ఏఐసీటీఈ వంటి ప్రభుత్వ సంస్థల నుంచి పొందాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం, యూజీసీలు జారీ చేసే రేటింగులను ప్రైవేట్ కాలేజీలు ప్రతిష్టాత్మకంగా భావించి అడ్డదారిలో వాటిని పొందడం రివాజుగా మారింది. దాదాపు అన్ని ప్రైవేట్ యూనివర్శిటీలు ఇదే బాటలో గ్రేడింగులు, నాక్ రేటింగులను తెచ్చుకోవడం పరిపాటిగా మారింది.ప్రైవేట్ యూనివర్శిటీల మధ్య నెలకొన్న ఆధిపత్య పోరుతో పాటు, అంతర్గత కుమ్ములాట నేపథ్యంలో నాక్ కమిటీల పర్యటనలపై సీబీఐకు పక్కా ఆధారాలతో ఫిర్యాదులు అందాయి. దీంతో ఈ వ్యవహారంలో మొదటి నుంచి కన్నేసి ఉంచిన సీబీఐ పక్కా ఆధారాలు సేకరించి నాక్ తనిఖీలు జరిగే సమయంలో దాడులు చేసి గంటల వ్యవధిలో నిందితుల్ని రిమాండ్‌కు పంపింది.నాక్ కమిటీలో తమకు అనుకూలంగా నివేదిక ఇచ్చే వారు వచ్చేలా కేఎల్ వర్సిటీ యాజమాన్యం ముందుగానే వారితో కుమ్మక్కైంది. ఇందుకు యూజీసీ ప్రతినిధులతో ముందుగానే చర్చలు జరిపినట్టు సీబీఐ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో కేఎల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఛైర్మన్‌తో పాటు డైరెక్టర్లు, న్యాక్ బృందంలో సభ్యులుగా ఉన్న వారిలో 10 మందిని సీబీఐ అరెస్ట్ చేసింది. వారిని ఆదివారం తెల్లవారుజామున విజయవాడలోని సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. న్యాయస్థానం నిందితులకు 14 రోజులపాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో వారిని విజయవాడ కోర్టుకు తరలించారు.కోనేరు లక్ష్మయ్య ఎద్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ ఎఫ్)ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ, వైస్ ఛాన్సలర్ జీపీ సారథి వర్మలు.. న్యాక్ డైరెక్టర్ ఎం. హనుమంతప్ప, న్యాక్ మాజీ సలహాదారు ఎల్. మంజునాథరావు, సలహాదారు ఎం.ఎస్. శ్యామసుందర్‌లతో కలిసి కుట్రకు పాల్పడినట్టు సీబీఐ ఎఫ్ఐఆర్ పేర్కొంది. వారి ద్వారా సమాచారం తెలుసుకుని తమకు అనుకూలంగా ఉండే వారిని న్యాక్ తనిఖీ బృందంలో సభ్యులుగా చేర్పించుకున్నారు.జనవరి 18, 19 తేదీల్లో హనుమంతప్ప, మంజునాథరావులు విజయ వాడ రాగా, వారికి కోనేరు సత్యనారాయణ, జీపీ సారథి వర్మలు రూ.10 లక్షలు లంచంగా ఇచ్చారు. అందులో రూ.5 లక్షలు ఎం.ఎస్.శ్యామ్ సుందర్ వాటాగా ఇచ్చారు. మిగతా రూ.5 లక్షలు హనుమంతప్ప, మంజునాథరావులు తీసుకున్నారు.వారు ఇచ్చిన సమాచారంతో వర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు రాజా హరీన్, హైదరాబాద్ క్యాంపస్ డైరెక్టర్ ఎ. రామకృష్ణలు గత నెల 25న ఢిల్లీలో న్యాక్ తనిఖీ బృందం సభ్య సమన్వ యకర్త రాజీవ్ సిజారియాను ఢిల్లీలో కలుసుకున్నారు. న్యాక్ ఏ ప్లస్ గ్రేడింగ్ కోసం రూ.1.80 కోట్ల లంచం ఇవ్వాలని సిజారియా డిమాండ్ చేశారు. పలు దఫాలుగా జరిగిన చర్చల అనంతరం నివేదికను సమర్పించే సమన్వయకర్తకు అదనపు మొత్తం చెల్లించడంతో పాటు ఒక్కో సభ్యుడికి రూ.3 లక్షలు, ఒక ల్యాప్ ట్యాప్ చెల్లించేందుకు అంగీకరించారు. కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్ సాహు, రాజీవ్ సిజారియాలకు రూ.10 లక్షలు చొప్పున చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. వివిధ మార్గాల ద్వారా లంచం సొమ్ము ముట్టజెప్పారు.తనిఖీల సమయంలో విజయవాడ న్యాక్ సమన్వయకర్త రాజీవ్ సిజారియా మరో రూ.60 లక్షలు డిమాండు చేశారు. దీంతో మరో రూ.15 లక్షలు చెల్లించారు. కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్ సాహు లంచం సొమ్ములో 75 శాతాన్ని బంగారం రూపంలో ఇవ్వాలని అడగ్గా వాటిని అలా మార్చి చెల్లించినట్టు పేర్కొన్నారు.సీబీఐ తనిఖీలు, అరెస్టుల నేపథ్యంలో కోనేరు లక్ష్మయ్య ఎద్యుకే షన్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కోనేరు సత్యనారాయణ శనివారం రాత్రి అనారోగ్యంతో విజయవాడ సూర్యారావుపేటలోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చేరారు

# అసెంబ్లీకి వెళ్లకపోతే వేటేనా...

విజయవాడ, ఫిబ్రవరి 4 వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్ అసెంబ్లీకి రాకపోతే అనర్హతా వేటు పడుతుందని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరవై రోజుల పాటు అసెంబ్లీకి హాజరు కాకపోతే అనర్హతా వేటు ఆటోమేటిక్ గా పడుతుందని.. పులివెందులకు ఉపఎన్నికలు వస్తాయన్నారు. అయితే ఇక్కడ ఓ నిబంధన వర్తిస్తుందని ఆయన చెప్పారు. ముందుగా స్పీకర్ అనుమతి తీసుకుని గైర్హాజరు కావొచ్చు. ఎలాంటి అనుమతి లేకుండా సమాచారం లేకుండా మాత్రం అసెంబ్లీకి వెళ్లకపోతే సభ్యులపై అనర్హతా వేటు వేయవచ్చునని ఆయన ప్రకటించారు.వైఎస్ జగన్ లండన్ పర్యటన నుంచి తిరిగి వచ్చిన తరవాత ఆయన తన వ్యూహం మార్చుకున్నారని అసెంబ్లీకి హాజరయ్యే అవకాశం ఉందని వైసీపీ సోషల్ మీడియా ప్రచారం చేస్తోంది. ఆయన రావాలని తన వాదన వినిపించుకోవాలని రఘురామ అంటున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారానికి మాత్రమే అసెంబ్లీకి వెళ్లారు. ఆ తర్వాత వెళ్లలేదు. ఆయన పార్టీ ఎమ్మెల్యేలను పంపడం లేదు. దాంతో అసెంబ్లీకి వెళ్లని ఎమ్మెల్యేలుగా వారు విమర్శలు ఎదుర్కొంటున్నారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా వేధిస్తున్నారని జగన్ అంటున్నారు. తాను తప్ప మరో పార్టీ ప్రతిపక్షంగా లేదని అలాంటప్పుడు తాను ప్రతిపక్షం కాకుండా మరేమిటని ప్రశ్నిస్తున్నారు. అయితే ప్రతిపక్షం కాదని ఎవరన్నారని..ప్రధాన ప్రతిపక్షం హోదా మాత్రం ప్రజలు ఇవ్వలేదని టీడీపీ నేతలంటున్నారు. జగన్ అసెంబ్లీకి హాజరవుతారని.. వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. ఈ నెలలోనే ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. జగన్ లండన్ నుంచి వచ్చినప్పటి నుంచి ఈ ప్రచారం ఊపందుకుంది. తాజాగా ఆయన విజయవాడకు వచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యేలకు ఏమైనా క్లారిటీ ఇస్తారో లేదో చూడాల్సి ఉంది. వైసీపీ సోషల్ మీడియా మాత్రం ప్రచారం చేస్తోంది. ఒక వేళ అనర్హతా వేటు వేస్తే ఉపఎన్నికలు వస్తాయి. ఉపఎన్నికల్లో పులివెందుల సీటు కోసం కూడా పోరాడాల్సి వస్తుంది. ఇప్పటికే అక్కడ నీటి సంఘం ఎన్నికల్లో కూడా పోటీ చేయలేకపోయారు. ఇది చాలా రిస్క్ అవుతుందని అనుకుంటున్నారు. జగన్ రిస్క్ లేకుండా ఒకటి, రెండు రోజుల్లో సభకు హాజరై ఆ తర్వాత మరో రెండు, మూడు సెషన్లు రాకుండా ఉండవచ్చని చెబుతున్నారు.అయితే హోదా ఇచ్చే వరకూ అసెంబ్లీకి కి వచ్చేది లేదని జగన్ ప్రకటించారు. హోదా ఇవ్వకపోవడం అధికార కూటమి తప్పని తనను అవమానిస్తున్నారని..అంటున్నారు. ఇప్పుడు అనర్హతా వేటు భయంతో అసెంబ్లీకి వెళ్తే ఎగతాళి చేస్తారని.. అనర్హతా వేటు వేసినా సరే అసెంబ్లీకి వెళ్లేది లేదని ఆయన పట్టుబట్టే అవకాశం ఉందంటున్నారు. అసెంబ్లీకి వెళ్లడం లేదని అందరిపై అనర్హతావేటు వేస్తే అదో దేశవ్యాప్త చర్చ అవుతుందని అలాంటిది జరగాలని ఆయన కోరుకుంటారని అంటున్నారు.

# పసికందు మృతదేహంతో అందోళన

రాజన్న సిరిసిల్ల ఏడు రోజుల పసికందు మృతదేహంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్లే శిశువు మృతి చెందిందని ఆరోపించారు. సిరిసిల్ల అశోక్ నగర్ కు చెందిన రాగల్ల రాధ-రాజమౌళి దంపతులకు శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారి జన్మించింది. మూడు రోజుల తర్వాత పసికందు పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ తరలించారు. అక్కడినుంచి హైదరాబాద్ కు తీసుకకువచ్చారు. అక్కడ చికిత్స పొందుతూ పసికందు మృతి చెందింది. సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం పాప చనిపోయిందంటు కుటుంబసభ్యులు ఆవేదనతో ఆందోళనకు దిగారు.

# రాయలసీమ చుట్టూ రాజకీయాలు

కడప, ఫిబ్రవరి 4, కూటమి పవర్‌లోకి వచ్చినప్పటి నుంచి రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టిన జనసేనాని..వచ్చే ఎన్నికల నాటికి ఆ నాలుగు జిల్లాలను తన సైన్యంగా మార్చుకునే వ్యూహం అమలు చేస్తున్నారు. అందుకోసం జగన్ కంచుకోట రాయలసీమ మీద నజర్ పెట్టిన సేనాని..పుంగనూరు నుంచి జంగ్ సైరన్ ఊదారు.పవన్ అల్టిమేట్ పొలిటికల్ టార్గెట్ జగన్‌ను కొట్టడం. ఎన్నికలకు ముందు అధః పాతాళానికి తొక్కుతామని చెప్పి మరీ..వైసీపీని 11సీట్లకే పరిమితం చేసిన పవన్..ఇప్పుడు రాయలసీమ జిల్లాలో వైసీపీ తిరిగి కోలుకోకుండా ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం వైసీపీకి, జగన్‌కు పెద్ద అండగా ఉండే పెద్దిరెడ్డిని టార్గెట్ చేశారు. పుంగునూరు నుంచి పోరు శంఖారావం పూరించారు. జగన్ తర్వాత వైసీపీలో అతిపెద్ద లీడర్‌గా చెప్పుకునే పెద్దిరెడ్డి ఇలాఖ పుంగనూరులో జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది.అంతేకాదు పెద్దిరెడ్డికి స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. పెద్దిరెడ్డి ఎవరెవరి ఆస్తులు కబ్జా చేశారో అన్నీ బయటికి తీస్తామన్న ఆయన..సమయం వచ్చినప్పుడు పెద్దిరెడ్డి, జగన్, ద్వారంపూడితో సహా ఎవరినీ వదలిపెట్టేది లేదంటూ హెచ్చరించారు. పైగా అవకాశం దొరికినప్పుడల్లా పుంగనూరుకు వస్తానంటూ క్యాడర్, లీడర్లకు భరోసా ఇచ్చారు నాగబాబు.తమ రాజకీయ వ్యూహంతో వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయి టీడీపీ, జనసేన. ఇప్పటికే అవినీతి కేసుల ద్వారా ఆ పార్టీ నేతలపై ఒత్తిడి పెంచగా, మరోవైపు రాజకీయంగా వైసీపీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. అటవీ భూములను ఆక్రమించారంటూ పెద్దిరెడ్డిపై ఇప్పటికే విచారణ స్టార్ట్ అయింది. ఇక కడపలో మహానాడు నిర్వహిస్తామని టీడీపీ ప్రకటించిన మరునాడే..అదే ప్రాంతంలోని పుంగనూరులో జనసేన సభ నిర్వహించడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.రాయలసీమలో వైసీపీకి గతంలో గట్టి పట్టు ఉండేది. టీడీపీని స్థాపించి నలభై ఏళ్లు అవుతున్నా, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు మూడు జిల్లాల్లో టీడీపీయేతర పార్టీలకే బలం ఎక్కువగా ఉండేది. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లా మినహాయిస్తే కడప, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో టీడీపీకి చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు ఎప్పుడూ రాలేదు.మొన్నటి ఎన్నికల్లో వైసీపీపై తీవ్ర వ్యతిరేకత రావడంతో రాయలసీమలో కూటమి సునామీ రేపింది. ఉమ్మడి అనంతపురం జిల్లాను క్లీన్ స్వీప్ చేయగా, కడపలో పది సీట్లకు ఏడు చోట్ల గెలిచింది. చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో 12 సీట్లు స్వాధీనం చేసుకుంది. రాయలసీమలో ఇన్ని సీట్లు టీడీపీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ రాలేదు. దాంతో ఇప్పుడున్న బలాన్ని సుస్థిరం చేసుకోవాలని టీడీపీ ప్రణాళిక రచిస్తోంది. ఇదే సమయంలో అధికార బలంతో రాయలసీమలోనూ జనసేన విస్తరణకు ప్లాన్ రెడీ అయింది.టీడీపీ రాయలసీమ మీద ఫోకస్ పెట్టినా..ఇంత దూకుడుగా వెళ్లడం లేదు. పవన్ మాత్రం అందుకు భిన్నంగా బిహేవ్ చేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో ఏ ఇష్యూ జరిగిన ఇట్టే వాలిపోతున్నారు. ఎంపీడీవో మీద అటాక్ వ్యవహారంపై సీరియస్ అయినా పవన్.. ఏకంగా ఫీల్డ్ విజిట్‌కు వెళ్లి జగన్‌కు వార్నింగ్ ఇచ్చి వచ్చారు. రాయలసీమ మీ జాగీరు ఏం కాదు..గూండాగిరి చేస్తామంటే ఊరుకునేది లేదంటూ ఓపెన్‌గానే స్టేట్‌మెంట్ ఇచ్చారు.అవసరమైతే కడపలోనే క్యాంప్ ఆఫీస్ పెడుతానంటూ ప్రకటించారు. దీన్ని బట్టే రాయలసీమ మీద పవన్ ఎంత కాన్సంట్రేట్ చేశారో అర్థం చేసుకోవచ్చు. అమరావతిలో కూర్చొనో , మీడియా ముందు కాకుండా..డైరెక్టుగా ఫేస్ టు ఫేస్ పాలిటిక్స్ చేస్తున్నారు సేనాని. అందుకే ఇప్పుడు డైరెక్టుగా వైసీపీ కీలక నేతలు అని చెప్పుకునే లీడర్ల నియోజకవర్గాల్లో సభలతో హోరెత్తిస్తున్నారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ సొంత జిల్లాపై టీడీపీ ఫోకస్ చేయగా, ఆ పార్టీకి చెందిన మరో ముఖ్యనేత పెద్దిరెడ్డిపై జనసేన యుద్ధం ప్రకటించినట్లు కనిపిస్తోంది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమలో పెద్దిరెడ్డి హవా నడిచింది. ఆయన సొంత నియోజకవర్గంలో వైసీపీ తప్ప మరో జెండా ఎగరడం అంత ఈజీ కాదన్న టాక్ ఉంది. అలాంటి చోట జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించడం..అదే వేదిక మీద పెద్దిరెడ్డి టార్గెట్‌గా నాగబాబు చేసిన కామెంట్స్ మరింత కాక రేపుతున్నాయి.పెద్దిరెడ్డే కాదు ఏ పిచ్చి రెడ్డి వచ్చినా భయపడం..అంటూ స్ట్రాంగ్ వాయిస్ వినిపించారు నాగబాబు. దీంతో జనసేన పెద్ద ప్లానే చేసిందన్న చర్చ జరుగుతోంది. పెద్దిరెడ్డి పేరు ప్రస్తావిస్తూ డైరెక్టుగా వార్నింగ్ ఇచ్చారంటే..జనసేన జగన్ టార్గెట్‌గానే పావులు కదుపుతుందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రాయలసీమలో జనసేన వ్యూహాలు ఫలిస్తాయా.? పెద్దిరెడ్డి, జగన్ లాంటి నేతలను కూడా ఓడించగలుగుతారా అనేది వేచి చూడాలి మరి.

# టచ్ చేసి చూడు... కూటమికి వైసీపీ సవాల్

తిరుపతి, ఫిబ్రవరి 4,ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీసీ నాయకుల్లో రోజు రోజుకు ధీమా పెరుగుతుందంట. తమ మీద అరోపణలు చేస్తున్న కూటమి నేతలకు కనీసం కేసులు పెట్టే ధైర్యం లేదని, అనేక అంశాలకు సంబంధించి కొనసాగుతున్న దర్యాప్తులు నత్తనడకన సాగుతుండటంతో.. తమను టచ్ చేసే ధైర్యం కూడా వారికి లేదని అంటున్నారంట. వైసీపీ వారిపై టీటీడీ అక్రమాలు, మైనింగ్ దందాలు, ఫైల్స్ దగ్ధం, భూ అక్రమణలతో పాటు అనేక అక్రమాలకు సంబంధించి ప్రభుత్వం ఆరంభంలో చూపించిన ఇంట్రస్ట్ తర్వాత చూపించడం లేదు. వాటి దర్యాప్తు పురోగతని కూడా పట్టించుకోవడం లేదు. దాంతో పదేళ్లైనా దర్యాప్తు కొన సాగుతూనే ఉంటుందని సెటైర్లు వినిపిస్తున్నాయి. ఆ ధీమాతోనే అరు నెలలుగా కేసుల భయంతో సైలెంట్ గా ఉన్న వారు ఎదురు దాడి ప్రారంభించారంటున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు నాయుడు తిరుమలలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ టీటీడీలో అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటానని ప్రకటించారు. ఆ దిశగా చర్యలు తీసుకుని..విజిలెన్స్ విచారణకు అదేశించారు. విజిలెన్స్ కూడా గత ఏడు నెలలుగా విచారణ చేస్తుంది. అయితే ఆ విచారణలో ఏం జరుగుతుందో ఎవరికీ అంతుపట్టడం లేదు. విచారణ నివేదిక ఎప్పుడు వస్తుందో ?దోషులు ఎవరో తేల్చడం లేదు. ఇంజనీరింగ్ విభాగంలో అక్రమాలు, శ్రీవాణి నిధులు పక్కదారి, లడ్డూ నాణ్యత లోపాలు, గదుల అక్రమాలు, ప్రమోషన్లలో దందా, కొనుగోళ్లలో అక్రమాలు ఇలా అనేక విషయాలపై విచారణ సాగుతూ నే ఉంది. అయితే ఇప్పటి వరకు గతంలో టీటీడీ ఉన్నతాధికారులుగా పనిచేసిన వారితో పాటు అప్పటి పాలక మండలిని ప్రశ్నించడం అటుంచి.. కనీసం నోటీసు కూడా ఇవ్వని పరిస్థితి.తర్వాత కొన్ని రోజులకే టీటీడీకి ప్రసాదం తయారీ కోసం సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందనే వాస్తావాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా బయటపెట్టారు. దానిపై విచారణకు ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడం. తర్వాత సుప్రీం కోర్టు ఏంటర్ అయి సీబీఐతో కలిసి జాయింట్ సిట్ ఏర్పాటు చకచకా జరిగిపోయాయి. వారం రోజుల పాటు సిట్ హాడావుడి కనిపించింది. ఆ విచారణనివేదిక ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి.ప్రస్తుతం సిట్ దర్యాప్తు కొనసాగుతుందని అంటున్నారు. ఎప్పుడు పూర్తవుతుందో? దోషులెవ్వరో? కొనుగోలుకు సిఫార్సు చేసిన వారు ఎవరు? పాలక మండలి పాత్ర ఎంత? అప్పటి టీటీడీ చైర్మన్ ప్రమేయం? వీటిన్నటిపై సిట్ ఏం నిజం నిగ్గ తేల్చిందో తెలియదు. మొత్తం మీద కల్తీ నెయ్యిపై దర్యాప్తు పూర్తయ్యే లోగా పుణ్యకాలం కాస్తా గడిచిపోతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో కీలక ఫైల్స్ దగ్ధం అయిన తర్వాత కుట్ర కోణం బయటపడింది. డీజీపీతో పాటు సిఐడి చీఫ్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ సిసోడియా మదనపల్లి వచ్చారు. కేసులో కుట్ర కోణం ఉందని నిర్ధారించారు. కర్నూలు డిఐజి వచ్చి కేసు దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. అప్పుడు సిసోడియా ఇచ్చిన పిలుపునకు బాధితులంతా బయటకు వచ్చారు. వేలాది మంది తమ భూములను పెద్దిరెడ్డి అండ్ టీమ్ ఎలా కబ్జా చేసిందో బయటపెట్టారు. ఆన్నతాధికారులు అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు.అనేక మంది తమ పూర్వీకులనుంచి వచ్చిన అస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అయ్యాయో మొర పెట్టుకున్నారు. వేలాది ఎకరాలు కబ్జాకు గురి అయినట్లు వెల్లడై యావత్తు రాష్ట్రం ఆశ్చర్యపోయింది. ఆ క్రమంలో పెద్దిరెడ్డి అనుచరులు మాధవ రెడ్డి, తుకారం లాంటి వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నవాజ్ భాషా, మదనపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి లాంటి వారిపై కేసులు నమోదు అయ్యాయి. తర్వాత కేసు సిఐడికి బదిలీ అయ్యింది. సిఐడి సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అయిన గౌతమ్ తేజాను అరెస్ట్ చేసింది. తర్వాత అరెస్టులు లేవు, కేసు విచారణ ఎంత వరకు వచ్చిందో తెలియదు. కబ్జాలకు పాల్పడిన వారు మాత్ర ఆ స్థలాలు, భూములను ఏంజాయ్ చేస్తున్నారు. దానికి తోడు బాధితులు బయటకు వచ్చి చెప్పినందుకు వారిపై వేసీపీ కేడర్ కేసులు పెడుతోందంట.వాటితో పాటు తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా నకిలీ ఏపిక్ కార్డుల కేసు.. చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో అక్రమాలు, తుమ్మలగుంట చెరువు అక్రమించి ఏకంగా స్టేడియం నిర్మాణం, తిరుపతి నగర పాలక సంస్థ ఇష్యూ చేసిన టిడిఆర్ బాండ్స్ ఇష్యూ ,ఎన్నికల సందర్భంగా రేణిగుంట సమీపంలో గొడౌన్ లో సీజ్ చేయబడ్డ ఎన్నికల సామాగ్రి కేసు, చంద్రబాబుపై అంగల్ల వద్ద దాడి కేసు, కుప్పం రెస్కోలో అక్రమ నియామకాలు, చెరువు ఆక్రమణలు ఇలా చెప్పుకుంటే పోతే వైసీపీ శ్రేణులపై పలు కేసులు నమోదయ్యాయి. వాటికి సంబంధించి ఇప్పటి వరకు జిల్లాలో చెప్పుకో దగ్గ అరెస్టు లు కాదు కదా.. కనీసం కీలక ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై కనీసం కేసులు కూడా పెట్టలేదని కూటమి క్యాడర్ మండి పడుతోంది.అయితే తాజా అటవీ భూములను మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆక్రమణల పర్వం వెలుగులోకి రావడంతో దీనిని సీరియస్ గా తీసుకున్నామని చెప్పడానికి సీఎం, డిప్యూటీ సీఎం విచారణకు అదేశించారు, కలెక్టర్, ఎస్పీలను కూడా విచారణ కమిటీలో సభ్యులుగా చేర్చారు. అయితే దీనిపై పెద్దిరెడ్డి మాత్రం చాల వ్యంగంగా మాట్లాడారు. మీరు ఏం చేయలేరు..అరంభంలో చూపించే హడావుడి విచారణలో ఉండదు కదా అన్నట్లు అయన వ్యంగాస్త్రాలు విసిరారు. దాంతో పాటు సీఎం, డిప్యూటీ సీఎంలను తీవ్ర స్థాయిలో టార్గెట్ చేసారు. మొత్తం మీద ఆయన ప్రభుత్వం ఏమీ చేయలేదన్నట్లు మాట్లాడటం చర్చనీయాంశంగా మారింది.అనేక అరోపణలకు కళ్ళేదుటే సాక్ష్యాలు కనిపిస్తున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుపోలేక పోతుంది? అధికారులు వీరికి సహాకరించడం లేదా? మరెందుకు కేసుల విచారణలన్నీ నత్త నడకన నడుస్తున్నాయి? గత ప్రభుత్వం సీఐడీని చాలా సమర్ధంగా పార్టీ కోసం వాడుకుంది. కొన్ని సామాజిక వర్గాల వారికి కనీసం సీఐడీలో పోస్టింగ్ ఇవ్వలేదు. అయితే తాజాగా ఏపీ డిజిపి చేసిన బదిలీలలో వైసీపీని భుజాన మోసిన కీలక అధికారులకు సిఐడిలో పోస్టింగ్ ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. సిఐడి తో పాటు వివిధ విభాగాలలో పనిచేస్తున్న కీలక అధికారులు ముందుగానే తమ మాజీ బాస్ లకు సమాచారం అందచేస్తున్నారంట. అదే విషయాన్ని వైసీపీ నేతలకు చేరవేస్తూ అలెర్ట్ చేస్తున్నారంట. చంద్రబాబు పోలీసు శాఖ విషయంలో కఠినంగా వ్యవహారించక పోవడంతో ఈ విధంగా విచారణలు నత్తనడకన నడుస్తున్నాయని.. దాంతో ప్రత్యర్థులు మీరేం చేయలేరని ఎదురు దాడి చేస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. వైసీపీ హయాంలో చిత్తూరు జిల్లాలో అనేక దందాలు నడిచినప్పటికి చర్యలు తీసుకోలేని స్థితిలో ప్రభుత్వం ఉండటం కూటమి శ్రేణులకు మింగుడు పడటంలేదంట.

# ఎన్నికలకు వ్యూహకర్తలు అనివార్యమేనా

ఎన్నికలు జరుగుతున్నాయంటే వ్యూహకర్తల అవసరం ప్రతి పార్టీకి ఉంటుంది. రాజకీయాల్లో డక్కామొక్కీలు తిన్న పార్టీ అధినేతలు, అనుభవం, వ్యూహాలలో పేరున్న వారు కూడా ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడుతున్నారు. అంటే వీరి ప్లానింగ్ సక్రమంగా లేకనా? జనం నాడి గతంలో మాదిరిగా పట్టుకోలేకపోతున్నారా? జనరేషన్ గ్యాప్ తో ఈ సమస్య వచ్చిందా? అన్న ప్రశ్నలు పక్కన పెడితే ఎన్నికల్లో అన్ని పార్టీలకూ స్ట్రాటజిస్టుల అవసరం మాత్రం ఉందని అంటున్నారు. అందుకోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించడానికి కూడా పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోని అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. పశ్చిమ బెంగాల్ లోమమత బెనర్జీ కూడా శాసనసభ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకుని మూడోసారి విజయం సాధించారు.గతంలో నేతలు ఒక అంచనా వేసేవారు. నియోజకవర్గాల వారీగా నేతలను ఎంపిక చేసేవారు. దానికి అనేక పద్ధతులను పాటించేవారు. సామాజికవర్గంతో పాటు ధనంతో పాటు పట్టు నేతలకు ఉందా? అని పరిశీలన చేసి టిక్కెట్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు జనం మూడ్ మారింది. ప్రజలు ఏం కోరుకుంటున్నారు? ఎవరిని తమ నేతగా భావిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి కూడా ఏ మాత్రం పనిచేయడం లేదని గతకొన్ని ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. జనం మూడ్ ను బట్టి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. అది ఒక్కరి వల్ల కాదు. అందుకు టీం అవసరం. సర్వేలు అంతే ముఖ్యం. జనాభిప్రాయానికి అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేస్తే అధికారానికి దగ్గరవుతామన్న నమ్మకం ఇటీవల పార్టీ నేతల్లో పెరిగిపోయింది. అందుకే ఎన్నికల వ్యూహకర్తలకు డిమాండ్ పెరిగిపోయింది. ప్రశాంత్ కిషోర్ అందుకున్న వరస విజయాల తర్వాత ఈ ట్రెండ్ మరింత ఎక్కువయింది. తెలుగు రాష్ట్రాల ఎన్నికలను కూడా పరిశీలిస్తే ఇది మరింత అర్థమవుతుంది.2024 ఎన్నికల్లో రాబిన్ శర్మ తెలుగుదేశం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. ఇక ప్రశాంత్ కిషోర్ టీం నుంచి వచ్చిన రుషిరాజ్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించి వైసీపీ వ్యూహకర్తగా నిలిచారు. రాబిన్ శర్మ షో టైమ్, రుషిరాజ్ ఐప్యాక్ టీంలతో తాముచేయాల్సిందంతా చేశారు.అభ్యర్థులఎంపిక నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థిపార్టీలపై విమర్శలు, సొంత పార్టీ మ్యానిఫేస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి పనులు చేశారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో రాబిన్ శర్మ ఏక్ నాథ్ షిండే కోసం, నరేష్ అరోరా అజిత్ పవార్ కోసం పనిచేశారు. రెండుపార్టీలను విజయం వైపు నడిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సునీల్ కనుగోలు పనిచేశారు. కానీ ఫలితం కనిపించ లేదు. తెలంగాణ, కర్ణాటక ఎన్నికల్లో సక్సెస్ అయిన సునీల్ కనుగోలు మహారాష్ట్ర ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి అధికారాన్ని సాధించిపెట్టలేకపోయారు. అంతెందుకు ఎంతమందినో ముఖ్యమంత్రులను చేసి, దేశంలోనే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిషోర్ మొన్నటి ఉప ఎన్నికల్లో బీహార్ లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించుకోలేకపోయారు.నరేష్ అరోరా టీం గత ఎన్నికల్లో నెల్లూరు వైసీపీఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి పనిచేసినా అనుకూల ఫలితం రాలేదు. అంటే ఒక విషయం మాత్రం అర్థమవుతుంది. కేవలం వ్యూహకర్తలతోనే గెలవాలనుకుంటే కుదరదని కూడా ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. అలాగే వ్యూహకర్త లేకుండా ఎన్నికలకు వెళ్లడం కూడా కష్టమే.గతంలో ఎవరూ ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకో లేదు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండుసార్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చినప్పుడు ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకోలేదు. అలాగే చంద్రబాబు నోటి నుంచి కూడా 2009 ఎన్నికల వరకూ ఎన్నికల వ్యూహకర్త అనే మాట వినిపించేది కాదు. కానీ వైఎస్ జగన్ వైసీపీ పెట్టిన తర్వాత, లోకేష్ టీడీపీలో క్రియాశీలం అయిన తర్వాత మాత్రమే స్ట్రాటజిస్ట్ ల ప్రభావం పెరిగిపోయింది. వారి మాటకు విలువ ఎక్కువయింది. టిక్కెట్ల దగ్గర నుంచి అన్ని వారు చెప్పినట్లే నడుచుకుంటున్నారు. కానీ వ్యూహకర్తల వల్ల కూడా ఎక్కువ సార్లు గెలిచింది లేదు. మొత్తం మీద ఏపీలో వ్యూహకర్తల కల్చర్ మొదలయిన నాటి నుంచి వారి చేతుల్లోకే పార్టీ అధినేతలు వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. మరో వైపు బిహార్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన ‘ఎన్నికల వ్యూహకర్త’ ప్రశాంత్ కిషోర్ కు చెందిన పార్టీ ‘జన్ సురాజ్’ అన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. నాలుగు స్థానాల్లో పోటీ చేస్తే, మూడింటిలో డిపాజిట్లు కోల్పోయింది. ఈ ఓటమిపై ప్రశాంత్ కిషోర్ స్పందించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్దిసేపటికి పాట్నాలో విలేకరులతో మాట్లాడిన ప్రశాంత్ కిశోర్ .. తమ పార్టీ పోటీ చేసిన నాలుగు స్థానాల్లో పోలైన మొత్తం ఓట్లలో 10 శాతం ఓట్లను గెలుచుకున్నామని తెలిపారు. అయితే వీటిలో మూడు స్థానాల్లో రాష్ట్రీయ జనతాదళ్ ఓటమి చెందడంలో తమ పార్టీ పాత్ర ఉందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. “ఆర్జేడీ 30 ఏళ్ల పార్టీ. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి కుమారుడు మూడో స్థానంలో నిలిచాడు. అందుకు జన్ సూరజ్ ను తప్పుపట్టవచ్చా? బెలాగంజ్ లో ముస్లిం ఓట్లన్నీ జనతాదళ్ యునైటెడ్ అభ్యర్థికే పడ్డాయి. ఇమామ్ గంజ్ లో జన్ సురాజ్ ఎన్డీయే ఓట్లను చీల్చింది. లేదంటే కేంద్ర మంత్రి జితన్ మాంఝీకి చెందిన హిందుస్తానీ అవామ్ మోర్చా విజయావకాశాలు ఎక్కువగా ఉండేవి” అని ప్రశాంత్ కిశోర్ వివరించాడు. రిజర్వ్ స్థానం అయిన ఇమామ్ గంజ్ లో జితన్ మాంఝీ కోడలు దీప ఆర్జేడీ అభ్యర్థిని 6 వేల కంటే తక్కువ ఓట్ల తేడాతో ఓడించారు. జన్ సురజ్ అభ్యర్థి జితేంద్ర పాశ్వాన్ 37 వేల పైచిలుకు ఓట్లు సాధించి మూడో స్థానంలో నిలిచారు.నాలుగు సీట్లలో మూడింటిలో జన్ సూరాజ్ అభ్యర్థులు మొత్తం ఓట్లలో ఆరో వంతు కంటే తక్కువ ఓట్లు సాధించి డిపాజిట్లు కోల్పోయారు. ఈ విషయంపై ప్రశాంత్ కిశోర్ స్పందిస్తూ.. “అది ఆందోళన కలిగించే విషయం కాదు. ఇంతకాలం బీహార్ ను పరిపాలించినప్పటికీ, రాష్ట్ర వెనుకబాటుతనాన్ని అంతం చేయడంలో ఎన్డీయే విఫలం కావడం ఆందోళన కలిగించే విషయం” అన్నారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ ఒంటరిగా పోటీ చేస్తుందని, మొత్తం 243 స్థానాల్లో పోటీ చేస్తుందని చెప్పారు.

# సంక్రాంతికి వస్తామన్నారు... ఉగాదికైనా...
# అధినేతల మౌనం వెనుక వ్యూహం...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 4, ఆ ఇద్దరూ పార్టీల అధ్యక్షులు. అంతేకాదు మాజీ సీఎంలు కూడ. తమ పార్టీలకు పునర్వైభవం తీసుకురావాలన్న ఆకాంక్ష ఇద్దరిదీ. మొన్నటి వరకు ఇద్దరూ మా అడుగులు.. ఇక ముందుకు వేస్తున్నాం అంటూ ప్రచారం సాగించారు. క్యాడర్ కూడ అయితే ఓకే అనే రేంజ్ లో రెడీ అయ్యారు. చివరకు ఆ చల్లని కాలం ముగిసింది. వారేమో క్యాడర్ లోకి రాలేదు. అసలు తమ పార్టీ అధినాయకుల మనసులో ఏముందో తెలుసుకొనే ప్రయత్నాల్లో ఆ రెండు పార్టీల నాయకులు తలమునకలు అవుతున్నారట. ఇంతకు ఆ ఇద్దరు నేతలెవరంటే.. మాజీ సీఎంలు కేసీఆర్, జగన్.అధికారంలో ఉన్నన్ని రోజులు భాయ్.. భాయ్ మాదిరిగానే ఉన్నారు. ఏపీలో ఎన్నికలు జరిగిన సమయంలో అయితే రానున్నది జగన్ రాజ్యమేనంటూ మాజీ సీఎం కేసీఆర్ జోస్యం కూడ చెప్పారు. అయితే ఫలితం తారుమారైంది. తెలంగాణ లో కేసీఆర్ మాజీ అయ్యారు.. ఏపీలో జగన్ కూడ మాజీ అయ్యారు. ఇద్దరికీ ఎన్నికలు కోలుకోలేని దెబ్బతీశాయని ఎన్నికల ఫలితాలను బట్టి చెప్పవచ్చు. తెలంగాణలో అయితే ఎంపీ ఎన్నికల్లో ఏమాత్రం హవా చూపించలేదు బీ ఆర్ఎస్. ఇలా వీరిద్దరూ పార్టీకి పునర్వైభవం తెచ్చేందుకు సమాయత్తమయ్యారు.సంక్రాంతి ముందు వరకు ఇద్దరిదీ ఒకటే మాట.. ఒకటే బాటలా టాక్ నడిచింది. జనవరి నెలాఖరున జనంలోకి వస్తున్నామని ఇద్దరూ ప్రకటించారు. తెలంగాణలో కేసిఆర్, ఏపీలో జగన్ ఒకేసారి జనంలోకి వస్తారని ఆయా పార్టీల క్యాడర్ కూడ భావించారు. కానీ చివరకు డ్యామిట్ కథ అడ్డం తిరిగిందనే తరహాలో.. ఇద్దరూ బయటకు రాలేదు. అంతలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రెండు రాష్ట్రాలలో కోడ్ అమల్లోకి వచ్చింది.ఇప్పటికే జనంలోకి వచ్చి పర్యటన సాగించి ఉంటే దాని ఫలితం వేరేలా ఉండేదని, ఇప్పుడు వచ్చినా ఎన్నికల హంగామా కిందికే పోతుందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ఏపీలో వైసీపీ పరిస్థితి అయితే పెద్ద క్యాడర్ నాయకులు గుడ్ బై చెప్పడంతో క్యాడర్ చిన్నబుచ్చుకున్నారట. ఏకంగా విజయసాయి రెడ్డి రాజీనామా చేయడంతో పార్టీలో కాస్త సైలెంట్ వార్ జరుగుతుందా అనే ప్రశ్నలను క్యాడర్ లేవనెత్తుతున్నట్లు సమాచారం. అలాగే తెలంగాణలో కేసిఆర్ అయితే ఇటీవల సమావేశం నిర్వహించి వస్తున్నా అంటూ మరోమారు తన వాణి వినిపించారు.అదే తీరులో విదేశీ పర్యటన ముగించుకున్న జగన్ కూడ కేసీఆర్ రూట్ లోనే వస్తున్నా అంటూ ప్రకటిస్తారన్న ప్రచారం సాగుతోంది. అసలే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీల ప్రభావం కనుమరుగైతే, ప్రజల్లో పార్టీల స్థితిగతులపై ఎన్నో సందేహాలు వ్యక్తమయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే క్యాడర్ చేజారి పోతున్న వేళ, వీరు వేసే ప్లాన్స్ ఎవరికీ అంతుబట్టడం లేదట. మరి ఈ ఇద్దరు మాజీ సీఎంలు తమ పార్టీ క్యాడర్ కి భరోసా కల్పించేందుకు, కాపాడుకొనేందుకు ఏ రూట్ లో వెళ్తారన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

# రూపాయికి ఏమైంది....

ముంబై, ఫిబ్రవరి 4, (న్యూస్ పల్స్) అమెరికన్ డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి చారిత్రాత్మక క్షీణతను చవి చూసింది, మొదటిసారిగా రూ. 87 స్థాయికి పైగా పతనమైంది. కరెన్సీ మార్కెట్ ప్రారంభంలో, డాలర్‌తో రూపాయి 42 పైసల పతనంతో 87.06 వద్ద ప్రారంభమైంది. ట్రేడింగ్ ప్రారంభమైన 10 నిమిషాల్లోనే ఆ నష్టం 55 పైసలకు చేరింది. ఈ భారీ పతనం కారణంగా, యూఎస్ డాలర్‌తో భారత రూపాయి మారకం విలువ రూ. 87.16 కు పడిపోయింది. రూపాయి పతనానికి కారణం డాలర్ ఇండెక్స్ బలపడడం. ఇది, డాలర్‌తో ట్రేడ్ చేసే కరెన్సీలపై ప్రభావం చూపించింది. అమెరికా విధించిన సుంకాలు డాలర్ ఆకర్షణను పెంచాయి, ఫలితంగా దీనికి వ్యతిరేకంగా పని చేసే అన్ని కరెన్సీలలో క్షీణత కనిపించింది. ముఖ్యంగా, వర్ధమాన దేశాలకు అమెరికా నుంచి వస్తున్న సంకేతాలు, భారత కరెన్సీ రూపాయిని బలహీనపరిచేలా పని చేస్తున్నాయి. కరెన్సీ మార్కెట్ ప్రారంభ ట్రేడింగ్‌లో కనిపించిన బలహీనత జూ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువను 87.16 కనిష్ట స్థాయి వద్దకు పడిదోసింది. ఈ పతనం ఇంకా కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. రూపాయి పతనం వల్ల భారతీయ ఎగుమతి కంపెనీలు, ముఖ్యంగా ఐటీ కంపెనీలపై సానుకూల ప్రభావం పడుతోంది, విప్రో షేర్లు లాభపడుతున్నట్లు కనిపిస్తోంది. ఐటీ కంపెనీలకు డాలర్లలో ఆదాయం వస్తుంది కాబట్టి, డాలర్ బలం ప్రభావంతో మన దేశంలోని ఐటీ కంపెనీల ఆదాయం రూపాయలలో చూస్తే పెరుగుతుంది.భారతీయ స్టాక్ మార్కెట్ ఈ రోజు బ్యాడ్ స్టార్టింగ్ చూసింది. ప్రధాన సూచీలు ఙుఇ సెన్సెక్స్ డ ఔుఇ నిఫ్టీ భారీ క్షీణతతో ప్రారంభమయ్యాయి. బీఎస్ఇ సెన్సెక్స్ 442.02 పాయింట్లు లేదా 0.57 శాతం పతనంతో 77,063 వద్ద ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 162.80 పాయింట్లు లేదా 0.69 శాతం క్షీణతతో 23,319 స్థాయి వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. తొలి సెషన్‌లో ఈ నష్టాలు మరింత పెరిగాయి. ఉదయం 10.37 గంటల సమయానికి బీఎస్ఇ సెన్సెక్స్ 561.40 పాయింట్లు లేదా 0.72 శాతం జారిపోయి 76,944.56 వద్ద ఉంది.ప్రారంభమైంది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 209.20 పాయింట్లు లేదా 0.89 శాతం క్షీణించి 23,272.95 వద్ద ట్రేడయింది.

# మండుతున్న వంట నూనెలు...



విజయవాడ, ఫిబ్రవరి 4,వంట నూనెల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యలు మున్నాళ్ల ముచ్చటగా మారాయి. ఇప్పటికే మిల్లింగ్ ధరలకే సన్న బియ్యం విక్రయాలు మాయం కాగా తాజాగా వంట నూనెల ధరల నియంత్రణను కూడా ఎత్తేశారు. వంట నూనెల ప్యాకింగ్ యూనిట్లు, హోల్‌సేల్ వ్యాపారులను ఒప్పించి తగ్గింపు ధరలకు చేపట్టిన విక్రయాలు ఎక్కడా కనిపించడం లేదు. ధరల తగ్గింపులో వ్యాపారుల మాయాజాలం వెలుగులోకి వచ్చింది.రిఫైండ్ ఆయిల్, పామాయిల్ ధరలపై గరిష్ట ధరల్ని నిర్ణయించి వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన ధరలతో వంట నూనెలు విక్రయించాలని వ్యాపారులను మంత్రి నాదెండ్ల అప్పట్లో ఆదేశించారు.శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల అప్పట్లో చెప్పారు. ఏపీలో ఇప్పుడు ఎక్కడా ఆ ధరలతో విక్రయాలు జరగడం లేదు. రిఫైండ్ ఆయిల్ ధర రూ.150-160 మధ్యలో విక్రయిస్తున్నారు.శ్రీకాకుళంలో ఉన్న ధరలనే చిత్తూరులో కూడా ఉండాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల అప్పట్లో వ్యాపారులకు ఆదేశించారు. వంటనూనెల అమ్మకంలో వ్యత్యాసం లేకుండా ఒకే ధరకు అమ్మకం జరపాలని సివిల్ సప్లైస్ శాఖ ఆదేశించింది. వంట నూనెల సప్లయర్స్, డిస్ట్రిబ్యూటర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వర్తకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను గరిష్టంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని నిర్ణయించారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డుపై నెలకు సరిపడా వంట నూనెను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని నిర్ణయించారు. దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేసుకన్నారు.రాష్ట్రంలోని కోటి 49లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు సదుపాయం ఉండటంతో వారికి సబ్సిడీ ధరలపై వంట నూనె అందుతుందని చెప్పారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు సబ్సిడీ ధరలతో నూనెలు విక్రయించాలని మాల్స్‌ను ఆదేశించారు. వంట నూనెల ధరల నియంత్రణ, కృత్రిమ కొరత, నిల్వలను దాచి పెట్టడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ప్రభుత్వ ప్రకటనలు, చర్యలు కంటి తుడుపు చర్యలుగా మిగిలిపోయాయి.వంట నూనెల ధరల తగ్గింపులో కిటుకును హోల్ సేల్ వ్యాపారులు బయటపెట్టేశారు. ప్రభుత్వం బలవంతం చేయడంతో కొన్నాళ్ల పాటు తగ్గింపు ధరలతో విక్రయాలు జరిపారు. అదే సమయంలో ఆ నష్టం తమపై పడకుండా ఆయిల్ కంపెనీలు, డిస్ట్రిబ్యూటర్లు జాగ్రత్త పడ్డారు. సాధారణంగా కిలో వంట నూనెను లీటర్లలో కొనుగోలు చేస్తే లీటర్లకు దాదాపు 910 గ్రాముల నూనె ప్యాక్ చేయాల్సి ఉంటుంది.ధరల ప్యాకింగ్‌లో దాని బరువు 860గ్రాములకు తగ్గించేశారు. వంట నూనెల్ని లీటర్ ప్యాకెట్‌లో పామాయిల్‌ను 860-870 గ్రాములకు పరిమితం చేసి విక్రయించారు. ఇలా కొంత కాలం విక్రయించిన తర్వాత అంతా మర్చిపోయారనుకుని మళ్లీ పాత ధరలతో వంట నూనెల విక్రయాలు ప్రారంభించారు. సివిల్ సప్లైస్ హడావుడి తగ్గిపోవడంతో మళ్లీ మార్కెట్‌లో ధరలు పెరుగుతున్నాయని విజయవాడకు చెందిన హోల్ సేల్ వ్యాపారులు చెబుతున్నారు.

# కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్



న్యూయార్క్, ఫిబ్రవరి 4,(న్యూస్ పల్స్) ట్రంప్ కెనడా, మెక్సికో, చైనా దేశాలపై అదనపు సుంకాల కొరడాను ఝుళిపిస్తున్నారు. అధికారంలోకి వస్తే అక్రమ వలసలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా అడ్డుకుంటానని చెప్పినట్టుగానే.. ట్రంప్ ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కెనడా, మెక్సికో దేశాల నుంచి చేసుకుంటున్న దిగుమతులపై 25% సుంకం విధిస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు.. ఓ మత్తు పదార్థం తయారీకి అవసరమైన ముడి పదార్థాన్ని చైనా సరఫరా చేస్తోందని ఆరోపిస్తూ.. ఆ దిగుమతులపై 10 శాతం మేర అదనపు సుంకం విధిస్తూ ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. కెనడా నుంచి దిగుమతి చేసుకునే చమురు, సహజవాయువు వంటి ఇంధన వనరులపై మాత్రం 10 శాతం సుంకం విధిస్తున్నట్టు ట్రంప్ నిర్ణయం తీసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.ఈ సుంకాలు విధించడానికి అనువుగా అమెరికాలో ఆర్థిక అత్యయిక పరిస్థితి ని ట్రంప్ ప్రకటించడం విశేషం. నిషేధిత మాదకద్రవ్యాలు అమెరికాలోకి రావడం.. వాటిని ప్రజలు వినియోగించడం వల్ల ఆరోగ్య సంక్షోభం ఏర్పడుతోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కృత్రిమ మత్తు పదార్థాలను అక్రమంగా తరలిస్తున్న నేరగాళ్లకు, వాటి ముఠాలను చైనా అడుకోవడం లేదని ట్రంప్ మండిపడుతున్నారు. అందువల్లే ఆయన వైట్ హౌస్ ద్వారా ఒక ప్రకటన విడుదల చేయించారు. ఇక మెక్సికోలో మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాలకు ప్రభుత్వంతో సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ఆరోపించడం విశేషం. మాదకద్రవ్యాల తయారీ, ముఠాలకు మెక్సికో ప్రభుత్వం సహకరిస్తుందని ట్రంప్ మండిపడుతున్నారు. అవన్నీ కూడా అమెరికాకు చేరుతున్నాయని.. మాదకద్రవ్యాలను అధికంగా తీసుకోవడం వల్ల అమెరికన్లు చనిపోతున్నారని ట్రంప్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని ట్రంప్ తన వైట్ హౌస్ ద్వారా ప్రకటించారు.మరోవైపు తనపై విధించిన సుంకాలపై మెక్సికో, చైనా కూడా ఘాటుగానే స్పందించాయి. అమెరికాపై ప్రతికార చర్యలు ఉంటాయని ప్రకటించాయి. తాము అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 25 శాతం సుంకాన్ని చూపిస్తామని కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రకటించారు.. 30 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై వెంటనే.. మరో 125 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై 21 రోజుల తర్వాత సుంకాలు విధిస్తామని వెల్లడించారు.. ఈ లోగానే కెనడా కంపెనీలు ఉత్పత్తుల తయారీకి ప్రత్యామ్నాయాలను చూసుకోవాలని అన్నారు. ఇక మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా తమ దేశ ఆర్థిక ప్రయోజనాల దృష్ట్యా ఇతర మార్గాలు కూడా వెతుక్కోవాలని.. ప్లాన్ బి అమలు చేయాలని అధికారులకు సూచించారు.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ఆరోపణలపై ఆమె మండిపడ్డారు. ప్రభుత్వానికి.. మాదకద్రవ్యాలను రవాణా చేసే ముఠాలతో ఎటువంటి సంబంధం లేదని ఆమె పేర్కొన్నారు.. ఇక అమెరికా తమపై విధించిన పది శాతం ఆదనపు సుంకాలను ప్రపంచ ఆరోగ్య సంస్థలో సవాల్ చేస్తామని చైనా హెచ్చరించింది. ట్రంప్ తీసుకొని నిర్ణయం డబ్ల్యూటీవో నిబంధనలను వ్యతిరేకించడమేనని మండిపడింది..

# ప్రభాకర్ ఎలా దొరికాడంటే...

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 4, తెలుగు రాష్ట్రాల్లో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్‌కు కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు జైలుకు తరలించారు. ఈ కేసు విచారణలో పోలీసులకు విస్తుపోయే అంశాలు తెలిశాయి. ప్రభాకర్ ఛాతీపై ఉన్న టాటూ ఆధారంగా కీలక విషయాలు ఛేదించారు. ఇంజినీరింగ్ కాలేజీలే టార్గెట్‌గా ప్రభాకర్ చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. సుమారు రూ.రెండున్నర కోట్ల వరకూ కాజేయగా.. రూ.3 కోట్లు చోరీ చేసేందుకు టార్గెట్ పెట్టుకున్నట్లు చెప్పారు. 9 పేర్లు మార్చుకుని కొట్టేసిన డబ్బుతో విలాసవంతమైన జీవితం గడుపుతున్న ప్రభాకర్.. దాదాపు 100 మంది అమ్మాయిలను ట్రాప్ చేసేందుకు ప్రయత్నించినట్లు గుర్తించారు. చోరీల విషయంలో ఎవరైనా తనకు అడ్డొస్తే కాల్పులు జరిపేందుకు హైదరాబాద్ శివారులో షూటింగ్ ప్రాక్టీస్ చేసినట్లు విచారణలో తేలింది. తన టార్గెట్స్ అన్నింటినీ సినిమా లెవల్లో బోర్డుపై స్క్రిప్ట్ రాసుకుని మరీ ప్లాన్ అమలు చేసినట్లు పోలీసులు తేల్చారు.చిత్తూరు జిల్లా ఇరికిపెంటకు చెందిన ప్రభాకర్ 8వ తరగతిలోనే చదువు ఆపేసి దొంగతనాలు మొదలుపెట్టాడు. తొలుత రూ.3 వేల దొంగతనంతో మొదలైన అతని క్రైమ్ హిస్టరీ నేడు రూ.కోట్లకు పడగలెత్తింది. విలాసవంతమైన గేటెడ్ కమ్యూనిటీల్లో ఉండటం, అమ్మాయిలతో డేటింగ్, స్నేహితుల పేర్లతో రిజిస్టర్ చేయించి హై-ఎండ్ కార్లను వాడినట్లు విచారణలో తేలింది. నార్సింగిలోని అతని ఫ్లాట్‌లో రూ.50,000 విలువైన మద్యం, జిమ్ సెటప్, ఖరీదైన గాడ్జెట్లను పోలీసులు గుర్తించారు. 2022 మార్చిలో విశాఖ జైలు నుంచి పరారైన అతనిపై ఏపీ, తెలంగాణ సహా తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో మొత్తం 80కి పైగా కేసులున్నాయి. కేవలం 11 చోరీల్లోనే రూ.2.5 కోట్లు కొట్టేశాడు. మూడేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్న నిందితుడు ప్రభాకర్‌ను 2 రోజుల క్రితం ప్రిజం పబ్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 4 తుపాకీలు, 450 బులెట్లు స్వాధీనం చేసుకున్నారు.హైదరాబాద్‌లోని మొయినాబాద్, నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోరీలకి సంబంధించి విచారణ చేపట్టిన అధికారులు.. ఘటనాస్థలిలో లభించిన వేలిముద్రలు, సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. ఈ కేసులో అనుమానితుడు 2023 నుంచి పరారీలో ఉన్న ఓ కరడుగట్టిన నేరస్థుడు బత్తుల ప్రభాకర్‌గా నిర్ధారించి అతని కదలికలపై నిఘా ఉంచారు. ప్రభాకర్ గచ్చిబౌలిలోని ప్రిజం పబ్‌కు వస్తాడని తెలుసుకుని ఐటీ కారిడార్‌లోని పబ్‌ల సిబ్బంది, బౌన్సర్లకు నిందితుడి ఫొటోలిచ్చి ఆచూకీ తెలిస్తే సమాచారమివ్వాలని సూచించారు. నిందితుడు పబ్‌కు వచ్చాడని తెలుసుకుని అక్కడికి వెళ్లి పట్టుకునేందుకు యత్నించగా పోలీసులపైనే కాల్పులకు తెగబడ్డాడు. రెండు రౌండ్ల కాల్పులు జరపగా.. సీసీఎస్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డితో పాటు ఓ బౌన్సర్‌కు గాయాలయ్యాయి. అయినప్పటికీ పోలీసులు ప్రభాకర్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడు చోరీ చేసే ముందు రెక్కీ నిర్వహిస్తాడని.. పోలీసులకు చిక్కకుండా ఎలా తప్పించుకోవాలో యూట్యూబ్ వీడియోలు చూస్తాడని పోలీసుల విచారణలో వెల్లడైంది.

# తగ్గుతున్న అగ్రవర్ణాల జనాభా

# గిరిజనుల కంటే ముస్లింలు ఎక్కువ

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 4,** అగ్రవర్ణాలు అంటే.. తెలంగాణలో వెలమ, రెడ్లు, బ్రాహ్మణులు, క్షత్రియులు, తదితర కులాలను భావిస్తారు. తెలంగాణలో వెలమ, రెడ్డి, బ్రాహ్మణ సామాజికవర్గం వారే అగ్రవర్ణాలుగా పనిగణింపబడుతున్నారు. ఒకప్పుడు తెలంగాణలో వీరిదే పెత్తనం. దొర, పటేల్ పేర్లతో బీసీలు, దళితులతో పిలిపించుకున్నారు. భూములు వారి చేతుల్లోనే ఉండేవి. అయితే తర్వాత జరిగిన పరిణామాలు, భూపరిధి చట్టం, చదువు అందరికీ అందుబాటులోకి రావడంతో మిగతా సామాజికవర్గాలు కూడా ఎదుగుతున్నాయి. రిజర్వేషన్ల ఫలితంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అయితే దశాబ్దాలుగా కుల గణన చేపట్టకపోవడంతో రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి ఉన్న రిజర్వేషన్లే 75 ఏళ్లుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ కుల గణన చేసి వాటి ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఈ క్రమంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందే తాము అధికారంలోకి వస్తే కుల గణన చేస్తామని హామీ ఇచ్చింది. ఈమేరకు 2024లో కుల గణన చేపట్టింది. దానికి సబంధించిన నివేదికను ప్రభుత్వం ఆదివారం(ఫిబ్రవరి 2న) విడుదల చేసింది. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఈ సర్వేలో ఆసక్తికర విషయాలు వెలుగు చూశాయి.కుల గణన నివేదిక ప్రకారం రాష్ట్ర జనాభాలో బీసీలు 46.25 శాతం ఉన్నారు. అంటే 1.24 కోట్ల మంది బీసీలు ఉన్నారు. ఆ తర్వాత అగ్రవర్ణాలు అంటే ఓసీలు 18 శాతం ఉన్నారు. అయితే వీరిలో ఓసీ ముస్లింలు 2.5 శాతం ఉన్నారు. వీరిని తీసేస్తే హిందూ అగ్రవర్ణాలు 15.79 శాతం మాత్రమే. ఇదే సమయంలో ఎస్సీలు 17.43 శాతం ఉన్నారు. అంటే 61,84,319 మంది ఉన్నారు. ఎస్టీలు 37,05,929 మంది ఉన్నారు. మొత్తం జనాభాలో ఎస్టీ జనాభా శాతం 10.45 గా ఉంది.ఇక తెలంగాణలో ముస్లిం జనాభా భారీగా ఉంది. 44,57,012 మంది ఓసీలు ఉన్నారు. మొత్తం జనాభాలో 12.56 శాతంగా ఉంది. అంటే గిరిజన జనాభాకన్నా ముస్లిం జనాభా పెరిగింది. ఇక బీసీ ముస్లింలను విడిగా లెక్కించారు. వారి సంఖ్య 35,76,588 గా తేలింది. మొత్త జనాభాలో 10.08 శాతంగా ఉన్నారు. మొత్తంగా 96,9 శాతం జనాభాను సర్వే చేశామని, 3,54,77,554 మంది వ్యక్తుల వివరాలు తీసుకున్నామని ప్రభుత్వం ప్రకటించింది. లక్ష ఇళ్లకు తాళాలు వేసి ఉన్నాయని తెలిపారు. మరో 1.68 లక్షల మంది తమ వివరాలు ఇవ్వడానికి నిరాకరించారని తెలిపింది.రాష్ట్రంలో ప్రజలకు సామాజిక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందించడం వలన, బడుగు బలహీన వర్గాల జనాభా పెరిగింది. అగ్రవర్ణ కుటుంబాలు పెద్దగా పట్టు కట్టిన ప్రాంతాల కంటే, వార్షిక ఆదాయం ఎక్కువగా ఉండే, పట్టణాల వైపు వెళ్లడం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వారి జనాభా తగ్గింది. ఈ విధంగా, అగ్రవర్ణ జనాభా తగ్గడం వారి సంఖ్యలో తగ్గుదల మాత్రమే కాకుండా, సమాజంలో సామాజిక, ఆర్థిక మార్పుల సంకేతాలుగా భావించవచ్చు.

52 నుంచి 46 శాతానికి తగ్గారా..

తెలంగాణలో ఏ లెక్కన చూసినా 50-52 శాతం బీసీలు ఉన్నట్లు తెలుస్తోందని... కానీ ప్రభుత్వం 46.25 శాతంగా ఉన్నట్లు తేల్చడం బాధాకరమన్నారు. సకల జనుల సర్వేకు, ఇప్పటి సర్వేకు 21 లక్షల బీసీ జనాభా తేడా కనిపిస్తోందన్నారు. కేవలం ఓసీల జనాభా పెరిగి ఃఅ, ాఅ, ాు జనాభా తగ్గుతుందా? అని ప్రశ్నించారు.కులగణన సర్వేలో బీసీల జనాభా తగ్గడంపై బీసీ మేధావుల ఫోరం సైతం పలు ప్రశ్నలు లేవనెత్తింది. 2014 సమగ్ర సర్వేలో బీసీల జనాభా 1.85 కోట్లు అంటే 51 శాతం ఉంటే.. ఇప్పుడు 1.64 కోట్లు అంటే 46.25 శాతం మాత్రమే ఉందని ఫోరం నేతలు అన్నారు. ఃఅ, ాఅ, ాు, ముస్లింల జనాభా 25.98 లక్షలు తగ్గిందని అదే సమయంలో ఓసీల జనాభా 15.89 లక్షలు పెరిగిందన్నారు. ఇది ఎలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచిూ ప్రయోజనాలను కాపాడేందుకు ఇలా చేశారని ఆరోపిస్తున్నారు.సర్కార్ ప్రకటించిన కులగణన లెక్కలు తప్పుల తడక అని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. గత ప్రభుత్వ హయంలో చేసిన సర్వేలో 52 శాతం బీసులు ఉంటే.. ఇప్పుడు 46 శాతానికి ఎలా తగ్గారని ప్రశ్నించారు. బీసీ జనాభా తగ్గి ఓసీల జనాభా ఎలా పెరిగిందో చెప్పాలన్నారు. బీసీ సామాజిక వర్గ ప్రజల పొట్ట కొట్టడానికే తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని మండిపడ్డారు. ఇచిూ రిజర్వేషన్లు కాపాడేందుకు బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. ఈ లెక్కలను మళ్లీ రివ్యూ చేయాలని ఆయన ప్రభుత్వా?న్ని డిమాండ్ చేశారు.

# సంజయ్ వైపే మొగ్గు...



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 4, తెలంగాణలో బీజేపీకి పూర్తి సారథి ఎంపికకు కసరత్తు జరుగుతోంది. 2023 ఎన్నికలకు ముందు బీజేపీ బండి సంజయ్ పదవీకాలం పూర్తి కావడంతో ఆయనను తప్పించి తాత్కాలిక అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నియమించింది. ఆయన సారథ్యంలోనే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసింది. అయితే ఆశించిన ఫలితాలు రాలేదు. 2020 నుంచి 2023 వరకు అధ్యక్షుడిగా ఉన్న సంజయ్ నేతృత్వంలో పార్టీ గణనీయంగా పుంజుకుంది. పట్టణాలకే పరిమితమైన బీజేపీని సంజయ్ తన పాదయాత్రల ద్వారా గ్రామస్థాయికి తీసుకెళ్లారు. ఉద్యమాలతో ఊపు తెచ్చారు. 2023 ఎన్నికల్లో సంజయ్ సారథ్యంలోనే బీజేపీ పోటీ చేస్తుందని అధిష్టానం మొదట ప్రకటించింది. అయితే కొంత మంది నేతల ఒత్తిడికి తలొగ్గిన అధిష్టానం పదవీ కాలం ముగిసిన మూడు నెలల తర్వాత సంజయ్‌ను తప్పించింది. ఆయన స్థానంలో కిషన్‌రెడ్డిని తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించింది. ఆ తర్వాత అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు రావడంతో అధ్యక్షుడి ఎన్నిక వాయిదా పడింది. ఇప్పుడు అన్ని ఎన్నికలు పూర్తి కావడంతో నూతన అధ్యక్షుడి నియామకంపై అధిష్టానం కసరత్తు చేస్తోంది. కొత్త కమల దళపతి ఎవరు అన్న సస్పెన్స్ పార్టీలో కొనసాగుతోంది. 2029లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా బీజేపీ ఉంది. ఆమేకు కొత్త అధ్యక్షుడి నియామకం కూడా ఉంటుందన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు నియమించే అధ్యక్షుడు 2029 ఎన్నికల వరకు ఉంటారని తాత్కాలిక అధ్యక్షుడు కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీనీ అగ్రెసివ్‌గా జనాల్లోకి తీసుకెళ్లేనాయకుడి కోసం అధిష్టానం చూస్తోంది. తమ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసే నేత కావాలని హైకమాండ్ కోరుకుంటోంది.ఇక బీజేపీ కొత్త అధ్యక్షుడిగా మరోమారు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ను ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన అయితేనే పార్టీని అగ్రెసివ్‌గా ప్రజల్లోకి తీసుకెళ్తారని, పార్టీ భావజాలాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లారని అంచనా వేస్తోంది. సంజయ్ అధ్యక్షుడు అయ్యాక పార్టీకి మంచి క్రేజ్ వచ్చింది. దీంతో తెలంగాణలో ఇప్పుడు బండి సంజయ్‌కి ముందు.. సంజయ్ తర్వాత అన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ హైకమాండ్ మరోసారి సంజయ్‌కే తెలంగాణ బీజేపీ పగ్గాలు అప్పగించాలన్న ఆలోచనలో ఉంది. కిషన్‌రెడ్డిని అధ్యక్షుడిగా నియమించిన తర్వాత తెలంగాణలో బీజేపీ మళ్లీ డీలా పడింది. ఈ నేపథ్యంలో గతంలో బీఆర్‌ఎస్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయం అన్న స్థాయికి పార్టీని తీసుకెళ్లిన సంజయ్‌ని మరోసారి అధ్యక్షుడిగా నియమిస్తే.. కాంగ్రెస్ ప్రత్యామ్నాయంగా పార్టీకి ఊపు తెస్తాడన్న ఆలోచనలో ఉంది. తనదైన దూకుడుతో క్యాడర్‌లోనూ ఉత్సాహం వస్తుందని కమలం పెద్దలు భావిస్తున్నారు.ఇక సంజయ్‌కు బీసీల్లో మంచి గుర్తింపు ఉంది. తెలంగాణలో బీసీల్లో ఎక్కువ జానాభా ఉండే మున్నూరు కాపు సామాజికివర్గానికి చెందిన నేత సంజయ్. ఇప్పుడు తెలంగాణలో బీసీలు ఎక్కువగా ఉన్నారు. తాజా గణన ప్రకారం 46.65 శాతం బీసీలు ఉన్నారు. ఈ పరిస్థితిలో బీజేపీ పగ్గాలు బీసీకే ఇవ్వడం సరైనదని కమలనాథులు ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడు కేంద్ర రాజకీయాలకే పరిమితం అవుతున్నారు. ఈ నేపథ్యంలో సంజయ్‌కే చాన్స్

## మనోహరాబాద్ లో డ్రై పోర్టు

**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** ఫిబ్రవరి 4సముద్ర ప్రాంతాల్లో పోర్టులు (ఓడరేవులు) ఉంటాయనే విషయం తెలిసిందే. కానీ సముద్రం లేని చోట నిర్మించే పోర్టులనే డ్రై పోర్ట్ అంటారు. ఇటీవల దావోస్ లో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం.. పెట్టుబడులను అట్రాక్ట్ చేసేందుకు తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ పోర్టును మచిలీపట్నం రోడ్డు, రైలు మార్గాల ద్వారా అనుసంధానం చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో డ్రై పోర్ట్ అనేది ఆసక్తికరంగా మారింది. డ్రై పోర్ట్ గురించి డిస్కషన్ మొదలైంది.డ్రై పోర్ట్ అని ఎందుకు అంటారంటే.. ఇది సముద్రానికి దగ్గరగా ఉండదు. అందుకే అలా పిలుస్తారు. డ్రై పోర్టుని మల్టీ మోడల్ లాజిస్టిక్స్ సెంటర్ అని కూడా పిలుస్తారు. దీన్ని రోడ్డు, రైలు మార్గాల ద్వారా పోర్టులకు (ఓడ రేవు) కనెక్షన్ చేస్తారు. ఇక, ఇవి.. ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ లకు ట్రాన్సిట్ హబ్స్ గా (రవాణ కేంద్రంగా) ఉంటాయి.కంటైనర్ యార్డులు, వేర్‌హౌస్‌లు, కార్గో నిర్వహణ సామాగ్రి, ఎక్స్ పోర్ట్, ఇంపోర్ట్ క్లియరెన్స్‌కు డ్రై పోర్ట్‌లో అధికార యంత్రాంగం, ఇతర వ్యవస్థ ఉంటుంది. సీ పోర్ట్ తరహాలోనే ఇక్కడా కస్టమ్స్ వ్యవస్థ ఉంటుంది. డ్రై పోర్ట్‌కు కనెక్ట్ చేసిన సీ పోర్ట్ ద్వారా వస్తువులు ఎగుమతి, దిగుమతి చేసుకోవచ్చు. డ్రై పోర్ట్ వల్ల సీ పోర్టులపై భారం తగ్గుతుంది.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇందుకోసం సంగారెడ్డి జిల్లా వేదిక కానుందని సమాచారం. తూప్రాన్ సమీపంలోని మనోహరాబాద్‌లో డ్రై పోర్ట్ నిర్మించనున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య పద్ధతిలో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డ్రై పోర్ట్ నిర్మిస్తాయట. ఇందుకోసం 350 ఎకరాల భూసేకరణ జరిగినట్లు సమాచారం.డ్రై పోర్ట్ నిర్మాణానికి మనోహరాబాద్ ప్రాంతాన్ని ఎంచుకోవడానికి కారణం లేకపోలేదు. మనోహరాబాద్ ప్రాంతం జాతీయ రహదారికి సమీపంలో ఉంటుంది. పైగా.. డ్రై పోర్ట్ ను రోడ్డు, రైలు మార్గం ద్వారా మచిలీపట్నం పోర్టుకు అనుసంధానించడానికి అనువుగా ఉంటుందట.తెలంగాణలో డ్రై పోర్ట్ నిర్మాణ ప్రతిపాదన ఇప్పటిది కాదు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి దీని నిర్మాణం గురించి చర్చ నడుస్తోంది. 2015 జులైలో తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ డ్రై పోర్ట్ పై ఒక ప్రకటన చేసింది. నల్గొండ జిల్లాలో డ్రైపోర్ట్ ఏర్పాటుకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రయత్నాలు కూడా చేసిందట. డ్రై పోర్ట్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి, చైనాకు చెందిన నిర్మాణరంగ సంస్థకు 2015లో

# మండలి ఎన్నికల్లో రెబల్స్

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 4, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ వెలువడనుంది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు వెల్లడిస్తారు. దీంతో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అప్రమత్తమయ్యాయి. తెలంగాణలో ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీతోపాటు రెండు టీచర్స్ నియోజకవర్గాల ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు జరుగనున్నాయి. ఈమేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. అదే రోజు నుంచి ఫిబ్రవరి 10వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. 13వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. 27న ఎన్నికలు జరుగుతాయి. మార్చి 3న ఫలితాలు ప్రకటిస్తారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందే బీజేపీ అభ్యర్థులను ప్రకటించింది. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల గ్రాడ్యుయేట్ స్థానానికి అభ్యర్థిగా అంజిరెడ్డి పోటీ చేయనున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసింది. ప్రతిపక్ష బీజేపీ మాత్రం అభ్యర్థి ప్రకటనపై తర్జనభర్జన పడుతోంది. కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ పోటీ చేస్తారని నిన్నటి వరకు ప్రచారం జరిగింది. కానీ సడెన్‌గా కొత్తపేరు తెరపైకి వచ్చింది.ఎమ్మెల్సీ ఎన్నికల టికెట్ కోసం నరేందర్‌రెడ్డిటోపాటు, ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్‌తో సంప్రదింపులు జరిపారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఇద్దరికీ మంచి బలం ఉండడంతో సమాలోచనలు చేసింది. చివరకు నరేందర్‌రెడ్డిని ప్రకటించింది. దీంతో ప్రసన్న హరికృష్ణ బీఆర్ఎస్‌తో టచ్‌లోకి వెళ్లారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి హరీష్ రావుతో చర్చలు జరిపారు. ప్రసన్న హరికృష్ణ ట్రాక్ రికార్డును అందింది. దీనిని గులాబీ బాస్ పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు బీఆర్ఎస్‌కు అనుకూలంగా లేవు. ఈ తరుణంలో అభ్యర్థి బలంగా ఉండాలని గులాబీ నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతను రంగంలోకి దింపింది. దీంతో బీఆర్ఎస్ ప్రసన్న హరికృష్ణనే బరిలో దించే అవకాశం ఉంది.

ఇక ఎప్పటి నుంచో ఎమ్మెల్సీ టికెట్‌పై ఆశలు పెట్టుకున్న కరీంనగర్ మాజీ మేయర్ ఆశలు ఆవిరవుతున్నాయి. గతంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టికెట్ ఆశించారు. కానీ ఆయనకు టికెట్ రాకపోవడంతో రెబల్‌గా పోటీ చేశారు. తాజాగా మరోసాని నిరాశే మిగిలేలా ఉంది. దీంతో మరోమారు రెబల్‌గా బరిలో దిగాలని భావిస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులు ఉన్నాయని, ఎమ్మెల్సీ టికెట్ వస్తుందని రవీందర్‌సింగ్ నాలుగు నెలలుగా విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. అనూహ్యంగా ఇప్పుడు ప్రసన్న హరికృష్ణ తెరపైకి వచ్చారు. దీంతో అధిష్టానం హరికృష్ణవైపే మొగ్గ చూపుతుందని తెలుస్తోంది. దీంతో రవీందర్‌సింగ్ ఆశలు ఆవిరయ్యాయి. దీనిని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. అధిష్టానం తీరుపై ఆగ్రహంగా ఉన్నారు. రెబల్‌గా నిలిచి సత్తా చాటాలని భావిస్తున్నారు.

# పరిధి దాటేస్తున్న ఎమ్మెల్యేలు...ఎమ్మెల్సీలు

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 4 తెలంగాణలో రాజకీయాలు రంజుగా మారుతున్నాయి. ఇన్ని రోజులు అధికార ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ఆరోపణలు, సవాళు ,, ప్రతిసవాళ్లు, దూషణలు జోరుగానే సాగాయి.. ఇంకా సాగుతూనే ఉన్నాయి. ఈ పర్వం కొనసాగుతుండగానే అధికార కాంగ్రెస్ పార్టీలో లుక లుకలు మొదలయ్యాయి. కొంతమంత్రి నేతలు అధిష్ఠానానికి కొరకరాని కొయ్యలుగా మారుతున్నారు. మొన్నటివరకు ఒకరిద్దరు సీనియర్లు మాత్రమే సొంత పార్టీ మీద అసహనం వ్యక్తం చేయగా.. ఇప్పుడు జూనియర్లు కూడా మొదలుపెట్టేశారు. వాళ్లైనా కొంచెం ఆచీ తూచి మీడియా ముందు మాటలు వదిలేవారు కానీ.. అధిష్ఠానానికి ఏకు మేకై కూర్చున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ మాత్రం.. సొంత ప్రభుత్వంపైనే దారుణమైన వ్యాఖ్యలు చేస్తుండటం ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను తీవ్ర ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ పార్టీ నేతలు తీన్మార్ మల్లన్నపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ వేదికగా నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరీ సభలో తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లోనే కాదు.. సొంతపార్టీలో అగ్గి రాజేస్తున్నాయి. బీసీ రాగం ఎత్తుకున్న తీన్మార్ మల్లన్న పార్టీలోని ఓ వర్గం నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం.. తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ క్రమంలోనే.. కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఘాటుగా స్పందించారు. చింతపండు నవీన్ కుమార్ పరిధి దాటి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్గొండలో స్వయంగా తాము డబ్బులు పెట్టి.. నవీన్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకున్నామని చెప్పుకొచ్చారు. కావాలనే ఓ వర్గాన్ని నవీన్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తీన్మార్ మల్లన్నను వదిలే ప్రసక్తే లేదన్నారు. నవీన్‌పై తప్పకుండా పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. కాగా.. హన్మకొండలో నిర్వహించిన బీసీ రాజకీయ యుద్ధభేరి సభలో తీన్మార్ మల్లన్న సొంత పార్టీ నేతలపైనే అనుచిత వ్యాఖ్యలు చేయటం అగ్గిరాజేసింది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నాయకుడే ముఖ్యమంత్రి కావటం ఖాయమని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని తీన్మార్ మల్లన్న వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని చెప్పుకొచ్చిన మల్లన్న.. బీసీలు ఆర్థికంగా వెనకబడ్డారని చెప్పటం నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల దగ్గర ఉందని చెప్పుకొచ్చారు.మరోవైపు.. బీసీ వర్గాలు ఏడాదికి రూ.1.20 లక్షల కోట్లు రాష్ట్ర ఖజానాకు జమ చేస్తుంటే.. ప్రభుత్వం మాత్రం కేవలం రూ.9 వేల కోట్లే కేటాయిస్తుందని తీన్మార్ మల్లన్న అగ్గిమీద గుగ్గిలమయ్యారు. మధ్యలో కొన్ని రాయలేని అనుచితమైన పదాలు కూడా వాడటం గమనార్హం. రాబోయే అన్ని ఎన్నికల్లో బీసీలు పోటీ చేసి ఐక్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో దుమారం రేపుతున్నాయి. అసలు తీన్మార్ మల్లన్న ఏ పార్టీ అంటూ కామెంట్లు చేస్తున్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అయ్యుండి.. సొంత ప్రభుత్వంపై ఓ బహిరంగ సభలో ఇంత దారుణమైన కామెంట్లు చేస్తుంటే.. పార్టీ అధిష్ఠానం ఎలాంటి చర్యలు తీసుకోదా అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. ఆ ప్రశ్నలు సంధిస్తున్న వారితో సొంత పార్టీ నేతలు, శ్రేణులే ఎక్కువగా ఉండటం గమనార్హం.

# రీజనల్ రింగ్ రొడ్ కోసం నిధుల కసరత్తు

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 4, తెలంగాణకే తలమానికంగా నిలవనున్న రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణంపై కేంద్ర, రాష్ట్రాల మధ్య దోబూచులాట కొనసాగుతోంది. ఉత్తరభాగం పనులకు సై అన్న కేంద్రం.... దక్షిణభాగంపై నోరుమెదపడం లేదు. రెండు వైపులు ఒకేసారి చేపట్టాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విజ్ఞప్తి చేసినా.... కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు. దాంతో తెలంగాణ ప్రభుత్వం సొంతంగా నిర్మించనుందా అనే చర్చ మొదలైంది. నిధుల సేకరణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది ప్రాంతీయ వలయరహదారి దక్షిణభాగం నిర్మాణంపై రాష్ట్రప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది. మొదటిసారి ఒక్క బిడ్ కూడా దాఖలు కాకపోవడంతో రెండోసారి మళ్లీ టెండర్లు పిలవగా...మార్చి 9 వరకు గడవు ఉంది. దక్షిణభాగం పనులకు సుమారు రూ.14 వేల కోట్లు అవసరమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. నిధులు సేకరణ, ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు సైతం పిలిచింది. అలాగే వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌కు సలహాలు, సూచనలు ఇవ్వడానికి సైతం టెండర్లు ఆహ్వానించింది. ప్రాంతీయ వలయ రహదారి ఉత్తరభాగం నిర్మాణంపై ఆసక్తి చూపుతున్న కేంద్రం దక్షిణభాగంపై మాత్రం అంతగా ఆసక్తి చూపడం లేదు. దీంతో కేంద్రం చేతులెత్తేస్తే...రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులు చేపట్టేందుకు ఉన్న అవకాశాలను సైతం రేవంత్‌రెడ్డి సర్కార్ ఆలోచిస్తోంది.

నిధులు సమీకరణం ఎలా చేయాలన్నదానిపై దృష్టిసారించింది.

ఇప్పిటికే పలుమార్లు దక్షిణభాగం పనులు తామే చేపడతామని సైతం ప్రకటించింది. నిధుల సమీకరణ కోసం ప్రపంచ బ్యాంకు, జైకా, ఏడీబీ సాయం తీసుకోవాలని యోచిస్తుంది. దక్షిణభాగం పనులు చేపట్టాలని కేంద్రాన్ని కోరుతూనే... ప్రత్యామ్నయంగా రాష్ట్రప్రభుత్వం సైతం తన పని తాను చేసుకుంటూపోతోంది. డీపీఆర్, పీఎంయూ, నిధుల సేకరణ వంటి వాటికి టెండర్లు పిలిచి...బిడ్ దక్కించుకునే కన్సల్టెన్సీ సంస్థ ఇచ్చే నివేదికనే కేంద్రానికి ఇచ్చి దాని ఆధారంగా ఈ పనులు కొనసాగించే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర ఉన్నాతాధికారులు తెలిపారు...తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్ ఉత్తరభాగం పనులకు ఇప్పటికే జాతీయ రహదారుల ప్రాథికార సంస్థ టెండర్లు ఆహ్వానించింది. దీనికి సంబంధించి ఫిబ్రవరి 17న బిడ్‌లు తెరవనున్నారు. ఐదు ప్యాకేజీల్లో చేపట్టనున్న ఈ పనులు సంగారెడ్డి జిల్లాలోని గిర్మాపూర్ నుంచి యాదాద్రి భువనగిరి జిల్లాలోని తంగడ్‌పల్లి వరకు మొత్తం 161.518 కిలోమీటర్ల మేర సాగనున్నాయి. ఉత్తర భాగం పనులకే రూ.7,104.06 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేశారు. టెండర్లు దక్కించుకున్న సంస్థ రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేయాలి. అయితే ఉత్తరభాగం పనులతోపాటు దక్షిణభాగం పనులు సైతం సమాంతరంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దాదాపు 189.20 కిలోమీటర్ల మేర చేపట్టనున్న ఈ పనులకు రూ.14వేల కోట్లు ఖర్చువుతుందని అంచనా వేస్తోంది.ప్రాంతీయ వలయ రహదారి నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలే పూర్తిగా మారిపోనున్నాయి. భూముల ధరలు పెరగడంతోపాటు స్థిరాస్థి వ్యాపారం వృద్ధి చెందనుంది. అలాగే తెలంగాణలోని ప్రతి నగరం, పట్టణానికి జాతీయ రహదారితో అనుసంధానం ఏర్పడనుంది.

ముఖ్యంగా కేపిటల్ సిటీ హైదరాబాద్‌కు వచ్చే మార్గం సుగమం కానుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న ఓఆర్ఆర్...హైదరాబాద్‌కు మణిహారంగా మారింది.

దేశంలోని ఏ రాజధానికి లేని విధంగా...రాజధాని చుట్టూ 150 కిలోమీటర్లకు పైగా నిర్మించిన ఈ ఎక్స్‌ప్రెస్ వేతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతోపాటు...సమీపప్రాంతాలన్నీ అభివృద్ధి చెందాయి. ఇప్పుడు కొత్తగా నిర్మించనున్న ఆర్ఆర్ఆర్‌తో మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. ఈరెండు వలయ రహదారుల మధ్య ప్రాంతాన్ని తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మక అభివృద్ధి ప్రాంతంగా భావిస్తోంది.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భారీగా అనర్హుల దరఖాస్తులు

వరంగల్ ప్రజాబలం ప్రతినిధి: ఫిబ్రవరి 4,రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం ప్రతీయేటా రూ.12వేలు ఆర్థిక సాయం అందించేందుకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకాన్ని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఈ పథకాన్ని గతనెల 26న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ పథకంలో అర్హత పొందాలంటే భూమి లేనివారై ఉండంతోపాటు 2023-24లో ఉపాధి హామీ పథకం కింద 20రోజుల పనిదినాలు పూర్తిచేసినవారై ఉండాలి. ఇప్పటికే భూమిలేని, ఉపాధి కూలీకి వెళ్తున్న పేద కుటుంబాలను ఎంపిక చేసిన ప్రభుత్వం.. వారి ఖాతాల్లో నగదు జమచేసే ప్రక్రియను ప్రారంభించింది. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో 18,180 మంది ఖాతాల్లో రూ.6వేల చొప్పున రూ.10.90 కోట్లకుపైగా నగదును జమ చేసింది. అయితే, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో మిగిలిన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ నిలిచిపోయింది.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షలకుపైగా లబ్ధిదారులు ఎంపికయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఐదారు జిల్లాలు మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ పూర్తయింది. ఈ పథకానికి 2,24,487 దరఖాస్తులు కొత్తగా వచ్చాయి. వాటిని పరిశీలించిన అధికారులు 19,193 దరఖాస్తులను పథకంకు అర్హత ఉన్నట్లు గుర్తించగా.. 1,44,784 అప్లికేషన్లు రిజెక్ట్ చేశారు. ఇంకా 49,542 దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 5,80,577 మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. మరో 20 నుంచి 30వేల మంది అర్హుల జాబితాలో చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఈ పథకం కింద ఆరు లక్షలకుపైగా లబ్ధిదారులు ఎంపికయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియను మరో వారం రోజుల్లో పూర్తిచేయనున్నట్లు సమాచారం.భూమి ఉండి ఉపాధి పనులకు వెళ్తున్న వారుసైతం ఈ పథకానికి దరఖాస్తులు చేసుకుంటుండం వల్లనే అధిక సంఖ్యలో దరఖాస్తులు రిజక్ట్ అవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అప్లికేషన్ల నమోదు, అర్హుల వివరాలను ప్రత్యేక పోర్టల్ లో ఎంట్రీ చేస్తున్నారు. ఇందులో లబ్ధిదారుల పేరు, ఆధార్ కార్డు వివరాలు నమోదు చేయగానే.. వారిపేరు మీద భూమి ఉందా.. లేదా అనే వివరాలు తెలిసిపోతాయి .దీంతో ఎవరిపేరు మీద అయిన భూమి ఉంటే ఆటోమేటిక్ గా ఆ దరఖాస్తు రిజక్ట్ అవుతుంది.

కుటుంబంలో ఎవరికి భూమి ఉన్నా అనర్హులే..

జాబ్ కార్డు కలిగిన కుటుంబంలో ఏ ఒక్కరి పేరుమీద సెంటు భూమి ఉన్నా వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంకు అనర్హులుగా అధికారులు పేర్కొంటున్నారు. కుటుంబ యాజమానికి భూమి లేకుండా ఇతర కుటుంబ సభ్యులపై సెంటు భూమి ఉన్నా వారినీ లిస్ట్ నుంచి తొలగిస్తున్నారు. అయితే, ఇక్కడ అర్హత ఉన్నవారిని కొత్త సమస్య వేధిస్తోంది. వాస్తవానికి వారి పేరుమీద, కుటుంబ సభ్యుల పేరుమీద సెంటు భూమి లేకున్నా.. గతంలో భూమి ఉండి అమ్ముకున్నప్పటికీ రికార్డుల్లో కొందరి పేర్లు అలాగే వస్తున్నాయి. దీంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హత ఉన్నప్పటికీ వారి పేర్లను రిజక్ట్ చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయి. ఇలాంటి వారు తహసీల్దార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, భూమి విక్రయించినా రెవెన్యూ రికార్డుల్లో పేరు అలాగే ఉండటానికి గల కారణాలు సర్టిఫై చేసి వివరాలు ఎంపీడీవోకు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత ఎంపీడీవో అర్హులని ధ్రువీకరిస్తే వారికి పథకం ఫలాలు అందే అవకాశం ఉంది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో అధికారులు ఆ మేరకు పెద్దగా దృష్టి పెట్టకపోవటంతో అర్హత ఉన్న చాలా మంది పథకానికి దూరమవుతున్నారు. మరోవైపు కుటుంబంలో ఒక్కరికే పథకం ఫలాలు అందుతాయి. ఈ క్రమంలో కుటుంబంలో ఇద్దరు అర్హులు ఉంటే వారిలో పెద్దవారికి అకౌంట్లలో నగదు జమ అవుతుంది. అర్హులై ఉండి భార్య చనిపోతే భర్తకు, ఆ కుటుంబంలో ఏ సభ్యుడు ఉన్నా వారి పేరున నగదు జమ చేయనున్నారు.

## వైరస్ తో కోళ్ల మృత్యు వాత లబోదిబోమంటున్న రైతులు.

కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి: బాన్సువాడ నియోజకవర్గంలో వైరస్ కలకలం కలకలం రేపింది. వైరస్ తొ వేల కొద్ది కోళ్లు చని పోతున్నాయి. కోళ్ల ఫారం యజమానులు లక్షల్లో నష్ట పోతున్నారు. వైరస్ సోకిందని చికెన్ ధరలు తగ్గిపోయి అమ్ముడు పోక షాపు యజమానులు సైతం నష్ట పోతున్నారు. ఫారం యజమానులు నెత్తిన చేతు పెట్టుకుని వాపోతున్నారు. కిష్టపూర్ లొ 2500 కోళ్లు చని పోయినట్లు ఒక యజమాని తెలిపారు. సుమారు 4.5 లక్షలు నష్ట పోయినట్లు తెలిపాడు.ఎక్కడ చూసినా కొళ్ల ఫాంలు ఖాళీ అయ్యాయి. ప్రభుత్వం ఆదుకోవాలని యజమానులు కోరుతున్నారు.

26 కేసీఆర్ పై కేడర్ లో తగ్గుతున్న విశ్వాసం ?

హైదరాబాద్, ఫిబ్రవరి 4,మాటల మాంత్రికుడు కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవుతానంటున్నారు. పబ్లిక్ మీటింగ్ పెట్టి మరీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తానంటున్నారు. మనం కొడితే మామూలుగా ఉండదని సినీ డైలాగులు చెప్పి ఫాంహౌస్‌కి వచ్చిన కేడర్తో తెగ చప్పట్లు కొట్టించుకుంటున్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి ప్రజాక్షేత్రంలో కనిపించడం మానేశారు. అప్పుడప్పుడు ఆయన మాట్లాడిన వీడియోలను పార్టీ నేతలు విడుదల చేయడమే గాని.. బడ్జెట్ సమావేశాల రోజున తప్ప కేసీఆర్ బయటకొచ్చింది లేదు. అట్లాంటిదిప్పుడు నెలాఖరులో బహిరంగ సభ అంటున్నారు. ఆయన ఫాంహౌస్ స్టేట్‌మెంట్‌పై గులాబీ శ్రేణుల్లోనే నమ్మకం కనిపించడం లేదంట. ఈ సారైనా సార్ మాట నిలబెట్టుకుంటారా అని పార్టీ కేడర్ తెగ చర్చించుకుంటుందంట.మన కొడితే దెబ్బ ఎంతగట్టిగా ఉంటుందో అధికార పార్టీకి చూపిద్దాం..ఇదీ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేపదే ఇచ్చే స్టేట్‌మెంట్. ఎన్నికల్లో ఓటమి తరువాత ఆయన పెద్దగా బయటకు వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన దాఖలాలు లేవు. బడ్జెట్ సమావేశం రోజున మినహాయించి కనీసం అసెంబ్లీకి కూడా రాకపోవటంతో గత ఏడాది కాలంగా బీఆర్ఎస్ నేతలు సైతం కేసీఆర్ తీరుపట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ప్రజల్లో తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నప్పటికీ.. కేసీఆర్ మాత్రం ఫాంహౌస్‌కే పరిమితమవుతున్నారు.పార్టీ శ్రేణులు ఫాంహౌస్‌కి వెళ్లి కలిసినప్పుడు మాత్రం ప్రభుత్వంపై విమర్శలు గుప్పించడం.. ఇక వస్తున్నా కాసుకోండి అంటూ హెచ్చరించడం.. ఆయన మాట్లాడే వీడియోను సదరు నేతలు సోషల్ మీడియాలో విడుదల చేయడం.. ఏడాదికాలంగా పరిపాటై పోయింది. కేసీఆర్ మాత్రం బయటకు వచ్చింది లేదు. తాజాగా.. మరోసారి కేసీఆర్ ఫాంహౌస్ నుంచి డైలాగ్ వీడియో రిలీజ్ అయింది. ఫిబ్రవరి చివరిలో పెద్ద సభ పెడదాం.. కాంగ్రెస్ పాలనను గమనిస్తున్నా.. నేను దెబ్బ కొడితే గట్టిగానే కొడతా అంటూ బీఆర్ఎస్ శ్రేణుల్లో కేసీఆర్ ఉత్సాహం నింపే ప్రయత్నం చేశారు. ఈ నెలాఖరులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని సెలవిచ్చారుకేసీఆర్ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ నేతలు సంతోషపడుతున్నప్పటికీ.. అదే సమయంలో వారిలో అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయంట. ఏడాది కాలంగా ఇలాంటి విమర్శలే చేస్తూ ప్రజాక్షేత్రానికి దూరమైన కేసీఆర్ ఈ సారైనా ఆయన చెప్పిన విధంగా ఫిబ్రవరి చివరిలో బయటకు వచ్చి బహిరంగ సభలో ప్రసంగిస్తారా అన్న అనుమానం వేధిస్తుందంట. సొంత పార్టీ వారే ఆయనపై అంత అనుమాన పడుతుంటే.. మరోవైపు అధికారపక్షం నుంచి కేసీఆర్ వ్యాఖ్యలపై గట్టి రిటార్ట్‌లే పడుతున్నాయి.కొడితే తాను మామూలుగా కొట్టనన్న కేసీఆర్ వ్యాఖ్యలకు రేవంత్ కౌంటర్ ఇచ్చారు. గట్టిగా కొట్టడం సంగతి అటుంచితే.. ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోమని సీఎం రేవంత్ సలహా ఇచ్చారు. ట్విట్టర్లో లైకులు ఎక్కువగా వచ్చాయని కేసీఆర్ చెప్పుకుంటున్నారని, దీన్ని బట్టి ఆయన మానసిక స్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు సీఎం రేవంత్ రెడ్డి.అదలా ఉంటే కేసీఆర్ తాజా వ్యాఖ్యలను బీఆర్ఎస్ శ్రేణులే విశ్వసించడం లేదంట. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ఆయన చేస్తున్న ప్రయత్నాలు.. అంతిమంగా పార్టీ క్యాడర్ ను ఇబ్బందుల్లోకి నెట్టడానికి తప్ప మరెందుకూ పనికిరావడం లేదని పార్టీ శ్రేణులు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నాయి. మరోవైపు.. కేటీఆర్, హరీశ్ రావులు నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నారు. అయినా వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.కేసీఆర్ వైఖరితో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది . అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే చిర్రుబుర్రులాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనిఅయిపోయింది.. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

# బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ చందుపట్ల జంగారెడ్డి

**-నేడు ఆయన వర్ధంతి**



భారతీయ జనతా పార్టీలో బిజెపి తొలితరం నేత, దక్షిణ భారతదేశం తొలి బీజేపీ ఎంపీ గా ఎమ్మెల్యేగా సేవలందించిన నాయకుడు చందుపట్ల జంగారెడ్డి, ఈయన 1935, నవంబరు 18న పరకాల గ్రామంలోజన్మించాడు. తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా నివాసం హన్మకొండలో ఉన్నాడు. శ్రీమతి సుదేష్మాను 1953లో వివాహమాడాడు. తెలంగాణ ప్రాంతానికి హనుమకొండ నుంచే 1984 వరంగల్ జిల్లాలో కాదు అప్పటి మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి కావడం విశేషం. ఇక ఆ ఎన్నికల్లో వాజ్ పాయ్, అద్వానీ వంటి బీజేపీ అగ్రనాయకులందరూ పరాజయం పాలయ్యారు. ఆ భారతీయ జనతా పార్టీ జిల్లాలో మొదటి వ్యక్తి. జంగారెడ్డి కొద్ది రోజులు ప్రభుత్వ పాఠశాలలో హయ్యర్ సెకండరీ (టీచర్) బడిపంతులుగా పనిచేశాడు. పరకాల నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా భారతీయ జనసంఘ పార్టీ నుండి ఇండిపెండెంట్ బి. కైలాసం పై గెలిచి శాసనసభలో అడుగుపెట్టాడు. ఇదే పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభ్యునిగా మళ్ళీ భారతీయ జనసంఘ పార్టీ నుండి 1972లో పోటీచేసి పింగళి ధర్మా రెడ్డి చేతిలో ఓటమి చెందాడు. తరువాత 1978లో మళ్ళీ పింగళి ధర్మా రెడ్డి పై శాసనసభ్యునిగా మళ్ళి భారతీయ జనసంఘ పార్టీ నుండి విజయం సాధించాడు. దీనికి వేదిక మాత్రం శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం అయింది. పరకాల అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సి రిజర్వ్ కావడం మూలానా ఇద్దరు కూడా రెడ్డి సామాజికవర్గం వారు కావడం వలన పరకాల పక్కనే ఉన్న జనరల్ సీటు శాయంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుండి తలపడ్డారు.1984 లో భాజపా 543 నియోజకవర్గాలలో కేవలం రెండింటిని గెలుపొందింది ఒకటి అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్ లోని హనుమకొండ కాగా, ఏకే పటేల్ అనే బీజేపీ అభ్యర్థి గెలుపొందిన గుజరాత్ లోని మెహ్సానా నియోజకవర్గం రెండోది. హనుమకొండ నుంచే కాదు మొత్తం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి లోక్ సభలో బీజేపీకి ప్రాతినిధ్యం వహించిన ఏకైక వ్యక్తి చందుపట్ల జంగారెడ్డి. మాజీ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్‌లో కీలక నేతగా దేశంలోనే ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దివంగత మాజీ ప్రధాని పాములపర్తి వెంకట నరసింహారావు పై 54వేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించి దక్షిణ భారతదేశం తొలి బీజేపీ తొలి పార్లమెంటు సభ్యుడుగా హనుమకొండ నుండి జంగారెడ్డి ఎంపికయ్యాడు. దక్షిణ భారతదేశం నుంచి ఆయనే తొలి బీజేపీ ఎంపీ కావడం ఓ రికార్డు. ఆ సమయంలో స్థానికుడు కావడం వలన అభిమానంతో జనం జంగారెడ్డిని ఆదరించారు. ఆ విజయం చరిత్ర పుటల్లో భద్రంగా ఉంది. 1989,1991,1996లో కాంగ్రెస్ పార్టీ నుండి కమాలుద్దీన్ అహ్మద్ చేతిలో జంగారెడ్డి భారతీయ జనతా పార్టీ నుండి పోటీచేసి ఓటమి చెందారు. జంగారెడ్డి 87 యేళ్ళ వయసులో అనారోగ్యంతో బాధపడుతూ 2022, ఫిబ్రవరి 5న హైదరాబాదులో మరణించాడు. ఆయనకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# సినిమా



## పూజా బ్యాడ్ లక్ కొనసాగుతుందిగా..!

బుట్ట బొమ్మ పూజా హెగ్డే తెలుగులో పెద్దగా ఛాన్సులు రాబట్టుకోవట్లేదు. రాధే శ్యాం తర్వాత గుంటూరు కారం ఛాన్స్ వచ్చినట్టే వచ్చి మిస్ అవ్వగా ఆ తర్వాత నుంచి ఒక్క ఆఫర్ రాలేదు. దానికి రీజన్స్ ఏంటన్నది తెలియదు కానీ పూజా హెగ్డేకి బాలీవుడ్ లో కూడా పెద్దగా కలిసి రావట్లేదని చెప్పొచ్చు. పూజా హెగ్డే లేటెస్ట్ గా షాహిద్ కపూర్ హీరోగా నటించిన దేవ సినిమాలో నటించింది. రోషన్ ఆండ్రూస్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా లాస్ట్ ఫ్రై డే రిలీజైంది. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర దూకుడు చూపించట్లేదు. పూజా హెగ్డేకి బాలీవుడ్ లో ఉన్న ఏకైక ఆఫర్ అదే.. కానీ ఆ సినిమా రిజల్ట్ కూడా తేడా కొట్టేసింది. పూజా హెగ్డే బ్యాడ్ లక్ ఇంకా కొనసాగుతుంది అనిపించేలా ఈ సినిమా ఫలితం ఉంది. పూజా హెగ్డే మొన్నటిదాకా స్టార్ సినిమాలతో అదరగొట్టేసింది. కానీ సడెన్ గా అమ్మడు ఎందుకో వెనకపడింది. ఇక చేస్తున్న సినిమాలు కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వట్లేదు. అందుకే ఆమెను పక్కన పెట్టేస్తున్నారు మేకర్స్. షాహిద్ కపూర్ దేవా మీద పూజా హెగ్డే చాలా హోప్స్ పెట్టుకుంది. కానీ సినిమా మాత్రం కొన్ని యాక్షన్ సీన్స్ తప్ప పెద్దగా ఏమి లేదని ఆడియన్స్ తేల్చి చెప్పారు. మరి తెలుగు నుంచి కూడా పూజా హెగ్డే ఏదైనా ఆఫర్ రాబడుతుందా లేదా అన్నది చూడాలి. పూజా హెగ్డే ఫ్యాన్స్ మాత్రం ఆమె తిరిగి తెలుగు సినిమాలు చేస్తే చూడాలని కోరుతున్నారు.

## చిరంజీవితో అంత ఈజీ కాదు సుమా..?

విక్టరీ వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమా తీసి సంక్రాంతి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు డైరక్టర్ అనిల్ రావిపూడి. ఆల్రెడీ వెంకటేష్ తో ఎఫ్2, ఎఫ్3 సినిమాలు చేసిన అనిల్ సంకాంతికి వస్తున్నాం అంటూ వచ్చి సెన్సేషనల్ హిట్ అందుకున్నారు. వెంకటేష్ కూడా ఈ రేంజ్ సక్సెస్ అందుకోవడం ఈమధ్య కాలం లో జరగలేదు. అందుకే వెంకీ కూడా ఈ సక్సెస్ తో ఫుల్ జోష్ గా ఉన్నాడు. ఐతే అనిల్ రావిపూడి ఈ సినిమా తర్వాత మెగాస్టార్ చిరంజీవితో దాదాపు ప్రాజెక్ట్ కన్ ఫర్మ్ చేశాడు. చిరంజీవి ఇమేజ్ ని వాడుకుంటూ తన మార్క్ ఎంటర్టైనర్ సినిమా చేస్తానని అంటున్నాడు అనిల్ రావిపూడి. ఐతే చిరంజీవి విశ్వంభర రిలీజ్ అయ్యాక చిరు అనిల్ తో సినిమా చేసే ఛాన్స్ లేదు. వెంకటేష్ తో 73 రోజుల్లో సినిమా తీస్తాడేమో కానీ చిరుతో కచ్చితంగా సినిమా రేంజ్ వేరేలా ఉంటుంది. అందుకు తగినట్టుగా ప్రిపరేషన్స్ ఉంటాయి.

## నాని ప్యారడైజ్.. అందులో నిజమెంత..?



న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం హిట్ 3 సినిమా చేస్తున్నాడు. తనే నిర్మాతగా శైలేష్ కొలను డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమా తర్వాత నాని దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో పారడైజ్ సినిమా చేయనున్నాడు. ఈ సినిమాకు ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తైనట్టు తెలుస్తుంది. నాని పారడైజ్ సినిమాతో మరోసారి దసరా రిజల్ట్ రిపీట్ చేయాలని చూస్తున్నాడు. ఐతే నాని పారడైజ్ కు అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నట్టు తెలుస్తుంది. సినిమా కు అనిరుద్ మ్యూజిక్ అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఐతే ఈ సినిమాను శ్రీకాంత్ ఓదెల రెండు భాగాలుగా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. నాని కూడా ఈ సినిమా కోసం తన లుక్ కూడా కొత్తగా ఉండేలా చూస్తున్నాడట. నాని శ్రీకాంత్ మళ్లీ కలుస్తున్నారని తెలియగానే న్యాచురల్ స్టార్ ఫ్యాన్స్ కి ఫుల్ జోష్ ఏర్పడింది. నాని పారడైజ్ సినిమా మిగతా స్టార్ కాస్ట్ ఇంకా మరిన్ని డీటైల్స్ నాని అండ్ టీం త్వరలో అనౌన్స్ చేస్తారని తెలుస్తుంది. నాని మాత్రం పారడైజ్ సినిమాను సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. పారడైస్ సినిమా ఇంకా మొదలు పెట్టనేలేదు శ్రీకాంత్ తన థర్డ్ సినిమాను మెగాస్టార్ చిరంజీవితో ఫిక్స్ చేసుకున్నాడు. ఐతే ఈ సినిమా నిర్మాతగా నాని వ్యవహరించడం విశేషం.

## 'సతీ లీలావతి' లాంఛన ప్రారంభం



ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో.. వైవిధ్యమైన ప్రాతలతోకథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న లావణ్య త్రిపాఠి, మలయాళ నటుడు దేవ్ మోమన్ ప్రధాన పాత్రల్లో దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి నిర్మాతలుగా రూపొందుతోన్న చిత్రం 'సతీ లీలావతి'. సోమవారం ఉదయం ఈ సినిమా పూజా కార్యక్రమాలు రామోజీ ఫిల్మ్ సిటీలోని సంఘి హౌస్‌లో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, చిత్ర సమర్పకులు జెమినీ కిరణ్, నిర్మాతలు హరీష్ పెద్ది, వి.ఆనంద ప్రసాద్, అన్నే రవి, డైరెక్టర్ తాతినేని సత్య తండ్రి, సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ సహా పలువురు సినీ ఇండస్ట్రీ ప్రముఖులు పాల్గొన్నారు. ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత హరీష్ పెద్ది క్లాప్ కొట్టారు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా,సీనియర్ డైరెక్టర్ టి.ఎల్.వి.ప్రసాద్ గౌరవ దర్శకత్వం వహించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు తాతినేని సత్య "ఆహ్లాదాన్ని కలిగించే చక్కటి ఎంటర్‌టైనర్‌గా 'సతీ లీలావతి' రూపొందుతుంది. మనస్పూర్తిగా నవ్వుకునే రొమాంటిక్ డ్రామాగా అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అంశాలతో సినిమా తెరకెక్కుతుంది. లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ జోడీ ఫ్రెష్ లుక్‌తో మెప్పించనున్నారు. సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ఈరోజు నుంచే ప్రారంభిస్తున్నాం" అన్నారు.

## తండేల్ నాన్ థియేట్రికల్ బిజినెస్ డీటైల్స్..!



నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా గీతా ఆర్ట్స్ 2 బ్యానర్ లో వస్తున్న సినిమ్మా తండేల్. ఈ సినిమాను చందు మొండేటి డైరెక్ట్ చేశారు. సినిమాకు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించగా సినిమా నుంచి వచ్చిన 3 సాంగ్స్ ఇప్పటికే చార్ట్ బస్టర్ గా నిలిచాయి. ఈ సినిమా విషయంలో అక్కినేని ఫ్యాన్స్ అంతా కూడా సూపర్ హ్యాపీగా ఉన్నారు. సినిమా ట్రైలర్ కూడా అంచనాలు పెంచేసింది. ఇక ఫిబ్రవరి 7న రిలీజ్ అవబోతున్న ఈ సినిమా బిజినెస్ విషయంలో కూడా అదరగొడుతుందని తెలుస్తుంది. ఇక తండేల్ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ లో కూడా నాగ చైతన్య కెరీర్ బెస్ట్ అందుకుంది. సినిమా ఓటీటీ రైట్స్ నెట్ ఫ్లిక్స్ ఏకంగా 35 కోట్లకు కొనేసిందని తెలుస్తుంది. ఇక ఆడియో రైట్స్ రూపంలో 7 కోట్లు దాకా పలికిందని తెలుస్తుంది. హిందీ రైట్స్ మరో 8 కోట్లు దాకా వచ్చాయని తెలుస్తుంది. ఇక శాటిలైట్ రూపంలో 10 కోట్లు వచ్చాయట. సో టోటల్ గా నాన్ థియేట్రికల్ తోనే తండేల్ కి 60 కోట్ల దాకా వచ్చాయని తెలుస్తుంది. ఇక థియేట్రికల్ బిజినెస్ 30 కోట్లు కాగా అది వర్క్ అవుట్ అయితే మాత్రం నిర్మాత సేఫ్ అయినట్టే లెక్క. తండేల్ సినిమా 90 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కించారని తెలుస్తుంది. సినిమాపై ఇప్పటికే సూపర్ బజ్ ఏర్పడగా సినిమా ఓపెనింగ్స్ కూడా అదిరిపోయేలా ఉన్నాయని తెలుస్తుంది.

## కలెక్టర్ ముందే తండ్రి కొడుకుల ఘర్షణ



మంచు ఫ్యామిలీలో ఆస్తుల వివాదం ఇప్పటికీ పరిష్కారం కాలేదు. తన ఇంటి నుంచి మనోజ్‌ను ఖాళీ చేయించాలని మోహన్‌బాబు చేసిన ఫిర్యాదు మేరకు రంగారెడ్డి కలెక్టర్ ఇద్దరికీ నోటీసులు జారీ చేశారు. కలెక్టర్ ఎదుట హాజరైన ఇద్దరూ ఒకరిపై ఒకరు ఘర్షణ పడ్డారు. ఘర్షణ ఎక్కువ అవుతున్న తరుణంలో పోలీసులు జోక్యం చేసి వారిని శాంతింపజేశారు. పంచాయతీ కుదరకపోవడంతో వచ్చే వారం మళ్లీ హాజరు కమ్మని కలెక్టర్ ఇద్దరికీ సూచించారు. ఈ వివాదంలో మోహన్‌బాబు తన ఆస్తి తన ఇష్టం అని వాదిస్తుండగా.. మనోజ్ తన శ్రమ కూడా ఆ ఆస్తిలో ఉందని, తనకు కూడా హక్కు ఉందని వాదిస్తున్నారు. ఆస్తి కోసం కాకుండా, ఆత్మగౌరవం కోసం తాను పోరాడుతున్నానని మనోజ్ తెలిపారు. ఈ గొడవలో మోహన్‌బాబు ఆవేశం కారణంగా హత్యాయత్నం కేసు కూడా నమోదయ్యింది. జల్‌పల్లి నివాసం తనదని, అక్కడి నుంచి మనోజ్‌ను ఖాళీ చేయించాలని మోహన్‌బాబు కోరుతున్నారు. అయితే, మనోజ్ ఆ ఇంటిపై తనకు కూడా హక్కు ఉందని వాదిస్తున్నారు. ఈ వివాదం పరిష్కారం కాకుండా, మేజిస్ట్రేట్ ముందు వాదనలు కూడా పూర్తి కాలేదు. వచ్చే వారం మళ్లీ ఇద్దరూ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు కావాల్సి ఉంది. నాల్గు గోడల మధ్య సర్దుమణిగే గొడవను కలెక్టర్ వద్ద వరకు తెచ్చుకున్నారని అంత మాట్లాడుకుంటున్నారు.

## రెండు క్రేజీ సినిమాలతో మిస్టర్ బచ్చన్ బ్యూటీ..!



మాస్ మహారాజ్ రవితేజ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ భాగ్య శ్రీ బోర్స్. అమ్మడు ఆ సినిమాతో ఫ్లాప్ అందుకున్నా ఆడియన్స్ లో మాత్రం మంచి క్రేజ్ తెచ్చుకుంది. అంతేకాదు వరుస ఆఫర్లు కూడా పట్టేసింది. మిస్టర్ బచ్చన్ బ్యూటీకి తన కెరీర్ మీద తన తొలి సినిమా ఫలితం ఎఫెక్ట్ ఏమాత్రం పడలేదని తెలుస్తుంది. మిస్టర్ బచ్చన్ సినిమా ఫ్లాప్ అయినా కూడా భాగ్య శ్రీ ఎక్కడ తగ్గట్లేదు. ఇప్పటికే దుల్కర్ సల్మాన్ తో కాంత సినిమాలో నటిస్తున్న అమ్మడు. ఆ సినిమాతో పాటుగా విజయ్ దేవరకొండ గౌతం తిన్ననూరి సినిమాలో కూడా నటిస్తుంది. విజయ్ సినిమా అంటే ఇక హీరోయిన్ కి డబుల్ క్రేజ్ పక్కా అని చెప్పొచ్చు. అందులోనూ భాగ్య శ్రీ లాంటి అందాల భామకు మరింత క్రేజ్ ఏర్పడే ఛాన్స్ ఉంటుంది. ఇక ఈ సినిమాతో పాటు రామ్ 22 సినిమాలో కూడా భాగ్య శ్రీ నటిస్తుంది. ఈ సినిమాను మహేష్ బాబు డైరెక్ట్ చేస్తున్నారు. కాంతా తెలుగు, తమిళ్ బైలింగ్వెల్ గా వస్తుండగా విజయ్ దేవరకొండ, రామ్ సినిమాలు డైరెక్ట్ తెలుగు సినిమాలుగా వస్తున్నాయి. విజయ్ దేవరకొండ సినిమా రెండు భాగాలుగా రాబోతుందని టాక్. సో 2 పార్ట్ లు అంటే తప్పకుండా హీరోయిన్ పాత్రకు మంచి వెయిట్ ఉంటుందని చెప్పుకుంటున్నారు. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి క్లిక్ అయినా భాగ్య శ్రీ బోర్స్ కెరీర్ మరింత జోష్ తెచ్చుకునే ఛాన్స్ ఉంటుంది. మరి ఈ సినిమాల్లో ఏది అమ్మడికి ఎలాంటి క్రేజ్ తెస్తుందో చూడాలి.

## బాలయ్య గోపీచంద్ మళ్లీ రెడీ..!



బాలకృష్ణ తను తీసిన డైరెక్టర్స్‌తోనే మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలని చూస్తున్నాడు. బాబీ తో డాకు మహారాజ్ సక్సెస్ అందించింది కాబట్టి అతనితో కూడా బాలయ్య మరో సినిమాకు రెడీ. నందమూరి బాలకృష్ణ ఇప్పుడు సూపర్ జోష్ లో ఉన్నాడు. ఆయన తీస్తున్న సినిమాలు ఫ్యాన్స్ కి బాగా నచ్చేస్తున్నాయి. అందుకే హిట్ల మీద హిట్లు కొడుతున్నాడు. రీసెంట్ గా డాకు మహారాజ్ తో బాలయ్య బాబు మరో సూపర్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక ఈ సినిమా తర్వాత బోయపాటి శ్రీనుతో అఖండ 2 సినిమా చేస్తున్నాడు బాలకృష్ణ. అఖండ సీక్వెల్ గా అఖండ 2 నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. ఈ సినిమా తో పాటు లేటెస్ట్ గా గోపీచంద్ మలినేని సినిమా కూడా దాదాపుగా కన్ ఫర్మ్ అంటున్నారు. బాలయ్య అఖండ 2 అలా రిలీజ్ అవ్వడం ఆలస్యం వెంటనే గోపీచన్ సినిమాకు లైన్ క్లియర్ చేస్తాడని తెలుస్తుంది. వీర సిం హా రెడ్డితో ఈ కాంబో హిట్ అందుకోగా ఈసారి ఆ సినిమాకు మించే కథతో గోపీచంద్ రాబోతున్నాడని తెలుస్తుంది. బాలకృష్ణ తను తీసిన డైరెక్టర్స్ తోనే మళ్లీ మళ్లీ సినిమాలు చేయాలని చూస్తున్నాడు. బాబీ తో డాకు మహారాజ్ సక్సెస్ అందించింది కాబట్టి అతనితో కూడా బాలయ్య మరో సినిమాకు రెడీ అంటున్నాడని టాక్. గోపీచంద్ సినిమా తర్వాత మళ్లీ బాబీతో బాలయ్య సినిమా ఉండబోతుంది. సో తనతో సినిమా చేసిన డైరెక్టర్స్ ని తన ఫ్యాన్స్ గా చేసుకుని అదరగొట్టేస్తున్నాడు బాలకృష్ణ. ఈమధ్యనే ఒక షోలో ఇక మీదట రాబోయే సినిమాలు నెక్స్ట్ లెవెల్లో ఉంటాయని బాలకృష్ణ చెప్పడం క్రేజీగా మారింది..



# క్రీడలు



## వెలిగిన వింటర్ గేమ్స్ జ్యోతి



9వ ఆసియా శీతాకాల(వింటర్)గేమ్స్ చైనాలోని హర్బిన్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం జరిగిన ప్రారంభోత్సవాల జ్యోతి(టార్చ్) రిలే హర్బిన్‌లోని బరోక్ బ్లాక్‌లో ప్రారంభమై మొత్తం 11 కిలోమీటర్లు పయనించి సాంగ్హువా నది వద్ద గల వెట్‌ల్యాంట్ పార్క్‌లోని ప్రసిద్ధ స్నోమాన్ స్క్వేర్‌కు చేరుకుంది. జావోలిన్ పార్క్, సెంట్రల్ స్ట్రీట్‌లను దాటి వచ్చింది. టార్చ్‌ను తొలుత చైనా మాజీ మహిళా స్కేటర్ షెన్ జు అందుకొని రిలేలో పాల్గొన్నారు. మొత్తం 120మంది టార్చ్ బేరర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టార్చ్ చైనాలో నగరాలన్నీ తిరిగి సాయంత్రం హర్బిన్‌కు చేరుకుంది. మంగళవారం జరిగే మిక్స్‌డ్ డబుల్స్ కర్లింగ్ రౌండ్ రాబిన్ లీగ్‌లో ఆతిథ్య చైనా జట్టు బరిలోకి దిగనుంది. తొలి బంగారు పతకాన్ని 8వ తేదీ ఉదయం ప్రదానం చేయనున్నారు. వింటర్ గేమ్స్ చరిత్రలో 1,270మంది అథ్లెట్లు పాల్గొనడం ఇదే తొలిసారి. భారత్‌నుంచి మొత్తం 76మంది వింటర్ గేమ్స్‌లో ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఇందులో పురుషుల విభాగంలో 54మంది, మహిళల విభాగంలో 22మంది పతకాలకు పోటీపడనున్నారు. అల్పైన్ స్కేటింగ్, క్రాస్ కంట్రీ, ఫిగర్ స్కేటింగ్, ఐస్ హాకీ, షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్, స్కీ మౌంటేనిరంగ్, స్నో బోటింగ్, స్పీడ్ స్కేటింగ్ విభాగాల్లో భారత అథ్లెట్లు పతకాల రేసులో ఉన్నారు. 9వ ఆసియా వింటర్ గేమ్స్ ఫిబ్రవరి 7 నుంచి 14వరకు జరగనున్నాయి.

## ఇలాంటి ఇన్నింగ్స్ నేనెప్పుడూ చూడలేదు



ఐదు టీ20ల సిరీస్‌లో బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ ఇంగ్లండ్ తేలిపోయింది. చివరి టి20లో భారత్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడి ఘోరపరాభావాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం లక్ష ఛేదనకు దిగిన ఇంగ్లండ్ జట్టు కేవలం 10 ఓవర్లలోనే 97 పరుగులకే చాపచుట్టేసింది. అయితే భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ 135 ( 54 బంతుల్లో 7x4, 13x6) మెరుపు సెంచరీతో చెలరేగగాడు. ఇక ఈ మ్యాచ్ అనంతరం ఇంగ్లండ్ సారథి జోస్ బట్లర్ మాట్లడుతూ.. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మపై ప్రశంసల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ గురుంచి ఎంత చెప్పుకున్న తక్కువే. నేను ఇప్పటివరకు నా కెరీర్‌లో ఎంతో క్రికెట్ చూశాను. కానీ టీ20ల్లో అభిషేక్ శర్మ లాంటి విధ్వంసకర ఇన్నింగ్స్‌ను చూడడం ఇదే తొలిసారి' అని బట్లర్ అన్నాడు.

## బుమ్రా యాక్షన్‌తో వరల్డ్ కప్ విన్నర్‌కు షాక్..



జస్ప్రీత్ బుమ్రా తన అద్భుతమైన బౌలింగ్‌తో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాకు పెద్ద సమస్యగా మారాడు. 32 వికెట్లు తీసి, మూడు ఐదు వికెట్ల ప్రదర్శనలతో భారత బౌలింగ్ దళానికి ప్రధాన బలం అయ్యాడు. మిచెల్ మార్ష్ మేనల్లుడు కూడా బుమ్రా యాక్షన్ అనుకరించడం ఆసక్తికరంగా మారింది. మార్ష్ ఈ సిరీస్‌లో ఘోరంగా విఫలమై, చివరి టెస్ట్‌కు జట్టులో నుంచి తప్పించబడ్డాడు. భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా బ్యాటర్లకు నిజమైన పీడకలగా మారాడు. ఈ సిరీస్‌లో 32 వికెట్లు తీసి భారత బౌలింగ్ దళానికి అగ్రభాగంగా నిలిచాడు. బుమ్రా ప్రభావం కేవలం మైదానంలోనే కాదు, ఆస్ట్రేలియన్ క్రికెటర్ల కుటుంబాల్లో కూడా కనిపించింది. ఈ విషయాన్ని ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ మిచెల్ మార్ష్ ఒక సరదా సంఘటన ద్వారా వివరించాడు. "నా నాలుగేళ్ల మేనల్లుడు టెడ్‌తో బ్యాక్‌యార్డ్ క్రికెట్ ఆడుతున్నప్పుడు, అతను బుమ్రా యాక్షన్‌ను అనుకరించడం మొదలు పెట్టాడు! అది చూసి నాకు నిజంగా షాక్ తగిలింది. బుమ్రాను ఎదుర్కొనడం ఎలా ఓ పీడకలగా మారిందో మళ్లీ గుర్తొచ్చింది" అని మార్ష్ హాస్యాస్పదంగా చెప్పాడు. 2024-25 బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో బుమ్రా ఐదు మ్యాచ్‌ల్లో 13.06 సగటుతో 32 వికెట్లు తీసి, మూడు ఐదు వికెట్ల ప్రదర్శనలు చేశాడు. తన అత్యుత్తమ గణాంకంగా 6/76 నమోదు చేశాడు. ఈ సిరీస్‌లో అతను అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. అంతేకాదు, విదేశీ టెస్ట్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారతీయుడిగా బిషన్ సింగ్ బేదిని అధిగమించాడు. ఇదే సిరీస్‌లో మిచెల్ మార్ష్ పూర్తిగా విఫలమయ్యాడు. నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం 73 పరుగులు మాత్రమే చేసి, అతని సగటు 10.42 గా నమోదైంది. అతని అత్యధిక స్కోరు 47 మాత్రమే. బౌలింగ్‌లో కూడా మూడే వికెట్లు తీసి, 46.33 సగటుతో పేలవ ప్రదర్శన చేశాడు. దాంతో, దీ+ు చివరి టెస్ట్‌కు అతన్ని జట్టు నుంచి తప్పించి బ్యూ వెబ్‌స్టర్‌ను జట్టులోకి తీసుకువచ్చారు. గత ఏడాది మార్ష్ ఆస్ట్రేలియన్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా అలన్ బోర్డర్ మెడల్ గెలుచుకున్నప్పటికీ, ఈ సిరీస్‌లో అతని ఫామ్ పూర్తిగా క్షీణించింది. "డిసెంబర్ ముందు, నాకు అభిమానుల నుండి ఎంతో ప్రేమ లభించింది. కానీ డిసెంబర్ తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది!" అని మార్ష్ సరదాగా వ్యాఖ్యానించాడు. జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బౌలింగ్‌తో ఆస్ట్రేలియాకు ఎంతటి ముప్పుగా మారాడో ఈ సిరీస్ స్పష్టంగా చూపించింది. మిచెల్ మార్ష్ కేవలం మైదానంలోనే కాదు, తన కుటుంబంలో కూడా బుమ్రా ప్రభావాన్ని అనుభవించాడు.

## పటిష్ఠంగా టీమిండియా ఆతిథ్య జట్టుకు సవాల్ వంటిదే..



ఐదు టి20ల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకొని ఘనంగా ముగించిన భారత్ ఇప్పుడు మరో ఔమరానికి సిద్ధమైంది. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. మరో రెండు వారాల్లో ప్రారంభంకానున్న ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు జరుగబోయే ఈ సిరీస్ టీమిండియాకు కీలకంగా మారింది. ఈ నెల 6వ తేదీ నుంచి ఈ సిరీస్ షురూకానుంది. నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి వన్డేతో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో బరిలోకి దిగే భారత జట్టే ఈ సిరీస్ ఆడనుంది. మెగా టోర్నీకి ముందు ఈ మూడు వన్డేలను టీమిండియా సన్నాహకంగా ఉపకరించనుంది. అయితే.. పొట్టి సిరీస్‌కు దూరంగా ఉన్న సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుదనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వెన్ను నొప్పితో జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నాడు. దాంతో పేస్ విభాగాన్ని ఎవరు నడిపిస్తారనేది కూడా చర్చనీయాంశమైంది. అయితే ముగిసిన టి20 సిరీస్‌లో సీనియర్ పేసర్ మహ్మద్ షమీ జట్టులో చేరిన సంగతి తెలిసింది. ఈ సిరీస్‌లోనూ షమీ కొనసాగిస్తారా లేదా అనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మకు జతగా ఎవరు ఓపెనింగ్ చేస్తారు? వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్, కెఎల్ రాహుల్‌లో ఎవరికి చోటు దక్కుతుందనేది కీలకంగా మారింది. ఈ సందేహాలన్నింటికీ ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో పరిష్కారం లభించనుంది. ఇప్పటికే ఈ సిరీస్ బరిలో నిలిచే ఆటగాళ్లు నాగ్‌పూర్ చేరుకొని బిసిసిఐ నిర్వహిస్తున్న ప్రీ-ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొన్నారు. ఓపెనింగ్ జోడీలో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం చూస్తే.. యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడని తెలుస్తోంది.

## ఐసిసి అండర్-19 ఉత్తమ జట్టులో త్రిష, కమిలిని, ఆయుషి, వైష్ణవి

ఐసిసి అండర్-19 మహిళల టి20 ప్రపంచకప్‌ను భారత్ కైవసం చేసుకోవడంలో 'ఆ నలుగురి' పాత్ర కీలకంగా మారింది. దక్షిణాఫ్రికా మహిళలతో ఆదివారం జరిగిన ఫైనల్లో భారతజట్టు 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి వరుసగా రెండోసారి టైటిల్ విజేతగా నిలిచింది. వీరికి రూ.5కోట్ల ప్రైజ్ మనీకి కూడా భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు(బిసిసిఐ) ప్రకటించింది. ఈ క్రమంలో అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) సోమవారం అండర్-19 మహిళల ప్రపంచకప్ ఉత్తమ జట్టును ప్రకటించింది. ఇందులో భారత్‌నుంచి ఏకంగా నలుగురు చోటు దక్కించుకోవడం విశేషం. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన గొంగడి త్రిషతోపాటు కమిలిని, ఆయుషీ శుక్లా, వైష్ణవి శర్మలకు చోటు దక్కింది. రన్నరప్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా నుంచి ఇద్దరు చోటు దక్కించుకోగా.. భారత జట్టు కెప్టెన్ నిక్కి ప్రసాద్‌కు చోటు దక్కలేదు. టీమిండియా కెప్టెన్ నికి ప్రసాద్‌కు టోర్నీలో బ్యాటింగ్ చేసే అవకాశాలు ఎక్కువగా రాలేదు.

## సత్యజ్యోతికి కాంస్యం



38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌కు మరో పతకం దక్కింది. వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రకు చెందిన సత్యజ్యోతి కాంస్య పతకం చేజిక్కించుకుంది. దీంతో ఆంధ్ర పతకాల సంఖ్య మూడుకు చేరింది. బుధవారం జరిగిన 87 ప్లస్ కిలోల కేటగిరీలో విజయనగరం జిల్లాకు చెందిన టి.సత్యజ్యోతి విజయ ఢంకా మోగించింది. కాంస్యం పథకం సాధించి రాష్ట్రానికి గర్వ కారణంగా నిలిచింది. సత్యజ్యోతికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ట్విటర్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఎపికి పురుషుల 67 కిలోల విభాగంలో నీలం రాజు, 71 కేజీల మహిళల విభాగంలో పల్లవి ఇప్పటికే స్వర్ణ పతకాలు గెలిచిన సంగతి తెలిసిందే. జాతీయ క్రీడల్లో ఓ సంచలనం నమోదైంది. పురుషుల 10మీ. ఎయిర్ పిస్టల్ విభాగంలో 15ఏళ్ల జొనాథన్ గవిన్ ఆంటోనీ టోక్యో ఒలింపియన్ సౌరబ్ చౌదరిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరాడు. ఇరువురు 578పాయింట్లతో సమంగా నిలువగా.. షూట్ ఆఫ్‌లో జొనాథన్ టార్గెట్‌కు దగ్గరగా చివరి బుల్లెట్‌ను కొట్టాడు. ఈ ఏడాది బోర్డు పరీక్షలకు సిద్ధమౌతున్న జొనాథన్‌కు ఈ గెలుపు ఎంతో ప్రత్యేమైనది. ఫైనల్‌కు చేరిన 8మందిలో సీనియర్ ఆటగాడు, జాతీయ క్రీడల స్వర్ణ పతక విజేత సరబ్‌జ్యోతి సింగ్ కూడా ఉన్నారు.

## నా ప్రతి విజయంలో మా నాన్న



అండర్ 19 వరల్డ్ కప్ సత్తా చాటిన తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఘన స్వాగతం లభించింది. మంగళవారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు అండర్ 19 ఉమెన్ ప్లేయర్స్ త్రిష, ద్రితి కేసరి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్లేయర్స్‌కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్వాగతం పలికింది. అనంతరం త్రిష మీడియాతో మాట్లాడుతూ.. "మేం పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కింది. ఇకనుంచి మరింత కష్టపడి సీనియర్ టీమ్‌లో చోటు సాధించడమే లక్ష్యం. మ్యాచ్ లో ఎలాంటి ఒత్తిడిని తీసుకోలేదు. ప్రతి మ్యాచ్‌లో మా పాత్ర ఏంటి అని మాత్రమే ఆలోచించాం. ఈసారి ధృతికి అవకాశం రాలేదు కానీ. తను చాలా మంచి ప్లేయర్. నా ప్రతి విజయంలో మా నాన్న ఉన్నారు" అని తెలిపింది. కాగా.. భారత్ రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్ నెగ్గడంలో గొంగడి త్రిష కీలక పాత్రపోషించింది. సంచలన బ్యాటింగ్‌తో పాటు అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఫైనల్లోనూ గొంగడి త్రిష(33 బంతుల్లో 8x4తో 44 నాటౌట్) అదరగొట్టింది. బౌలింగ్‌లోనూ 3 వికెట్లు తీసింది. టైటిల్ సాధించిండలంలో కీ రోల్ పోషించిన త్రిష ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన ఆర్ఎంపి లు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 4:మందమర్రి మున్సిపాలిటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన తుంగపిండి రాజలింగును మందమర్రి మండల ఆర్ఎంపీలు మంగళవారం కమీషనర్ చాంబర్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి గాదాసు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి. గాజుల శంకర్, కోశాధికారి. ఏ లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు గోనె గోవర్ధన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంద తిరుమల్ రెడ్డి, ఉపాధ్యక్షులు సిహెచ్. పోశం, గోనె సత్యం, గౌనె శ్రీనివాస్, మనోహర్, మతిన్ ఖాన్, విజయ్, చక్రపాణి, సత్యనారాయణ, టి శ్రీనివాస్,రాజు, రాజేందర్ లు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలుసులు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 4 : మందమర్రి పట్టణం యాపల్ ఏరియాలో గల జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్, స్థానిక ఎస్సై జాతీయ రహదారి అధికారులతో కలిసి సమీక్ష జరిపి, రోడ్డు ప్రమాదాలు జరగడానికి గల కారణాలు గుర్తించి మంగళవారం రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న రైలింగ్స్ పూర్తిగా మూసివేయించారు. గతం సంవత్సరంలో ఈ రైలింగ్స్ సందుల గుండా ప్రజలు రోడ్డు దాటడం వలన, ఇతర కారణాల వలన ప్రమాదాలు జరిగి నలుగురు మరణించగా అదేవిధంగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టిన మందమర్రి సి. ఐ శశిదర్ రెడ్డి, ఎస్సై శివనీతి రాజశేఖర్ లను ప్రజలు అభినందిస్తున్నారు.

# మందమర్రిలో అకస్మిక పర్యటన చేసిన కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 4 :మందమర్రి మున్సిపాలిటీలో మంగళవారం జిల్లా కలేలక్టర్ కుమార్ దీపక్ ఆకస్మికంగా పర్యటించారు. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్ లో కమిషనర్ మరియు శాఖధిపతులతో సమీక్షా సమావేశం లో సి.ఎస్. ఆర్ పథకం కింద వచ్చిన పనులను త్వరితగతన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం చతలపూర్ లోని దంపింగ్ యార్డ్ లోని డంపింగ్ యార్డ్ నీ సందర్శించే తడి పొడి



చెత్త వేరు చేయాలని పలు సూచనలు అందించారు. ఎస్వీ టెంపుల్ ఏరియాలో గల నర్సరీని సందర్శించి రాబోవు వేసవికాలం దృష్ట్యా మొక్కలకు షేడ్ నెట్ కట్టవలసిందిగా మరియు పండ్ల మొక్కలను అధికంగా పెంచవలసిందిగా కొన్ని రకాల సూచనలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, డిప్యూటీ ఇంజనీర్ ఎం. సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

సికింద్రాబాద్ ప్రజాబలం ప్రతినిధి: శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్, ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్ ప్రత్యేక పూజలు చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గం బాపూజీ నగర్ లోని శ్రీ ముత్యాలమ్మ ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్, జంపన ప్రతాప్, టి.ఎన్ మురారి లను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

శ్రీ ముత్యాలమ్మ దేవాలయం అధ్యక్షులు దుర్గయ్య, మాట్లాడుతూ... వసంత పంచమి సందర్భంగా ఆలయంలో ఉదయం అభిషేకం, గణపతి హోమంతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశామని, ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు.అనంతరం జంపన తో కలిసి సూర్య భగవాన్ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి,అక్కడి ఏర్పాట్ల ను అడిగి తెలుసుకున్నారు. నా నుండి ఏ సహాయ,సహకారాలు కావాలన్న నేను ఉన్నానని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యుల నర్సింగ్ రావు, లక్ష్మణ్, కొమరయ్య, మల్లేష్, శ్రీకాంత్, అనిల్, శరత్, సునీల్, బస్తి వాసులు అజిత్ కళ్యాణ్, ప్రేమ్ కుమార్, కరణ్ సింగ్, రామారావు, అశోక్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి, ఆదిలాబాద్ కు తీరని అన్యాయం జరిగింది





ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:నిన్న పార్లమెంటులో కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ అటు తెలంగాణ రాష్ట్రానికి, ఇటు ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గానికి తీవ్ర అన్యాయాన్ని మిగిల్చిందని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అగ్రహాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంపై బిజెపి పార్టీ కేంద్ర ప్రభుత్వ పక్షపాతాన్ని నిరసిస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన నిరసన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, జెండాలతో నిరసన ర్యాలీగా బయలుదేరి జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌక్ లో బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. మోడీ, బిజెపి లకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కక్ష్యపూరిత వైఖరిని ఎండగట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయింపులు అన్ని ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని అన్నారు. కేవలం కార్పోరేట్లు, బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం బిజెపి కేంద్ర ప్రభుత్వం గణనీయమైన కేటాయింపులు చేసిందని విమర్శించారు. బీహార్, ఢిల్లీ, ఏపీ, గుజరాత్‌లకు మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వడం కక్ష సాధింపు కాదా అని ఆయన ప్రశ్నించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బీజేపీకి 4 గురు ఎమ్మెల్యేలు ఒక ఎంపీ ని ఇచ్చినా కూడా ఇక్కడి ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు. తెలంగాణలో 8 మంది బీజేపీ పార్టీ ఎంపీ లు ఉన్నప్పటికీ రాష్ట్రానికి సున్నా నిధులను తెచ్చినట్లు తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ ఆదిలాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదని, సిసిఐ ఫ్యాక్టరీని తెరిపించలేదని, విమానాశ్రయం ఏర్పాటుకు చేయ లేదని, రైల్వే అభివృద్ధికి ఎలాంటి కేటాయింపులు చేయలేదని శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, నవీన్ రెడ్డి, నరసింహ చారి, అనుముల ఉషన్న, జుబేదా, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పరమేశ్వర్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ రంజిత్ రెడ్డి, హబీబ్, వసీం, అలీం, ప్రవీణ్, ఖమర్ బేగం, ప్రభాకర్, సురేష్, గౌతమ్, సుభాష్, రాజేందర్, ఫేరోజ్, కిరణ్, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా ,కార్మిక ,రైతు వ్యతిరేక యూనియన్ 2025 బడ్జెట్

## సీపీఎం జిల్లా కార్యదర్శి కె నర్సమ్మ.

మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :- కేంద్ర బీజేపీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ గారు 2025 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టినది



కార్పొరేట్లకు రాయితీలు పేదలకు భారాలు మోపే బడ్జెట్ గా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు.కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ

గ్రామీణ పేదలను విస్మరించిన బడ్జెట్ ను వ్యతిరేకించిన

కేంద్ర బడ్జెట్

50 , 65,345 లక్షలకోట్ల బడ్జెట్ లో గ్రామీణ పేదలకు రాయితీలను కట్ చేసి బడా కార్పొరేట్లకు రాయితీలను ఇచ్చింది . పేదలకు రైతాంగానికి సబ్సిడీలను వదిలించడాన్ని ఆమె మండిపడ్డారు.తెలంగాణ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే గ్రామీణ ఉపాధి హామీ పనికి గత సంవత్సరం కేటాయించిన 86 వేల కోట్లను మాత్రమే బడ్జెట్లో చూపింది ఆహార భద్రతకు పెద్ద ఎత్తున కోత విధించింది. గత సంవత్సరం బడ్జెట్లో 2.75 కోట్లు కేటాయించగా ఏ బడ్జెట్లో 2.4 కోట్లకు కుదించింది. ఇది దేశంలో ఉన్న 24 కోట్ల రేషన్ కార్డుల లబ్ధిదారులకు కోలుకోవాలని దెబ్బ తగిలిందన్నారు. యూరియా సబ్సిడీని గత బడ్జెట్లో 1.19 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం 1.18 లక్షల కోట్లకు కుదించింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇండ్ల నిర్మాణం చేయడానికి గత బడ్జెట్లో 54,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం 32,486 కోట్లకు కుదించింది. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కేటాయింపులు సంక్షేమ విద్యార్థుల స్కాలర్షిప్లు , ఫీజు రియంబర్స్మెంట్, సామాజిక పింఛన్లు ,అంగన్వాడీ కేంద్రాలకు నిధుల కేటాయింపు వంటి వాటి ఊసే లేదన్నారు. గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరాకు గత బడ్జెట్లో 70 వేల కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈసారి 67 వేల కోట్లకు కుదించిందన్నారు.

మరొక పక్క ప్రభుత్వ భూములు అమ్మకం ద్వారా 10 లక్షల కోట్లను ఆదాయం సమకూర్చుకుంటామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. తక్షణమే ఈ ప్రతిపాదనలో వెనక్కి తీసుకొని సంక్షేమానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

## గుడిసెలో ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి

### - కాలనీల సమస్యలపై ప్రణవ్ కి విన్నపం,

### - అండగా ఉంటామని ప్రణవ్ భరోసా.



హుజరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఫిబ్రవరి 4 హుజురాబాద్ పట్టణంలోని రెండవ వార్డులో గల గణేష్ నగర్ ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో సందర్శించారు. అనంతరం స్థానికులు అక్కడున్న పరిస్థితులను,సమస్యలను ప్రణవ్ కు వివరించారు.డ్రైనేజ్,త్రాగు నీరు సమస్య ఉందని వివరించగా వెంటనే సంభంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా కాలనీలో ఉంటున్న వారికి అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా హుజరాబాద్ పట్టణ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈనెల 6న జరిగే పాలేరు నియోజకవర్గ యాదవుల విస్తృత స్థాయి సమావేశమును జయప్రదం చేయండి

## ప్రచారం కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు



ఖమ్మం ప్రతినిధి ఫిబ్రవరి 4 (ప్రజాబలం) అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఈనెల 6 వ తారీఖున ఎస్ ఆర్ బ్రదర్స్ ఫంక్షన్ హాల్, కూసుమంచిలో పాలేరు నియోజకవర్గం స్థాయి యాదవులు, గొర్రెల పెంపకం దారుల సమావేశం జరుగుతుందని, యాదవుల,గొర్రెల పెంపకం దారుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, పిలుపునిచ్చారు తిరుమలాయపాలెం, కూసుమంచి,నేలకొండపల్లి మండ లాలలో పాలేరు నియోజకవర్గ స్థాయి యాదవుల విస్తృత స్థాయి సమావేశము కొరకు కరపత్రాల ప్రచార కార్యక్రమం జరిగింది. అనంతరం అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడిచినప్పటికీ మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా ఏ విధమైన హామీ నెరవేర్చలేదని , యాదవుల కులవృత్తి అయిన గొర్రెల పెంపకమును అభివృద్ధి చేస్తామని యాదవులకు అనేక హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారని, ఇలాంటి హామీలు ఇచ్చి, గత ప్రభుత్వం కూడా మోసం చేసిందని, మళ్లీ ఈ ప్రభుత్వం కూడా అలాగే చేస్తే తగిన విధంగా బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో యాదవులకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెల పెంపకం దారులకు న్యాయం చేయాలని, చేయని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి ఐక్యంగా సమస్యలపై పోరాడి సాధించవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లె బోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ లింగయ్య దొడ్డి సాంబయ్య కురుమ,మన్నె కృష్ణ చిలకల భూషయ్య, మెట్టెల నాగేశ్వరరావు, కనక బండి రమేష్ మేకల ప్రసాద్, దిడ్డి ప్రసాదు, మేకల సైదులు వల్లపు నాగయ్య, జక్కుల యాదగిరి, చెన్ను వెంకటరమణ, భారీ వీరభద్రం భారీ సురేష్ బాలినశ్రీశైలం ,పల్లెబోయిన శ్రీను, తెల్లబోయిన రమణ,మన్నె రాధాకృష్ణ మన్నె శ్రీను చిలకల ఎర్రయ్య, మేకల శ్రీను, మరియు తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 4:మందమర్రి మండల కేంద్రంలోని ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నెల్లి రాజలింగు, గరిగే సుమన్ ముదిరాజ్, కొలిపాక సదానందం ముదిరాజ్ లు నిర్వహించారు. మంగళవారం కులస్తులతో కలిసి ఆలయ నిర్మాణ పనులను వారు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఏ కార్యక్రమం చేసిన కుల ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవాలన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడులు నిర్మించుకోవాలని, భవిష్యత్ లో ప్రభుత్వం కూడా అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడులు అధికారికంగా నిర్మించాలని కోరారు. పెద్దమ్మ గుడులు ఐక్యమత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయని, జాతి ఐక్యత అభివృద్ధి కోసం పాటు పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు కొమురయ్య, పిల్లి మల్లయ్య, కుందాల ఓదెలు, అంకం రాములు, భీమరి సదానందం, చెప్పాల రమేష్, బండారి కనకయ్య, పిల్లి మల్లేష్, బండారి రమేష్, పూలు కుమారస్వామి, పిల్లి శ్రీనివాస్, నెల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# వివిధ పార్టీల నాయకులతో గ్రామపంచాయతీ వార్డ్ ఓటర్ జాబితా పై సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ నాగేష్.



మెదక్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి :- గ్రామపంచాయతీ వార్డు వారి ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తో కలిసి గ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా, బ్యాలెట్ పేపర్స్, బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం, సంబంధిత విషయాలపై

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు-2,52,797 ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు-2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్-09 మంది ఉన్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని ఇట్టి విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో సి.పి.ఐ టీఎం కాలిక్, సిపిఎం నుండి నరసమ్మ, బిఆర్ఎస్ పార్టీ ఆంజనేయులు,
బి ఎస్ పి సిద్ధి రాములు , బిజెపి నుంచి చల్ల నరేందర్, సి.పి ఐ నుండి విజయలక్ష్మి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఐ.ఎస్.ఆధారిత మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 04 : జిల్లాలోని మంచిర్యాల మున్సిపాలిటీని ప్రభుత్వం కార్పొరేషన్గా మార్చినందున కార్పొరేషన్ పరిధిలో మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు జి.ఐ.ఎస్.ఆధారిత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టౌన్ %d% కంట్రీ ప్లానింగ్ శాఖ-హైదరాబాద్ అదనపు సంచాలకులు రమేష్బాబు, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ శివాజీ లతో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్గా నవీకరించడం జరుగుతుందని, ఈ క్రమంలో డ్రోన్ సర్వే ద్వారా సంబంధిత వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు.సంబంధిత శాఖల ద్వారా కార్పొరేషన్ రూపకల్పనతో పాటు నివాస ప్రాంతాలు, పారిశ్రామికంగా, వ్యాపార పరంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని,ఆయా ప్రాంతాలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్,బ్రాడ్డ్ నెట్వర్క్, ట్రాఫిక్ ప్లానింగ్, మెడికల్, నీటి వనరులు,పరిశ్రమల స్థాపన ఇతరత్రా అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల నుండి సేకరించడం జరుగుతుందని తెలిపారు.డ్రోన్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, బేస్మ్యాప్ రూపొందించి సంబంధిత శాఖల ద్వారా వివరాలను సేకరించి పరిశీలించడం జరుగుతుందని,స్టడీ మ్యాప్స్ తయారు చేసి సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించడం జరుగుతుందని తెలిపారు. ఆమోదిత ముసాయిదా ప్లాన న్ను ప్రచురించి అభ్యంతరాలు, ఫిర్యాదులు, సలహాలు స్వీకరించడం జరుగుతుందని, అనంతరం తుది ప్రణాళికను నిర్ధారించి అమలు చేసే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మాస్టర్ ప్లాన్ సంబంధించి వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శాఖల వారిగా అందించవలసిన సమాచారం,విధులు, బాధ్యతలు, వివిధ అంశాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల వారికి పరిహారం అందేలా చర్యలు

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 04 : మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు,బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడుని సన్మానించిన గిర్నేని జనార్ధన్



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 4:మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ను మందమర్రి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అధ్యక్షులు. గిర్నేని జనార్దన్ మంగళవారం వారి స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్ నాయకులు దేవరనేని సంజీవరావు దీవి దీక్షితులు మందమర్రి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని పార్టీ సిద్ధాంతాలకు పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతానన్నారు. సీనియర్ నాయకుల సలహాల సూచనల మేరకు పార్టీలో పని చేస్తానని పార్టీ బలోపేతానికి స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల విజయం సాధించడానికి నా వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రిమండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ లో సంబరాలు

## బీసీ కులగలన మరియు ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించిబోతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**బీసీల దశాబ్దాల పోరాటం బిసీ కులగలన మరియు మాదిగల చిరకాల కోరికైనటువంటి ఎస్సీ వర్గీకరణ బిల్లును నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన తెలంగాణ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించిబోతున్న సందర్భంగా.. సోమవారంనాడు గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం రాష్ట్ర అధ్యక్షులు





మరియు బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం , ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మరియు ఇతర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.



**ఛార్మీనార్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ జిల్లా టీజీవో డైరీ 2025 నీ ఆకునూరు మురళి విద్యా కమిషన్ చైర్మన్ గారికి బహుకరించడం జరిగింది.

# ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించాలి

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. టి. రఘునాథస్వామి




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఫిబ్రవరి 4:మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, డీఎన్ఏ ఫింగర్‌ప్రింటింగ్ %డ% డయాగ్నోస్టిక్స్ సెంటర్ సమావేశ మందిరంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం జరుపుకున్నారు.

ఈ కార్యక్రమానికి స్వస్తవ క్యాన్సర్ కేర్ మద్దతు అందించింది.

కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణ, నియంత్రణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఎన్ పి సి డి సి ఎస్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నోటి, రొమ్ము , గర్భాశయ ముఖం క్యాన్సర్ల స్క్రీనింగ్ ఎన్ ఎన్ పి సి డి సి ఎస్ లో కీలక భాగమని తెలిపారు. క్యాన్సర్ నియంత్రణలో స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు, నిర్వహణ, తగిన ఆరోగ్య సంస్థలకు రెఫరల్ కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టితో ఎన్ పి సి డి సి ఎస్ %డ% ఆరోగ్య మహిళా కార్యక్రమాలు ప్రతి మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగా

12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

38 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,

117 బస్తీ దవాఖానాలు

70 పల్లె దవాఖానాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

క్యాన్సర్ పరిశోధన, నివారణ మార్గాలు, టీకాలపై పలువురు నిపుణులు విలువైన సూచనలు ఇచ్చారు. క్యాన్సర్ నుండి కోలుకున్న సర్వైవర్లు తమ అనుభవాలను పంచుకుంటూ, సాధారణ ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సాహించాలన్నది అత్యవసరం అని అన్నారు.

ఈ లక్ష్యాన్ని గ్రామ స్థాయిలో ఎ ఎన్ ఎమ్/ఆశ కార్యకర్తలు సమర్థవంతంగా అమలు చేయగలరని తెలిపారు తదుపరి సీడీఎఫ్డీ కార్యాలయం నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు క్యాన్సర్ అవేర్నెస్ వాక్ నిర్వహించి మానవహారం చేసి ప్రజలకు అవగాహన కలిగేలా చేశారు.

ఈ కార్యక్రమంలో

ప్రొఫెసర్ ఉల్లాస్ కోల్తూర్ సీతారాం, డైరెక్టర్,

డాక్టర్ వి. చతుర్వేది, వ్యవస్థాపకుడు,

స్వస్తవ క్యాన్సర్ కేర్

డాక్టర్ రామచంద్ర మూర్తి, వైస్ ప్రెసిడెంట్,

స్వస్తవ క్యాన్సర్ కేర్

డాక్టర్ సత్యవతి, డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ, కీసర డివిజన్

డాక్టర్ శోభా రాణి, డిప్యూటీ డీఎమ్‌హెచ్‌ఓ, మల్కాజిగిరి డివిజన్

డాక్టర్ మల్లిశ్వరి,

జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్,

డాక్టర్ శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్,

డాక్టర్ గీత, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్,

డాక్టర్ చంద్రకళ, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్,

డాక్టర్ శౌషీల్య, వైద్య అధికారి, ఉప్పల్ సూపర్వైజర్

జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఉప్పల్ సిబ్బంది పాల్గొన్నారు





**నకిరేకల్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్ /-కట్టంగూర్ మండలం అయిటిపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు కొమ్మనబోయిన సైదులు జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

# లక్ష డప్పులు వేల గొంతులకు బీసీ సంఘాల సంపూర్ణ మద్దతు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఫిబ్రవరి 4 :ఎస్. సి ఏబిసిడి వర్గీకరణ కోసం ఈ నెల 7న హైదరాబాదులో మందకృష్ణ మాదిగ సారధ్యంలో నిర్వహిస్తున్న లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తున్నాడని సుప్రీంకోర్టు సైతం ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిందని అన్నారు. ఎస్సీ కులంలో ఉన్న 59 ఉపకులాలకు న్యాయం జరగాలని సంకల్పంతో వారు చేస్తున్న పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమంలో పాల్పంచుకున్నట్లు వారు ప్రకటించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు సతీష్ బాబు, కడలి శ్రీనివాస్, బోలిశెట్టి రాజన్న, కుదిరే అంజయ్య, రామసాని శేఖర్ బేర వేణుగోపాల్ రావు, దేవులపల్లి ప్రభాకర్, జామల్పూరి నర్సొజీ, పోలు సంపత్, మునిశెట్టి సత్యనారాయణ, పోలు కుమార్, పెంద్యాల గౌతమ్, మానగొండ శంకర్, రెల్లి వీరయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జీడి సారంగం మిట్టపల్లి బాపు ఆది జాంబవ సంఘం అధ్యక్షులు కంబాల రాజనర్సు, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్, ప్రధాన కార్యదర్శి దాసరి రాజనర్సు, అధికార ప్రతినిధి ఉప్పులేటి నరేష్, చెన్నూరు మాదిగ యూత్ సంఘం అధ్యక్షుడు మంతెన సుమన్, రామునూరు రాజేష్, దాసరి నరేష్, ముల్కల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల్లో చోరి సొత్తు స్వాధీనం

## అంతరాష్ట్ర ముఠా అరెస్టు

**సికింద్రాబాద్. ప్రజాబలం ప్రతినిధి:** తన కుమారుడి ఎంబీబీఎస్ సీటు కోసం దాచుకున్న సొత్తును దొంగలు అపహరించిన కేసును మహంకాళి పోలీసులు 24 గంటల్లోనే ఛేదించి నిందితులను కటకటాల్లోకి నెట్టారు. చోరీకి పాల్పడ్డ అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను చాకచక్యంగా పట్టుకొని 28 లక్షల నగదు ను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించినట్లు మహంకాళి ఏసిపి సర్దార్ సింగ్ తెలిపారు. ఓల్డ్ బోయగూడ లోని దీప్ ఇంజనీరింగ్ కంపెనీ లో రెండు రోజుల క్రితం అంతరాష్ట్ర దొంగల ముఠా సభ్యులు రాత్రివేళ షెటర్ తాళాలు పగలగొట్టి దుకాణంలోకి ప్రవేశించి లాకర్ లో దాచి ఉన్న 30 లక్షల నగదును అపహరించుకొని పారిపోయారు.బీహార్ కు చెందిన ప్రధాన నిందితుడు మురళీధర్ మోహన్ లాల్, ఉత్తరప్రదేశ్ కు చెందిన చంద్ర భాన్ పటేల్, ఉదయ్ రాజ్ సింగ్ లు గత ఐదు సంవత్సరాలుగా మహారాష్ట్ర నుండి వస్త్రాలను తీసుకువచ్చి జనరల్ బజార్ లో విక్రయించేవారని పోలీసులు తెలిపారు. ఈనెల 1వ తేదీ రాత్రి సమయంలో దీప్ ఇంజనీరింగ్ కంపెనీలో చోరీ చేసేందుకు సితార లాడ్జిలో ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు. చోరీ కేసులో ప్రధాన నిందితుడు మురళీధర్ మోహన్ లాల్ కీలక సూత్రధారిగా వ్యవహరిస్తూ చంద్ర భాన్ పటేల్, ఉదయ్ రాజ్ సింగ్ లతో దొంగతనం చేయించినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. తన కొడుకు వైద్య కోర్సు నిమిత్తం దుకాణంలోని లాకర్లో దాచుకున్న సొత్తు అపహరణకు గురి కావడంతో దీప్ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని మహంకాళి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని సీసీ కెమెరాలు ఆధారంగా దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com